

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


**Voice of the leader**

అమరావతిలో పేదల పేరుతో ఇస్తున్న భూములపై మా ఫైనల్ తీర్పు ఉంటుందని సుప్రీం కోర్టు చెప్పింది. ఇచ్చే భూమిపై హక్కు ఉంటుందో లేదో చెప్పకుండా పేదలకు భూములు ఇస్తారా?

FIRST TELUGU MULTIMEDIA E-PAPER

# ధైర్యం వుంటే ఎన్నికలు పెట్టు.. మేము సిద్ధం

## చంద్రబాబు సవాల్



**వైసీపీది ధనబలం .. టిడిపిది ప్రజాబలం**

**అందరూ కలసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి**

**విశాఖలో ఆస్తులకు రక్షణ వుందా?**

**లేని రింగ్ రోడ్డుపై క్విడ్ ప్రోకో ఆరోపణలా?**

**టిడిపి వచ్చాక పంచగ్రామాల సమస్యకు పరిష్కారం**

**పెందుర్తి బహిరంగ సభలో వైసీపీ పై ధ్వజమెత్తిన చంద్రబాబు**

జగన్ కు భయం పట్టుకుంది. నవంబర్ డిశంబర్ లో ఎన్నికలకు వెళ్లాలి అని చూస్తున్నాడు. నా దగ్గర డబ్బులు లేవు అనేది నీ లెక్క. నిజమే డబ్బులు లేవు. మాది ప్రజా బలం మీది ధన బలం. డబ్బులు అడ్డంగా సంపాందించాడని జగన్ అహంకారం. ధైర్యం ఉంటే రేపే ఎన్నికలు పెట్టు. మేం సిద్ధంగా ఉన్నాం అని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సవాల్ చేశారు. ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి పెందుర్తి లో జరిగిన భారీ బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. అంతకు ముందు పెందుర్తి నియోజకవర్గంలో జరిగిన రోడ్ షో కు అపూర్వ స్పందన లభించింది. రహదారులన్నీ జనసందోహంతో కిక్కిరిసి పోయాయి. బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికలు వైసీపికి అంతిమ యాత్ర అని ధ్వజమెత్తారు. రాజకీయంగా నన్ను ఆదరించే ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలకు అభినందనలు అని చెప్పారు. కష్ట కాలంలో టీడీపీతో ఈ ప్రాంత ప్రజలు నిలిచారు. ఈ రోజు మీదగ్గరకు వచ్చాను. భవిష్యత్ లో అంతా కలిసి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి. నాడు హుద్ హుద్ వచ్చింది. హుద్ హుద్ కంటే ముందు నాడు నేనే వచ్చాను. విశాఖలో



10 రోజులు ఉండి హుద్ హుద్ సమయంలో ప్రజలకు

# జగన్ పాలనలో కంపెనీలు అన్నీ బై బై

## నారా లోకేష్ వెల్లడి

రాష్ట్రం నుండి కంపెనీలు తరలి పోతున్నాయి. జగన్ పాలనలో కంపెనీలు అన్ని బై బై ఏపీ అంటున్నాయి. లక్ష ఉద్యోగాలు కల్పించే ఫ్యాక్స్ కాన్ కంపెనీ తెలంగాణకి తరలిపోయింది. ఆ కంపెనీని ఏపీకి తీసుకురావడానికి నేను ఎంతో కష్టపడ్డాను. అలాంటి కంపెనీలను తరిమేసి యువతకు ఉద్యోగాలు లేకుండా చేసాడు జగన్. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలు, నంద్యాల జిల్లాలకు పెద్ద ఎత్తున పరిశ్రమలు



మన ఎమ్మెల్యేలకు బీపీ చెకింగ్ పథకం అని మీరు ఒకటి పెట్టి బటన్ నొక్కండి!



**టిడిపి అధికారంలోకి రాగానే ప్రతి ఏటా జాబ్ నోటిఫికేషన్**

**యువత పేదరికంలో వుండాలన్నదే క్విడ్ ప్రోకో జగన్ కోరిక**

**మైనారిటీలను మోసం చేసిన పాపం ఊరికే వదలదని జగన్ కు హెచ్చరిక**

**దళితుల సంక్షేమ పథకాలు అన్నీ తిరిగి ప్రారంభిస్తాం**

**జగన్ బెదిరిస్తే భయపడే బచ్చాలు ఎవరూ లేరు**

**నంద్యాల బహిరంగ సభలో నారా లోకేష్ ధ్వజం**

తీసుకొస్తాం అని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం రాత్రి నంద్యాలలో జరిగిన భారీ బహిరంగసభలో లోకేష్ ప్రసంగించారు. జాబ్ క్యాలెండర్ ఇవ్వలేదు, 2.30 లక్షల ఉద్యోగాలు ఇవ్వలేదు. ప్రతి ఏటా 6.500 పోలీసు ఉద్యోగాలు ఇవ్వలేదు, గ్రూప్2 లేదు. డిఎస్సి లేదు. ఉన్న అంబేద్కర్ స్టడీ సర్కిల్స్, బీసీ స్టడీ సర్కిల్స్ మూసేసాడు. జిఓ77 తీసుకొచ్చి ఉన్నత విద్య చదువుతున్న వాలకీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకం రద్దు చేసాడని లోకేష్ విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఏడాది నోటిఫికేషన్ ఇస్తాం. అన్ని జిల్లాల్లో స్టడీ సర్కిల్స్ ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారు. క్విడ్ ప్రో కో జగన్.

చైతన్యరథం

https://www.telugudesam.org/



శృంగవరపుకోట నియోకజకవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలి

-కోళ్ల లలిత కుమారి, మాజీ ఎమ్మెల్యే

# మడకశిరలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు





మడకశిరలో జిల్లా స్థాయి నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల్లో సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడ నుండి బహిరంగ సభ వేదిక వరుకు ర్యాలీగా వెళ్లి జెండా వందనం అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమా ప్రారంభించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెనుకొండ నియోజకవర్గం ఇంచార్జి బికె. పార్థసారథి జిల్లా ఇంచార్జి బిటి నాయుడు, స్థానిక నియోజకవర్గం సమన్వయకర్త గుండుమల తిప్పేస్వామి, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, కదిరి నియోజకవర్గం ఇంచార్జి కందికుంట వెంకటప్రసాద్, నిమ్మల కిష్టప్ప, అంబికాలక్ష్మీ నారాయణ, నియోజకవర్గం పరిశీలకులు పార్థసారథి రెడ్డి, జిల్లా నాయకులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు పర్యటనకు ముస్తాబైన శృంగవరపుకోట నియోజకవర్గం

శృంగవరపుకోట నియోకజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో మే 18న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన జరుగును. రేపు శృంగవరపుకోట మండల కేంద్రంలో ఉన్న ఆకుల డిపో వద్ద జరగబోయే చంద్రబాబు బహిరంగ సభకు కొత్తవలస మండలం, చింతలపాలెం నుండి జిల్లా నియోజకవర్గం టీడిపి నాయకులు చంద్రబాబుకి ఘన స్వాగతం పలికేందుకు నియోజకవర్గంలో గల ఎస్.కోట, వేపాడ, ఎల్.కోట, కొత్తవలస మండలాల మీదుగా ఉన్న మెయిన్ రోడ్డు గ్రామాల నందు భారీగా స్వాగత ద్వారాలు మరియు రోడ్లకి ఇరువైపులా పెద్ద పెద్ద ఫ్లెక్సీలు, టీడీపీ జెండాలు, టీడీపీ తోరణాలు, బెలూన్స్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని విభాగాలలో ఉన్న వివిధ



హెూదాల్లో ఉన్న అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అన్ని గ్రామ కమిటీ నాయకులు, ఐటీడీపీ, తెలుగుయువత, తెలుగుమహిళా, తెలుగురైతు, టి.ఎన్.ఎస్.ఎఫ్, మహిళలు, యువత, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు అందరి సహాయసహకారాలతో శృంగవరపుకోట నియోజకవర్గమంతా భారీగా ముస్తాబయ్యిందని తెలిపారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం ప్రారంభం




రోజు రోజుకు మండుతున్న ఎండలు దృష్ట్యా ప్రజల దాహార్తి తీర్చేందుకే మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సత్తెనపల్లి మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు పేర్కొన్నారు. ముప్పాళ్ల మండలం ఇరుకుపాలెం గ్రామంలో అన్న ఎన్టీఅర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండల పార్టీ అధ్యక్షులు, ముఖ్యనాయకులు సమిష్టిగా మంచినీటి చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ, ఆళ్ల అమరేశ్వరరావు, పల్లపాటి పెద్దిరాజు, నియోజకవర్గం రైతు అధ్యక్షులు రావిపాటి నానయ్య, సీనియర్ నాయకులు రావిపాటి దేవేంద్రరావు, సర్పంచ్ చంద్రశేఖర్ పచ్చల నాగేశ్వరరావు,తోడేటి రవి,ఈదర కోటేశ్వరరావు, సిలారుద్దీన్ బాషా, పూర్ణ ,తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటన ఏర్పాట్లును పరిశీలించిన మతుకుమిల్లి శ్రీ భరత్



శృంగవరపుకోట నియోజకవర్గం ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో జరగబోయే ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన శృంగవరపుకోట నియోజకవర్గంలో మే 18, 19 తేదీలలో ఉన్న నేపథ్యంలో ప్రణాళికా ఏర్పాట్లు గురించి విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఇంఛార్జ్ మతుకుమిల్లి శ్రీ భరత్ సమావేశమై చర్చించారు. ప్రధానంగా చంద్రబాబు బహిరంగ సభా ప్రాంగణం యొక్క స్థలము, కొత్తూరు శివాలయం నుండి దేవి గుడి వరకు రోడ్ షో రూట్ మ్యాప్, ట్రాఫిక్, పోలీస భద్రతా నియంత్రణా చర్యలు వివిధ అంశాల అడిగి తెలుసుకొన్నారు.

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీ ప్రభుత్వం



వైసీపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు పూర్తవుతున్న ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించా రని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ మాదినేని ఉమామహేశ్వర నాయుడు విమర్శించారు. అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజవర్గం, కళ్యాణదుర్గం రూరల్ మండలం గోళ్ల పంచాయితీ పరిధిలోని శీబావి గ్రామంలో ఉమామహేశ్వర నాయుడు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నాలుగేళ్లలో రైతులకు కనీసం సబ్సిడీ రూపంలో బిందు, తుంపర సేద్యపు పరికరాలు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. రైతు సంక్షేమమని గొప్పగా చెప్పుకుంటున్న ఈ వైసీపీ ప్రభుత్వం లో రైతు గోడునే పట్టించుకోకుండా అక్రమార్జనకె ఈ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.

# సుప్రీంకోర్టు తీరుపై జగన్ ప్రభుత్వం చంకలు గుద్దుకోవడం హాస్యాస్పాదం: మన్నవ

రాజధానిలో సెంటు ఇళ్లపట్టాల పంపిణీపై బుధవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పట్ల జగన్ అతని ప్రభుత్వం చంకలు గుద్దుకోవడం చూస్తుంటే హాస్యాస్పాదంగా ఉందని, ప్రపంచాన్ని జయించినంత గొప్పగా ఆ పార్టీ నేతలు మీడియా ముందు హడావిడి చేయడం వింతగా ఉందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నేత మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్-5 జోన్‌లో పట్టాలు ఇస్తే కనుక అవి తుది తీర్పునకు లోబడి ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టంగా తీర్పు వెలువరించిందన్నారు. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్ తీర్పునకు లోబడే పట్టాల చెల్లుబాటు ఉంటుందని తేల్చి చెప్పిందని, దీంతో జగన్ ప్రభుత్వం ఇవ్వదలిచిన పట్టదారులకు థర్డ్ పార్టీ హక్కు ఉండబోదనే విషయం వైసీపీ నాయకులు తెలుసుకుంటే మంచిదన్నారు. పట్టాలు పంపిణీ చేసినా హక్కుదారులకు హక్కులు కోర్టు తీర్పుకు లోబడే ఉంటాయని, లబ్ధిదారులు వేరే వాళ్లకు విక్రయించకూడదని న్యాయస్థానం స్పష్టంగా తన తీర్పులో పేర్కొందన్నారు. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులో ఈ మేరకు సుప్రీంకోర్టు సవరణ చేసిన విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. చంద్రబాబు రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని ప్రకటించాక అక్కడే కుల, మతాలు, వర్గాలకు అతీతంగా పేదల కోసమే 5వేలఇళ్లు నిర్మించారు. వాటిని బాగుచేసి పేదలకు ఇవ్వడానికి జగన్‌కు 4ఏళ్ల నుంచి తీరికలేదు. 4ఏళ్లుగా పేదల కోసం చంద్రబాబు కట్టించిన ఇళ్లను వారికి కేటాయించలేని వ్యక్తి తన రాజకీయ లబ్ధి కోసం సెంటు పట్టాల పేరుతో పేదలను మోసం చేస్తున్నారని అన్నారు. తుది తీర్పు లేకుండా పట్టాలు పంపిణీ జరిగితే పేదలు మరింత నష్టపోయే అవకాశం ఉందన్నారు. భవిష్యత్‌లో కోర్టుతీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రాకపోతే పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలను జగన్ వెనక్కుతీసుకుంటాడా? వారికిచ్చే ఇళ్లపట్టాలు, స్థలాలు ఉపయోగపడనప్పుడు పేదలు నష్టపోరా? పేదల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడేలా నిర్ణయాలు తీసుకోవాలని ఈ మేరకు మన్నవమోహనకృష్ణ సూచించారు.



చైతన్యరథం

# చంద్రన్నది సంపద సృష్టి విజన్.. జగన్‌ది దోచుకునే విజన్





పద్మశాలీ, దేవాంగ, తూర్పుకాపు/గాజులకాపు సాధికార సమితి కన్వీనర్ల శిక్షణా కార్యక్రమంలో కొల్లురవీంద్ర మాట్లాడుతూ రాజకీయ ఫలాలను రాష్ట్రంలో ఉండే ప్రతి బీసీకీ అందించడమే లక్ష్యంగా నేడు సాధికార సమితుల్ని ఏర్పాటు చేసుకున్నాం. కానీ జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ, తానో చక్రవర్తిగా, నియంతలా వ్యవహరిస్తూ రాష్ట్రంలోని బీసీలపై దాడులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, హత్యలు, అత్యాచారాలు చేస్తున్నారు. ఇంత చేసి కూడా బీసీలను ఉద్ధరించేస్తున్నా అంటూ జగన్ ప్రచారం చేసుకోవడాన్ని మించిన అరాచకం ఇంకోటి ఉంటుందా అని బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు, పొలిట్ బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి గురుమూర్తి అధ్యక్షతన పద్మశాలి, దేవాంగ, తూర్పుకాపు/గాజుల కాపు సాధికార సమితుల సభ్యులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొల్లు రవీంద్ర మాట్లాడుతూ చంద్రబాబుది సంపద సృష్టించే విజన్ అయితే.. జగన్‌ది సంపద దోచుకునే విజన్. చంద్రబాబు రూపాయి ఖర్చు లేకుండా అమరావతిలో రూ.2 లక్షల కోట్ల ఆస్తి సృష్టించి ప్రజలకు ఇస్తే, జగన్ రూపాయి పెట్టుబడి పెట్టకుండా రూ.2లక్షల కోట్ల ఆస్తులు దోచుకున్నాడు. విజనరీకి, ప్రిజనరీకి ఉన్న తేడా అదే. చంద్రబాబు ప్రజల ఆదాయం పెంచాలి, ఆస్తులు పెంచాలి. రాష్ట్రంలో సంపద పెంచి ప్రజలకు పంచాలి అని ప్రయత్నిస్తుంటే జగన్ రాష్ట్రంలో ఉన్న సంపద మొత్తాన్ని తన ఖజానాకే చేరాలి అనేలా వ్యవహరిస్తున్నాడు. కవితకేదీ కాదు అనర్హం అని అప్పుడెప్పుడో శ్రీశ్రీ చెప్పినట్లు దోపిడీకి ఏదీ కాదు అనర్హం అని జగన్ నిరూపిస్తున్నాడు. ఇసుక నుండి తైలం పిండారు అనే సామెత మాదిరిగా, ప్రతి రంగంలోనూ జగన్ దోపిడీకి పాల్పడుతున్నాడని, రాష్ట్రాన్ని పీల్చి పిప్పి చేసి తన ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా అడుగులేస్తున్నాడు. సంక్షేమం పేరుతో ప్రజల్ని మభ్యబెట్టి, రాష్ట్రాన్ని గుల్ల చేస్తున్నాడు. సంక్షేమం అంటే ప్రజల్ని సొంత కాళ్లపై నిలబెట్టేదిగా ఉండాలని చంద్రబాబు నాయుడు భావించి, జనాభాలో సగం ఉన్నప్పటికీ, ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్న బీసీలకు ఆర్థిక పరిపుష్టి కల్పించేందుకు తాపత్రయపడ్డారు. ప్రతి కుటుంబం కూడా కనీసం రూ.10వేలు ఆధాయం పొందాలని ప్రయత్నించారు. చేతి వృత్తులపై ఆధారపడిన వారికి ఆదరణ కింద పరికరాలిచ్చి, ఉత్పాదకత పెంచి ఆదాయం పెంచేలా చర్యలు తీసుకున్నారు. కార్పొరేషన్ల ద్వారా రుణాలిచ్చి సొంత కాళ్లపై నిలబడేలా చేశారు. ప్రమాదాల్లో మరణించినా వారి కుటుంబాలు రోడ్డున పడకూడదనే లక్ష్యంతో చంద్రన్న బీమాకు ర పకల్పన చేశారు. కానీ జగన్ వచ్చాక చిల్లర విదిల్చితే చాలు అనే పరిస్థితికి వచ్చారు. చదువుతోనే సమాజం మారుతుందని ప్రపంచమంతా ఘోషిస్తుంటే.. జగన్ ఆ చదువుల్ని దూరం చేస్తున్నాడు. స్కిల్ డెవలప్ చేసుకోనీయకుండా అడ్డుకున్నాడు. కమ్యూనిటీ భవనాలు రద్దు చేసి కులాల్ని అణగదొక్కాడు. అడాల్ఫ్ హిట్లర్ కంటే ఘోరంగా బీసీలను అణగదొక్కుతున్నాడు.. గోబెల్స్ మించిన తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. గడాఫీని మించిన నియంతలా వ్యవహరిస్తూ.. బీసీలను చంపుతున్నాడు.

ఇలాంటి సమయంలో బీసీలంతా ఏకమైతే.. జగన్ ఎన్ని కుయుక్తులు పన్నినా మనల్ని ఓడించలేడు. మనం అధికారంలోకి వస్తేనే ఏం చేయాలన్నా చేసుకోగలం. అభివృద్ధి సాధించుకుంటాం. అందుకే బీసీ కులాలన్నింటినీ కలుపుతూ సాధికార సమితులు ఏర్పాటు చేసుకున్నాం. ఆ సాధికార సమితులన్నీ ప్రజల్లోకి వెళ్లి సమస్యలు తెలుసుకుని, ఏం చేస్తే అభివృద్ధి చెందుతామో గుర్తించాలి. అందుకు ఒక్కో కులం ఒక్కో నివేదిక తీసుకు రావాలి. వాటిని పోరాడి మరీ సాధించుకుందాం. ఆ పోరాటానికి ముందుంటా. వెనుకబడిన కులాలుగా భావించబడుతున్న బీసీల్లోని అన్ని కులాల వారు కూడా.. ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా మెరుగైన జీవితాలు సాధించుకుందామన్నారు. శాసన మండలి సభ్యులు, శ్రీమతి పంచుమర్తి అనురాధ మాట్లాడుతూ

**చంద్రన్న పైసా ఖర్చు లేకుండా రూ.2లక్షల కోట్ల ఆస్తిచ్చాడు, జగన్ రూ.2లక్షల కోట్ల ప్రజల సంపద దోచుకున్నాడు, బీసీల గురించి మాట్లాడే అర్హత లేని ఏకైక నాయకుడు జగన్, ఏకైక పార్టీ వైసీపీ, బడుగులపై దాడులు చేసి, జీవితాలు ఛిద్రం చేసిన ఘనత జగన్‌దే**

మాఫియాలకు కేరాఫ్ అడ్రస్ అయినటువంటి వైసీపీ నేతలు సహా జగన్ నీతి వాక్యాలు వల్లిస్తుంటే.. హాస్యాస్పదంగా ఉంది. చేనేతలకు జగన్ ఏం చేశారో చెప్పుకోలేని దుస్థితిలో ఉన్నాడు. మంగళగిరిలో చేనేత భవన్ కూల్చేసిన జగన్ చేనేతల గురించి మాట్లాడే అర్హత ఉందా? స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు కుదించిన జగన్‌కి బీసీల గురించి మాట్లాడే హక్కుందా? బీసీ కార్పొరేషన్లకు నిధుల్లేవు, సబ్ ప్లాన్ నిధులు దోచేస్తున్నారు. బీసీ మహిళ అని కూడా చూడకుండా నన్ను అవమానించి, వేధించి పైశాచిక ఆనందం పొందుతున్నారు. బడుగు బలహీన వర్గాలకు గానీ, రాష్ట్రానికి గానీ చేసిందేమీ లేదు. కానీ ల్యాండ్, శాండ్, వైన్, మైన్, మాఫియాలు, గంజాయి, డ్రగ్స్ ద్వారా రాష్ట్రాన్ని, ప్రజల్ని దోచేస్తూ ఇంకా రాష్ట్రాన్ని ఉద్ధరిస్తున్నట్లు చెప్పుకోవడం సిగ్గుచేటు. పేద ప్రజలు కడుపు నిండా భోజనం తినడం కూడా జగన్‌కి ఇష్టం లేదు. అందుకే అన్న క్యాంటీన్లు కూల్చేశాడు. ప్రతిపక్షాలు క్యాంటీన్లు పెడితే కూలగొడుతున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే, చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం బాగుపడుతుంది. ప్రజలు జీవించగలుగుతారని అన్నారు. టీడీపీ మానవ వనరుల విభాగం ఛైర్మన్ డాక్టర్ బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందనే విషయాన్ని గుర్తించాలి. జగన్‌ని సమర్థించే వారిని నిలదీయాలి. ప్రతి కులం నుండి నాయకత్వం వస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుంది. సాధికార సమితుల ఏర్పాటు లక్ష్యం అదే. అందుకే పీ-4 ఫార్ములా రూపొందించారు. ప్రజలందరినీ సంపన్నుల్ని చేయడమే తన లక్ష్యంగా పేర్కొన్నారు. సంపద సృష్టించడం తెలిసిన వాడికి మాత్రమే దాన్ని ఎలా సద్వినియోగం చేయాలో తెలుస్తుంది. జగన్ బటన్ నొక్కుతున్నా అంటూ అప్పులు చేయడం తప్ప చేసిందేంటి? ఏ ఒక్కరైనా సుస్థిరాభివృద్ధి సాదించారా? అబద్ధాలు మోసాలతో అధికారంలోకి వచ్చిన జగన్‌ని అవే అబద్ధాలు ముంచేయబోతున్నాయి. మన జాతిని నిలబెట్టేందుకు జగన్ లాంటి దుర్మార్గుల్ని తొక్కిపడేయాల్సిందే. ప్రపంచానికి నాగరికత నేర్పిన చేనేతలపట్ల జగన్ వైఖరి చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. పథకాలు, సబ్సిడీలు మొత్తం ఎత్తేసి ఉద్ధరిస్తున్నా అంటూ ప్రచారం చేసుకుంటున్నాడు. జగన్ చేసిన దురాగతాలు, చంద్రబాబు చేసిన మేలును ప్రజలకు వివరించాలి. బటన్ నొక్కే జగన్‌కి ప్రజలు బ్రతుకు పోరాటం ఏం తెలుస్తుంది? ప్రజాక్షేత్రంలో ఉన్న ప్రతిఒక్కరూ పటిష్టమైన విజన్‌తో ముందుకు వెళ్దాం. అభివృద్ధి చెందుదాం అన్నారు. టీడీపీ మానవ వనరుల విభాగం సభ్యుడు ఎస్.పి.సాహెబ్ మాట్లాడుతూ.. చంద్రబాబు తన అనుభవంతో బీసీలందరినీ ఏకం చేయాలని భావించి బీసీ సాధికార సమితులకు రూపకల్పన చేశారు. నాయకత్వాన్ని పెంచడం, బీసీల్లో రాజకీయ అవకాశాలు పెంచేలా చర్యలు తీసుకున్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి బీసీలకు జరిగిన అన్యాయం కంటే.. జగన్ నాలుగేళ్ల పాలనలో జరిగిన అన్యాయమే ఎక్కువ. జనాభాలో 50శాతం ఉన్నప్పటికీ నిధులు సాధించుకోవడంలో వెనుకబడ్డాం. టీడీపీ భూములిచ్చింది. సబ్ ప్లాన్ తో నిధులిచ్చింది. కానీ ఇప్పుడు నిధులు లేవు. భూములు లాక్కుంటున్నారు. బీసీలు ఏకమైతే జగన్‌కి చుక్కలు కనిపిస్తాయని తెలిసే కులాల వారీగా విడగొట్టి నకిలీ కార్పొరేషన్లు పెట్టాడు. సంక్షేమ పథకాలు రద్దు చేసి, నిధులు మళ్లించడం బీసీ ద్రోహం కాదా అని ప్రశ్నించారు. బీసీ సెల్ సాధికార సమితి సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గంజాం రాఘవేంద్ర మాట్లాడుతూ.. బీసీ సెల్ తరపున మనం ఎన్ని కార్యక్రమాలు చేసినా, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లకుంటే ప్రయోజనం ఉండదు. అందుకే సోషల్ మీడియా వినియోగంపై బీసీలు అవగాహన పొందాలి. గ్రామగ్రామాన ఉండే బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా వేదికగా ప్రజల్లోకి తీసుకెళ్లి హోరెత్తిద్దామని, జగన్‌కి బీసీల సత్తా ఏంటో చాటిచెబుదామన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సాధికార సమితి కన్వీనర్ మడిమి దేవేంద్రనాథ్, దేవాంగ సాధికార సమితి కన్వీనర్ జిరక ప్రసాద్, తూర్పుకాపు/గాజులకాపు సాధికార సమితి కన్వీనర్ కంది మురళీ నాయుడు, సాధికార సమితుల కోఆర్డినేటర్, బీసీ కార్పొరేషన్ మాజీ బొడ్డు వేణుగోపాల్, గొల్లంగి ఆనంద బాబు సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యులపై మోయలేని ధర భారం



నాలుగేళ్ల వైసీపీ పాలనలో నిత్యావసరాల ధరలు సామాన్యులకు మోయలేని భారంగా పరిణమించాయని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రాయదుర్గం పట్టణంలోని 31, 12 వార్డుల్లో ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ప్రజలెదుర్కొంటున్న సమస్యలను పలువురు కాలవ ఎదుట ఏకరువు పెట్టారు. పెరిగిన కరెంటు చార్జీల భారం భరించలేకున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆదాయంలో సగభాగం కరెంటు బిల్లులకు, గ్యాస్, డీజిల్, పెట్రోలుకే సరిపోతోందన్నారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వీటి ధరలను కంట్రోలు చేయాలని ప్రజలు కాలవతో మొరపెట్టుకున్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసరాల ధరలను తప్పక నియంత్రిస్తామని కాలవ ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగరాజు, బళ్లారి జ్యోతి, పోరాళ్ల పురుషోత్తం, కురుబ ఎల్లప్ప, పూజారి తిప్పయ్య, కడ్డిపూడి మహబూబ్ బాషా, మల్లి, బుదూరు తిప్పేస్వామి, పైతోట అంజి, డబ్బిడి నాగరాజు,బుదూరు చిదానంద, వై.వెంకటేశులు, పోరాళ్ల ధనర్జున, తదితరులు పాల్గొన్నారు.



"చంద్రబాబు ఏది చేసినా ముందు ఆలోచనతో చేస్తారు. కులాల వారీగా ఫెడరేషన్లు ఏర్పాటు చేసింది ఆయనే. వైసీపీ ఆ ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చి చైర్మన్లను నియమించామంటూ గొప్పలు చెప్పుకొంటుంది.కార్పొరేషన్లకు నిధులు కేటాయించకుండా ఛైర్మన్లను విజిటింగ్ కార్డులకే పరిమితం చేసింది."

– గద్దె రామమోహన్, ఎమ్మెల్యే

# నందిగామ అభివృద్ధిపై చర్చకు సిద్ధం



నందిగామ పట్టణం కాకాని నగర్ లోని తెలుగుదేశం పార్టీ మాజీ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య కార్యాలయంలో. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మంగళవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గాంధీ సెంటర్ లో నందిగామ అభివృద్ధి పై డిబేట్ కు సిద్ధం టైమ్, డేట్ ఫిక్స్ చేయండి నేను సిద్ధం అనే సవాల్ విసిరారు. టీడీపీలో జరిగే కార్యక్రమాలు చూసి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఓటమి భయంతో మతిభ్రమించి మాట్లాడుతున్నారు. నందిగామ నియోజకవర్గం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ బ్రదర్స్ పరిపాలనకు ప్రజలు విసుకు చెందిపోయారు. తెలుగుదేశం పార్టీకి వస్తున్న ప్రజాదరణ చూసి మొండితోక సోదరులు లోలోపల కుమిలిపోతున్నారు. నేను సి. ఎస్. ఆర్ ఫండ్ ఇవ్వవద్దని కంపెనీల వారిని బెదిరించారని అనడం హాస్యాస్పదం. నేను కంపెనీలను బెదిరించానని ఎమ్మెల్సీ చెపుతున్నారు ఆ కాల్ రికార్డులను బయటపెట్టాలి. కంపెనీలను బెదిరించానని బయటపెట్టక పోతే మీరు అసత్య ప్రచారాలు చేస్తున్నాట్టే దీనికి మీరు సిద్ధమా. మిమ్మల్ని వసూల్ బ్రదర్స్ అని ప్రజలే అంటున్నారు నేను అనడం కాదు, రైతు బజార్ దగ్గర నుంచి, సుబాబుల్, ఆశీలు వసూలు వరకు దేనిని వదలకుండా దోచుకుంటున్నారు. పదేపదే గాంధీ సెంటర్లో మేము ఎందుకు పిటిషన్ వేసామో మీడియా ముందు ప్రస్తావించడానికి మాకు సిగ్గుగా ఉంది. మా స్టాండ్ ఒకటే మీరు రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఒకవైపు, మిగతా విగ్రహాలన్నీ ఒకవైపు పెట్టడాన్ని మేము ఖండిస్తున్నాం. నేను ఇప్పటికి 30 సార్లు మీడియా ముందు చెప్పి ఉంటాను మళ్లీ పదేపదే చెప్పాలంటే సిగ్గుగా ఉంది. ఇన్నిసార్లు చెప్పిన అర్థం కాకపోతే వాళ్లని ఏమంటారు మూరు?లు అంటారా, సన్నాసులు అంటారా. ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ పొలిటికల్ సైన్స్ పీహెచ్డీ చేసిన వ్యక్తి చట్టాలు పై కాకుండా తడి బట్టల ప్రమాణాలు, అంటారు. గత టీడీపీ ప్రభుత్వంలో 8 కోట్ల కు పైగాసుబాబుల్ రైతులకు బకాయిలు చెల్లించాము. గతంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈయన మీకు బాగా తెలుసు ఎమ్మెల్సీ గారు. ఇప్పుడు ఎక్కడ ఉంటారో కూడా తెలుసు ఆనాడు సుబాబుల రైతులకు 75% బకాయిలు చెల్లించినందుకు ఆనాటి మంత్రి ఉమామహేశ్వర రావు ని సన్మానించారు. రైతుల ఖాతాలకు బకాయిలు జమకాగానే ఆనాడు శాసన సభ్యురాలుగా ఉన్న నాకు సన్మానం చేసిన ఫోటోలు వీటిని కూడా ప్రచురితం చేస్తాం, మీకు నోరు ఉంది మాకు నోరు తో పాటు విజ్ఞత కూడా ఉంది అది తెలుసుకోండి మీరు వచ్చే ఎన్నికల్లో నందిగామ లో వైసిపి ఓడిపోతే బట్టలు సర్దుకుని వెళ్తాం అని ఎమ్మెల్సీ అంటున్నారు. వచ్చేది టీడీపీ ప్రభుత్వం నందిగామ లోనే మిమ్మల్ని ఉంచి మీరు చేసిన అవినీతిని ముక్కు పిండి వసూలు చేస్తాం. దేనిని వదిలిపెట్టం ప్రతి దానికి లెక్క అప్ప చెప్తాం ఖబర్దార్ పని హెచ్చరించారు.



## టిడ్కో గృహాలు మంజూరు చేయాలి

పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చదలవాడ అరవిందబాబు రొంపిచర్ల మండలంలోని విప్పర్ల గ్రామం వద్ద పగిలిపోయిన కల్వర్టు పునర్నిర్మాణం, టిడ్కో లబ్ధిదారులకు గృహాలు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని బుధవారం పల్నాడు జిల్లా కలెక్టర్ శివ శంకర్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ. రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామం దగ్గర కల్వర్టు పగిలిపోయి మురుగు నీరు పరిసర ప్రాంత పల్లెల్లోకి ప్రవహిస్తుందన్నారు. ఈ మురుగు నీరు పల్లెల్లో ప్రవహించడం వల్ల ప్రజలు దుర్వాసన. దోమల వలన ఇబ్బంది పడుతున్నారని డెంగ్యూ మలేరియా లాంటి విషజ్వరాలు వ్యాపిస్తున్నాయని చదలవాడ తెలిపారు. ప్రజా సమస్యల పై ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు స్పందించడం లేదని బాధ్యతాయుతమైన ప్రతిపక్ష పార్టీ నేతగా నేను కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చి కల్వర్టు పునర్నిర్మాణం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని కలెక్టర్ ను కోరామన్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో 1504 మంది టిడ్కో గృహాల జాబితా విడుదల చేయడం జరిగిందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో టిడ్కో గృహ లబ్ధిదారుల వివరాలు ఎన్నోసార్లు మార్పులు, చేర్పులు చేర్చారని అనర్హులైన వైసీపీ కార్యకర్తలను అర్హుల జాబితాలో చేర్చారని చదలవాడ మండిపడ్డారు. టిడ్కో గృహాల్లో వైసీపీ నేతల అవినీతి, అక్రమాల పై అర్హులైన లబ్ధిదారులతో కలిసి కోర్టులో పిటిషన్ వేసామని న్యాయస్థానం 2018లో విడుదల చేసిన జాబితానే అసలు జాబితాగా గుర్తించి వారికే గృహాలు మంజూరు చేయాలని తీర్పునిచ్చిందన్నారు.

## గుర్తింపులేని కులాలకు పెద్దపీట వేసింది టిడిపి



రాష్ట్రంలో గుర్తింపు లేని కులాలకు పెద్దపీట వేసిన ఘనత టీడీపీ, చంద్రబాబుకే దక్కుతుందని శాసనసభ్యులు గద్దె రామమోహన్ అన్నారు. విజయవాడ అశోక్‌నగర్‌లోని తూర్పు తెదేపా కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ నాగవంశం సాధికార సమితి కమిటీ సమావేశం రాష్ట్ర కన్వీనర్ ఎరుబోతు రమణారావు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నో కులాల వారు సంఘాలుగా ఏర్పడే వారని, కాని వారికి ప్రభుత్వ పరంగా ఎటువంటి గుర్తింపు ఉండేది కాదని, అటువంటి కులాలను గుర్తించి బి.సి కార్పొరేషన్ ఏర్పాటుతో పాటు కులాల వారీగా ఫెడరేషన్లు ఏర్పాటు చేసి తద్వారా ఆయా కులాల వారికి నిధులు కేటాయించి వారికి ఉపాధి మార్గాలు ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో నాగవంశం కమ్యూనిటీ వారికి ఎటువంటి అవసరం ఉన్నా తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక వారికి ప్రభుత్వ పరగంగా అందించాల్సిన సంక్షేమ పథకాలను అందిచేందుకు కృషి చేస్తానన్నారు. ఎరుబోతు రమణారావు మాట్లాడుతూ తమ కులం ఎక్కడో శ్రీకాకుళంలో అధికంగా ఉంటుందని, తామంతా శ్రీకాకుళం నుంచి వలస వచ్చి విజయవాడలో పనులు చేసుకుని జీవనం సాగించేవారమన్నారు. అటువంటి నాగవంశం కులానికి చెందిన తనను కార్పొరేటర్ చేసి. ఫ్లోర్ లీడర్ను చేసి నాయకుడు గద్దె రామమోహన్ అన్నారు. అలాగే ఇటీవల కార్పొరేష్ ఎన్నికల్లో కూడా తూర్పు నియోజకవర్గంలో తమ కులానికి చెందిన పోలిపల్లి మునికి కార్పొరేషన్ ఎన్నికల్లో సీటు ఇచ్చారని, తమ సంఘానికి అన్ని రకాలుగా అండగా ఉ ంటున్న గద్దె రామమోహన్కు తాము అండగా ఉంటామని, రానున్న ఎన్నికల్లో గతంలో కంటే అత్యధిక మెజార్టీతో గద్దె రామమోహన్ను గెలిపించుకునేందకు తాము కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటుచేసుకున్న తూర్పు నియోజకవర్గ నాగవంశం కన్వీనర్గా అవసపు శ్రీనుతో పాటు పలువురు కమిటీ సభ్యులను గద్దె రామమోహన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి ముని, మొకర రంగ మహాలక్ష్మి, మొకర ఆదిబాబు, ఎం.సోమినాయుడు, బెవర ఆది, రాజిల్లి రాజు, దాసరి సూరిబాబు, కనకల రాంబాబు, అప్పరబోతు బంగారునాయుడు, బుగతా బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడు స్థల పరిశీలన



ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఏలూరు కమలమ్మ ఐటిఐ కళాశాలలో మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు జగ్గయ్యపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు శ్రీ నెట్టెం రఘురాం పాల్గొంటారన్నారు. రాజగోపాల్‌తో కలిసి రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, నరెడ్ల జై రెడ్డి, చక్రి తదితరులు మినీ మహానాడు ప్రాంగణాన్ని పరిశీలించారు.

చైతన్యరథం

https://www.telugudesam.org/



జన సమూహంతో అఖండ ప్రజాధరణతో విశేష స్పందనతో ఇటు పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా, తాత ఆశయాలనుకు అనుగుణంగా తండ్రి క్రమశిక్షణ తోడుగా నారా లోకేష్ యువగళం పాదయాత్ర సాగుతుంది. - దేవినేని ఉమామహేశ్వరావు, మాజీ మంత్రి

## ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు





తెలుగుదేశం పార్టీ మినీ మహానాడులో చేసిన తీర్మానాలు వెలిగొండ ప్రాజెక్టు తక్షణమే పూర్తి చేయాలని, మార్కాపురం డివిజన్‌ను జిల్లా చేయాలని, దొనకొండ పారిశ్రామిక వాడను ఏర్పాటు చేయాలని, కందుకూరు ప్రకాశం జిల్లాలో కలపాలని, నేషనల్ ఇన్వెస్టిమెంట్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్‌ను ఏర్పాటు చేయాలని, ఐఐటీ నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలని, అసంపూర్తిగా ఉన్న సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలని, రామాయపట్నంను మేజర్ ప్రాజెక్టుగా ఏర్పాటు చేయాలని, ఏషియా పల్ప్ అండ్ పేపర్ మిల్లు ఏర్పాటు చేయాలని, మహిళలపై దాడులు అకృత్యాలకు అడ్డుకట్ట వేసి రక్షణ కల్పించాలని, బీసీ, ఎస్సి, మైనార్టీల సాధికారత కోసం కార్పొరేషన్ నిధులను దుర్వినియోగం చేయకుండా వారికి విదేశీ విద్య, ఉన్నతిని కల్పించుటకు కృషి చేయాలన్నారు. యువతకు స్కిల్స్‌ను పెంపొందించటకు ట్రైనింగ్ ఇచ్చి-ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పించాలని, సుబాబుల్, జామాయిల్ పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి ధరల స్థిరీకరణ చేయాలని, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల ప్రజలకు మెరుగైన ప్యాకేజీని అందించాలని తీర్మానాలు చేశారు.

ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా దేవినేని ఉమామహేశ్వరరావు, డా.నూకసాని బాలాజీ, వినుకొండ సుబ్రహ్మణ్యం, దామచర్ల జనార్ధన్ రావు, డా.డోల బాల వీరాంజనేయ స్వామి, ముత్తముల అశోక్ రెడ్డి, డా.ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి, గూడూరి ఎరిక్షన్ బాబు, బి.ఎన్. విజయ్ కుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, నారపుశెట్టి పాపారావు, డా.దివి శివరాం తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'మహానాడు' వసతి సౌకర్యాలపై కమిటి సమావేశం



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడుకు వివిధ ప్రాంతాల నుండి వచ్చే పార్టీ కుటుంబ సభ్యులకు వసతి సౌకర్యాల కల్పనపై ఆ పార్టీ నాయకులు సుదీర్ఘంగా సమాలోచనలు జరిపారు. మోరంపూడి సెంటర్‌లో ఉన్న గన్నీస్ శుభమస్తు ఫంక్షన్ హాల్లో మహానాడు వసతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు,రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, శాసనమండలి మాజీ ఉప సభాపతి పార్టీ రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షులు కె.ఎస్.జవహర్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎమ్మెల్యేలు బండారు సత్యానందరావు,గన్ని వీరాంజనేయులు, బూరుగుపల్లి శేషారావు, మాజీ జెడ్.పి.చైర్మన్ జ్యోతుల నవీన్ రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం వేదికగా,చుట్టుపక్కల ప్రాంతాలలో స్థలాలను పరిశీలనలోకి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు, వివిధ కమిటీల ప్రతినిధులు, ఇతర ప్రాంత నాయకులు,పార్టీ వాలంటీర్లు, మీడియా ప్రతినిధులకు వసతి సౌకర్యంపై సుదీర్ఘంగా చర్చించారు.

## పాలాభిషేకం కాదు పేద ముస్లింలు పొట్ట కొట్టకుండా చూడండి



విజయవాడ పశ్చిమ నియోజకవర్గం మైనార్టీ నాయకులు ఎంఎస్ బేగ్ మాట్లాడుతు హజ్ యాత్ర కోసం ఇచ్చే సబ్సిడీని జగన్ ఏదో ముస్లింలకు మంచి చేస్తున్నట్టుగా ఇది ఎప్పుడూ ఇవ్వనట్టుగా ఈ రోజే ఈ గవర్నమెంట్ ఇచ్చినట్టుగా ప్రచారాలు ఆర్భాటానికి పరిమితమై ఫోటోలకి పాలాభిషేకం చేయటం ఆయన తీవ్రంగా ఖండించారు. మీకు ముస్లింల మీద అంత ప్రేమ ఉంటే ఇప్పుడు ఏదైతే పాలాభిషేకం చేయటానికి ఎంచుకున్న స్థలం ఉందో ముషఫిర్ ఖానాను ముందుగా దానిని పేద ముస్లింలకు అందని ద్రాక్షగా చేసి రేట్లు ఎక్కువగా పెంచిన ఘనత ఒక్క జగన్ ప్రభుత్వానికి చెందుతుందని విమర్శించారు.

## షార్ట్ సర్క్యూట్‌తో పంట నష్టపోయున రైతుకు పరిహారం ఇవ్వాలి: శ్రీరాం తాతయ్య



జగ్గయ్యపేట నియోజకవర్గం నందిగామ మండలం మాగల్లు గ్రామానికి చెందిన యండ్రపల్లి.గోపి కృష్ణ, షేక్ బుడే సాహెబ్ ఎకరాకు 50,000 చొప్పున సుమారు 9 ఎకరాలు సాగు చేసి పండిన పంట అమ్మే సమయానికి 11కేవీ విద్యుత్తు వైర్లు షాట్ సర్క్యూట్ అయ్యి పంట పూర్తిగా కాలిపోయింది. సంఘటన స్థలానికి చేరుకున్న నియోజకవర్గ ఇంఛార్జి తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్ తాతయ్య కాలిన పంటను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పదేపదే రైతులు కన్నీరు పర్యంతం అవుతున్నారని గతంలో ఇదేవిధంగా చెరుకు పంట వేసిన రైతు విద్యుత్తు తీగలు షాట్ సర్క్యూట్ వల్ల పంట నష్టపోయారని, మరలా అదే విధమైన నిర్లక్ష్య వైఖరితో ప్రస్తుతం 9 ఎకరాల పంట పూర్తిగా కాలిపోయి రైతు బాధ వర్ణాతీతంగా ఉందని ఇకనైనా విద్యుత్ అధికారులు నిర్లక్ష్య వైఖరిని వీడి విద్యుత్ వైర్లను సరిచేయాలని, ప్రభుత్వం పంట బీమా కింద నష్టపోయిన రైతులను ఆదుకోవాలని శ్రీరాం రాజగోపాల్ తాతయ్య డిమాండ్ చేశారు.

## జగన్ చేసిన యజ్ఞం యాగాలు రాష్ట్రం కోసమా? తన కోసమా?: పెందుర్తి



హిందూ ధర్మాన్ని ప్రచారం చేయాలని జగన్ చెప్పారని మంత్రులు చెప్పటం హాస్యాస్పదం, హిందూ సాంప్రదాయం ప్రకారం భార్యతో కలిసి యజ్ఞాలు యాగాలు, దేవాలయాల సందర్శన చేయాలని ముఖ్యమంత్రికి మంత్రులు ఎందుకు చెప్పటం లేదా అని బి టీడిపి రాష్ట్ర కార్యదర్శి పెందుర్తి శ్రీనివాస్ ప్రశ్నించారు. నాలుగేళ్ళ దేవాలయాల దోపిడీ, ఆస్తులు, భూములు అన్యాక్రాంతం చేసి ఇప్పుడు కొత్త నాటకం మొదలు పెట్టారు. ప్రభుత్వం పన్నుల రూపంలో ప్రజల రక్తాన్ని పీల్చేసింది. వైసిపి నాయకులు ప్రకృతి వనరులను దోచేశారని, అన్ని వర్గాలు, అన్ని రంగాలు ఆర్థికంగా కుదేలయ్యాయి, రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందన్నారు. రాష్ట్ర భవిష్యత్ మొత్తం విధ్వంసం చేసి దేవుడా నువ్వే కాపాడు అని యాగాలు యజ్ఞాలు చేస్తే సరిపోతుందా అని పెందుర్తి ప్రశ్నించారు.

## ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



గుడివాడలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రావు వెంకటేశ్వరావు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో 33వ వార్డులు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని కుంటుపరిచారన్నారని, మరల టిడిపి తిరిగి అధికారం వస్తేనే ఆంధ్ర ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కోడూరు ప్రభు, నేరుసు కాశి, పండరాజు సాంబశివరావు, గోవాడ శివ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డిని బర్తరఫ్ చేయాలి: నల్లారి



కమీషన్లకోసం కక్కుర్తిపడి, రైతులప్రయోజనాలు దెబ్బతీస్తూ, వారి జీవితాలతో ఆటలాడిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలనీ టిడిపి జాతీయ కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. తెలుగు దేశంపార్టీ సాగునీటి ప్రాజెక్టులకు వ్యతిరేకంకాదు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లోఉన్నా లెక్క చేయకుండా రైతుక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయరంగాన్ని బలోపేతం చేయడానికి చంద్రబాబు సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.64వేలకోట్లు కేటాయించారు. ఎటువంటి అనుమతులు లేకుండా కంటితుడుపుచర్యగా సాగునీటి ప్రాజెక్ట్‌లు చేపట్టడం రైతుల్ని వంచించడం కాదా అని ప్రశ్నించారు. అనుమతులు లేకుండా అవులపల్లి ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టిన జగన్ ప్రభుత్వం, మంత్రిపెద్దిరెడ్డి ఇప్పుడు రైతులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఎన్జీటీ నిర్ణయాన్ని సుప్రీం కోర్టుసమర్థిస్తూ రాష్ట్రప్రభుత్వ దుందుడుకు చర్యని తప్పుపట్టడంపై ముఖ్యమంత్రి ఏం సమాధానం చెబు తాడని ప్రశ్నించారు. అవులపల్లి ప్రాజెక్ట్ సామర్థ్యం 3.5 టీఎంసీలు అయితే, 2.5టీఎంసీ లకే ఈసీ తీసుకోవడం చట్టవిరుద్ధంకాదా దానిపై మంత్రి పెద్దిరెడ్డి ఏంచెబుతాడని ప్రశ్నించారు. అటవీ భూముల్ని ప్రాజెక్ట్ కోసం వినియోగిస్తూకూడా ఆశాఖ అనుమతిలేకుండా పనులు చేయడం లోని అంతర్యంఏమిటో ప్రభుత్వమే చెప్పాలన్నారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర చంద్రబాబుది. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనుడు జగన్
– పాతర్ల రమేష్, రాష్ట్ర అధికార ప్రతినిధి

# ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు





రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు మినీ మహానాడు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన రామారావు ఆరు నెలల కాలములో ముఖ్యమంత్రి కావడం కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం చేసి, రెండు రూపాయల కిలో బియ్యం పథకం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మహిళల కోసం డ్వాక్రా గ్రూపులు నదులు అనుసంధానం ఏది చెప్పినా నిబద్ధతతో చేసే నాయకుడు ఎన్టీఆర్ అన్నారు ఈరోజు మనమందరం విదేశాలలో కలిసి కూర్చొని మాట్లాడుకుంటున్నామంటే దానిలో చంద్రబాబు కృషి ఎంత ఉందన్నారు. రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో మా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని, మన రాష్ట్రం కోసం ఎన్నో కుటుంబాలు 40 సంవత్సరాల నుంచి వెన్ను ఎముకగా ఉన్నాయన్నారు. టీటీడి పాలక మండలి మాజీ సభ్యుడు ప్రసాద్ బాబు మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సైనికుల పనిచేసి వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి ఎన్టీఆర్ ఆత్మకు శాంతి చేకూర్చాలని అప్పుడే ఘనమైన నివాళి అన్నారు. అనంతరం నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రజా సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యతనిచ్చి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో రాజంపేట నియోజకవర్గం టీడిపి ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు, తెలుగుదేశం పార్టీ అభ్యర్థి గంట నరహరి, మదనపల్లె నియోజకవర్గం ఇంచార్జ్ దోమ్మలపాటి రమేష్ అనూష రెడ్డి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష చల్లా రామచంద్రారెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంస్థల నాయకులు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా టిడిపి నాయకులు అభిమానులతో కలిసి ఎన్టీఆర్ చేసిన అభివృద్ధి పనులు గురించి వివరించారు.

## శ్రావణ్ కుమార్ హయంలోనే నియోజకవర్గంలో అభివృద్ధి



2024 ఎన్నికల్లో తాడికొండ మాజీ శాసనసభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపు ఖాయమని గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ మాయ మాటలను ప్రజలు నమ్మడం లేదని. ఓట్లు వేయించుకొని వైసీపీ ప్రభుత్వం తాడికొండ నియోజకవర్గ ప్రజలను మోసం చేశారన్నారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ హయాంలో ఎమ్మెల్యేగా ఉన్న తెనాలి శ్రావణ్ కుమార్ దాదాపు 85 % తాడికొండ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేసారన్నారు. నాలుగు మండలలో రోడ్లు, మంచి నీటి సరఫరా, డ్రైనేజి పనులు, పంచాయతీ నిధులు సక్రమంగా వినియోగించి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తాడికొండ నియోజకవర్గ ప్రజలు వైసీపీ పాలనకు తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన సరే తెనాలి శ్రావణ్ కుమార్ గెలుపును ఎవరూ ఆపలేరని మేడా రామకృష్ణ ధీమా వ్యక్తం చేశారు.

## గ్రామ గ్రామానికి మహానాడు కార్యక్రమ విశేషాలు



మహానాడు మీడియా కమిటీ సమావేశం తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈనెల 27,28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమంలో మీడియా కో-ఆర్డినేషన్ సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. మహానాడు జరుగుతున్నంతసేపు సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఇతర సమాచారం రీయల్ టైమ్‌లో మీడియాకు చేర్చేలా ఏర్పాట్లపై, అందుబాటులో ఉన్న టెక్నాలజీతో మహానాడుకు వచ్చిన ప్రతినిధులు, కార్యకర్తలకే కాకుండా గ్రామాల్లో ఉండే ప్రతి కార్యకర్తకు మహానాడు కార్యక్రమ విశేషాలు చేరేలా ప్రణాళికపై చర్చించారు. ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు ద్వారంపూడి జగదీష్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తిరునగరి జోష్న, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆనం వెంకటరమణారెడ్డి, సయ్యద్ రఫీ, టీ.టీడీపీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొద్దులూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, మీడియా జోనల్ కోఆర్డినేటర్లు బీతరాజు శ్రీధర్ వర్మ, బోళ్ల సతీష్ బాబు, తదితరలు పాల్గొన్నారు.

## జమ్మలమడుగులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి



జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామ పంచాయతి లో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ళ భూపేష్ సుబ్బరామిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్ళి జగన్ సొంత జిల్లా వాసి ముఖ్యమంత్రి అయిన ఒరిగింది ఏమీలేదని గతఎన్నికల ప్రచారంలో చెప్పిన హామీలని సైతం విస్మరించడం చాలా బాధాకరం అన్నారు.

## జగన్ పేద ప్రజలకు రూ.500లకే గ్యాస్ ఇవ్వాలి



ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజస్థాన్ తరహాలో వంట గ్యాస్ 500 రూపాయలుకె ఇవ్వాలని జగన్‌కి టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూరు అక్బర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా కడప తన కార్యాలయంలో విలేకరులతో మన్సూర్ అక్బర్ మాట్లాడుతూ ప్రజలకు పేదరికంతో విలయతాండం ఆడుతున్న పరిస్థితిలో ఈ ప్రభుత్వంలో గ్యాస్ ధర ఇంటికి చేరంగా 1205 రూపాయలు అవుతుందని ఇది దాలా అన్యాయం అన్నారు. టీడీపీ ప్రభుత్వంలో అన్ని ధరలు అదుపులో ఉన్నాయని మరీముఖ్యంగా గ్యాస్ ధర 450 రూపాయలకే ఇంటి వద్దకు వచ్చేదని ప్రజలకు గుర్తు చేశారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే రాజస్థాన్‌లో ప్రతి పేదవారికిలాగా ఆంధ్రప్రదేశ్‌లో పేదవాడి ఇంటికి 500 రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు

## జగన్ అవినీతి మరకను చంద్రబాబుకు అంటించేందుకు ప్రయత్నం: పాతర్ల



ఈ దేశంలోనే అతిపెద్ద అవినీతిపరుడైన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క జగన్ మాత్రమేనని, అక్రమాస్తుల కేసులో 16 నెలల పాటు జైల్లో ఊచలు లెక్కబెట్టిన వ్యక్తి నేడు టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుపై అవినీతి, ఆరోపణలు చేయడం దుర్మార్గమని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతిలో ఇన్ సైడర్ ట్రేడింగ్ జరగలేదని హైకోర్టు స్పష్టం చేసినా పదే పదే అవినీతి జరిగిదంటూ వైసీపీ బులుగు మీడియా ప్రచారం చేయడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అమరావతిలో లేని, వేయని రింగ్ రోడ్డు, పైగా సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న అంశంలో క్విడ్ ప్రోకో అంటూ చట్టవిరుద్ధంగా జీవో 89 విడుదల చేయడం దారుణమన్నారు. తన అవినీతి మరకను చంద్రబాబుకు అంటించేందుకు జగన్ ఇన్నర్ రింగ్ రోడ్ కుట్రకు తెరలేపారని ధ్వజమెత్తారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనమైందని, ప్రశ్నించిన వారిపై దాడులు, అక్రమ కేసులు, దౌర్జన్యాలు, దాడులు తప్ప అభివృద్ధి మచ్చుకైనా కన్పించడం లేదన్నారు. సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేస్తున్న జగన్ అండ్ కో పేదలకు రూ.10 ఇచ్చి రూ.1000 లాక్కుంటున్నారని, వైసీపీ అధికారంలోకి వచ్చాకా 27 దళితల సంక్షేమ పథకాలు రద్దుతోపాటు ఎస్టీ,ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల్ని దాళిమళ్లించి దోచుకున్నారని రమేష్ మండిపడ్డారు. సంపద సృష్టించి సంక్షేమ పథకాలు అమలు చేసిన చరిత్ర చంద్రబాబుది అయితే, సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనుడు జగన్ అని అన్నారు.

# నంద్యాలలో యువగళానికి జన ప్రభంజనం!

◆యువనేత రాకతో కిటకిటలాడిన పట్టణ వీధులు ◆ అడుగడుగునా యువనేతకు మహిళల నీరాజనాలు ◆యువత కేరింతల నడుమ ఉత్సాహంగా పాదయాత్ర

యువగళం పాదయాత్రతో నంద్యాల రోడ్లు కిక్కిరిశాయి. లోకేష్ ని చూసేందుకు జనం భారీగా రోడ్లపైకి వచ్చారు. 102వ రోజైన బుధవారం నంద్యాల పట్టణంలో కొనసాగింది. డప్పుశబ్ధాలు, బాణాసంచా మోతలతో నంద్యాల దద్దరిల్లింది. యువనేతకు అడుగడుగునా అపూర్వస్వాగతంతో మహిళలు నీరాజనాలు పలికారు. కనీవినీ ఎరుగనిరీతిలో జనం తరలిరావడంతో ఒకానొక సమయంలో పోలీసులు చేతులెత్తేశారు. జై లోకేష్, జై తెలుగుదేశం నినాదాలతో నంద్యాల హోరెత్తింది. రోడ్డుకి ఇరు వైపులా ఉన్న భవనాలు ఎక్కి లోకేష్ కి ప్రజలు అభివాదం చేశారు. తనని కలవడానికి వచ్చిన యువత,





మహిళలు, వృద్ధులను కలుస్తూ అందరి సమస్యలు తెలుసుకుంటూ లోకేష్ భరోసా కల్పించారు. కాలనీల్లో తిరుగుతూ పేరుకుపోయిన సమస్యల గురించి తెలుసుకున్నారు. తాగునీరు, డ్రైనేజ్, రోడ్లు, ఇతర సమస్యల గురించి నంద్యాల వాసులు లోకేష్ ఎదుట చెప్పుకున్నారు. నంద్యాల పట్టణం మూలమఠం నుండి





సాయంత్రం 4 గంటలకు పాదయాత్ర ప్రారంభమైంది. యువనేతకు పాదయాత్ర ప్రారంభం నుండే అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. రోటరీ కంటి ఆసుపత్రి వద్ద మైనారిటీ యువకులు లోకేష్ కు పూలమాలతో స్వాగతం పలికారు. కరెంటు ఆఫీసు రోడ్డు ప్రారంభం నుండి గాంధీ సర్కిల్ వరకు యువనేతకు అడుగడుగునా మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. నయారా పెట్రోల్ బంక్ వద్ద పార్టీ నాయకులు యువనేతకు భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. గాంధీ సర్కిల్ వద్ద గాంధీ విగ్రహానికి లోకేష్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. భవనాశి జ్యూవెలర్ సెంటర్ వద్ద 50అడుగుల భారీ కటౌట్ తో పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. వైఎస్ఆర్ విగ్రహం వద్ద పార్టీ కార్యకర్తలు ఎల్.ఈ.డీ స్క్రీన్ ఏర్పాటు చేసి యువగళం వీడియోలను ప్రదర్శించారు. సాయిబాబా గుడి సమీపంలో యువనేతను కలిసేందుకు అత్యధిక సంఖ్యలో వచ్చిన మైనారిటీలతో యువనేత సెల్ఫీ దిగారు. రాజ్ థియేటర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభకు అశేష జనవాహిని తరలి వచ్చారు. వారినుద్దేశించి యువనేత ప్రసంగించారు. బహిరంగ సభ అనంతరం పాదయాత్రను కొనసాగించారు. 102వ రోజు యువనేత 8కి.మీ దూరం నడవగా ఇప్పటి వరకు 1301.8 కి.మీ పాదయాత్ర సాగింది.





# ప్రత్యేక డీఎస్సీ ద్వారా ఉర్దూ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే గతంలో మాదిరిగా ప్రత్యేక డిఎస్సీ ద్వారా ఉర్దూ బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల జామియా మసీదు వద్ద ముస్లిం మైనారిటీలు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. వక్ఫ్ బోర్డు ఆస్తులను సంరక్షించి, వాటి ఆదాయాన్ని మైనారిటీ విద్యాసంస్థల అభివృద్ధి, వసతి గృహాలు, స్కాలర్ షిప్ లు వంటి కార్యక్రమాలకు వినియోగించాలి. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కు తగిన నిధులు కేటాయించి, ప్రతి నియోజకవర్గంలో ఒక కార్యాలయం ఏర్పాటుచేయాలి.



40శాతం సబ్సిడీపై వృత్తిపనివారలకు, విద్యావంతులకు స్వయం ఉపాధి పథకాలు అందించాలి. ఖబరస్థాన్ ల అభివృద్ధికి నిధులు కేటాయించాలి. నంద్యాల జామియా మసీదు అభివృద్ధికి టిడిపి హయాంలో రూ.54లక్షలు కేటాయించారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు నిధులు మంజూరు చేయలేదు. ఇది నంద్యాల జిల్లాలోనే పెద్ద మసీదు. టిడిపి అధికారంలోకి వచ్చాక మా మసీదుకు రూ.కోటి కేటాయించండి. విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉర్దూ బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీచేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్ ప్రభుత్వంలో మైనారిటీల ధన, మాన, ప్రాణాలకు రక్షణలేదు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక పెద్దఎత్తున వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయి. తమ ఆస్తుల కబ్జాను అడ్డుకున్నందుకు నర్సరావుపేటలో వైసిపీనేతలు ఇబ్రహీంను దారుణంగా నరికి చంపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పిస్తాం. గత ప్రభుత్వంలో మైనారిటీ కోసం అమలుచేసిన రంజాన్ తోఫా, దుల్హాన్ వంటి పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తాం. ఖబర్ స్థాన్ ల అభివృద్ధికి నిధులుకేటాయించి, రక్షణకు ప్రహరీగోడలు నిర్మిస్తాం. నంద్యాల జామియా మసీదు అభివృద్ధికి అదనపు నిధులు కేటాయిస్తాం అని లోకేష్ వారికి హామీ ఇచ్చారు.

# ఇల్లు లేని స్వర్ణకారులకు పక్కా గృహాలు

## నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే ఇళ్లులేని స్వర్ణకారులకు పక్కా ఇళ్లు నిర్మించి ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల కల్పన సెంటర్ లో స్వర్ణకారులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. రెడీమేడ్ నగలు రావడంతో ప్రస్తుతం స్వర్ణకారులం పనుల్లేక ఇబ్బంది పడుతున్నాం.గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇతర పనులకు దినసరి కూలీలుగా వెళ్తున్నాం. మాలో చాలామందికి తలదాచుకునేందుకు సొంత ఇళ్లు లేవు. పిల్లలను ఉన్నత చదువులకు పంపడానికి తగిన ఆర్థిక స్థోమత లేదు.ప్రభుత్వం నుంచి మాకు ఎటువంటి సాయం అందడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మమ్మల్ని ఆదుకోండి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా స్వర్ణకారులు సాంకేతికంగా అభివద్ధి సాధించాల్సి ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చాక స్వర్ణకారుల నూతన డిజైన్ల కోసం అవసరమైన స్కిల్ డెవలప్ మెంట్ ట్రైనింగ్, అధునాతన పనిముట్లకు రుణాలు అందజేస్తాం. స్వర్ణకార పిల్లలకు ఉన్నత చదువులకు సాయం అందిస్తాం. స్వర్ణకారుల షాపుల ఏర్పాటుకు సబ్సిడీ రుణాలను అందజేస్తాం అని వారికి లోకేష్ హామీ ఇచ్చారు.

# బొందిలి కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తాం

## నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చాక బొందిలి కార్పొరేషన్ కు నిధులు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల సాయిబాబా గుడి వద్ద బొందిలి సామాజికవర్గీయులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన బొందిలి కులాన్ని బిసి-బి జాబితా నుంచి ఓబిసి కేటగిరిలోకి మార్చాలి. బొందిలి కులస్తులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి. ప్రస్తుత ప్రభుత్వం బొందిలి కార్పొరేషన్ ఏర్పాటుచేసింది కానీ ఒక్కరికీ కూడా ఆర్థికసాయం అందించలేదు. బొందిలి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి. నంద్యాల చుట్టుపక్కల దేవస్థానాలైన శ్రీశైలం, మహానంది వంటి పుణ్యక్షేత్రాల్లో బొందిలి రాజ్ పుట్ ల నిత్యాన్నదాన సత్రాలకు నిధులు కేటాయించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి కులానికొక కుర్చీలేని కార్పొరేషన్ ఏర్పాటుచేసి దారుణంగా మోసగించారు. అవకాశాన్ని బట్టి పుణ్యక్షేత్రాల్లో సత్రాల ఏర్పాటుకు స్థలాలు కేటాయిస్తాం. బొందిలి సామాజికవర్గీయుల్లో ఇళ్లులేని వారికి ఇళ్లు మంజూరు చేస్తాం. బొందిలి కులస్తులను ఓబిసి జాబితాలో చేర్చే అంశంపై గత నివేదికలను పరిశీలించి న్యాయం చేస్తాం అని వారికి లోకేష్ హామీ ఇచ్చారు.




# దివ్యాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేస్తాం

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి వచ్చాక దివ్యాంగులకు కార్పొరేషన్ కు నిధులిచ్చి బలోపేతం చేస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల ఫైర్ స్టేషన్ వద్ద రాయలసీమ దివ్యాంగుల సేవాసమితి ప్రతినిధులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. నిరుపేద దివ్యాంగులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలి. దివ్యాంగత్వ శాతాన్ని బట్టి పెన్షన్ పెంచాలి. శారీరక దివ్యాంగులకు ఉద్యోగ రిజర్వేషన్ శాతం పెంచాలి. వైసీపీ పాలనలో దివ్యాంగులకు ఎటువంటి సహాయ,సహకారాలు అందడం లేదు. దివ్యాంగుల వివాహాలకు ఎటువంటి ఆర్థికసాయం అందడం లేదు. త్రీవీలర్ మోటార్ సైకిల్స్ రావడం లేదు. 45ఏళ్ల లోపు వారికే అని నిబంధనలు పెట్టారు. వైసీపీ పాలనలో దివ్యాంగులకు పెన్షన్ ఒక్క రూపాయి కూడా పెంచలేదు. వైసీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు దివ్యాంగుల కార్పొరేషన్ కు డైరెక్టర్లను నియమించలేదు. వైసీపీ పాలనలో దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీని నిలిపేసింది. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా సమస్యలను పరిష్కరించండి. అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. దివ్యాంగులపై సానుభూతి చూపాల్సిన ముఖ్యమంత్రి కక్షగట్టినట్లుగా వ్యవహరిస్తున్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో దివ్యాంగుల సంక్షేమానికి రూ.6,500 కోట్లు ఖర్చుచేశాం. టీడీపీ హయాంలో దివ్యాంగులకు పార్లమెంట్ నిధుల నుండి బ్యాటరీ సైకిళ్లను ప్రతి పార్లమెంటు పరిధిలో పంపిణీ చేశాం. వయస్సుతో సంబంధం లేకుండా త్రీవీలర్ మోటార్ సైకిళ్లు అందించాం. అవసరమైన వారందరికీ కృత్రిమ అవయవాలు పంపిణీచేస్తాం. ఇళ్లు లేని వారికి పక్కా ఇళ్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.



చైతన్యరథం

# చాబోలు భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక చాబోలు భూ నిర్వాసితులకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల రూరల్ చాబోలు భూ నిర్వాసితులు యువనేత లోకేష్ ను తమ సమస్యలను విన్నవించారు.

మా గ్రామ ప్రజలమంతా వ్యవసాయంపై జీవనం కొనసాగిస్తున్నాం. వైసీపీ ప్రభుత్వం ఇటీవల మా గ్రామంలోని వెయ్యి ఎకరాల భూమిని మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే ఇండస్ట్రియల్ జోన్ గా మార్చింది. ఆ భూములన్నీ మాల, మాదిగ, బోయ, దూదేకులకు చెందిన సన్న, చిన్నకారు రైతులవి. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీల భూములను మాత్రం కమర్షియల్ జోన్ లోకి మార్చుకున్నారు. మా సమస్యలపై ఎమ్మెల్యే ఎంపీలకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. టీడీపీ అధికారంలోకి వచ్చాక మా భూములను ఇండస్ట్రియల్ జోన్ నుండి తొలగించాలి. నేషనల్ హైవే-44 ను దాటేప్పుడు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక హైవేకి ఇరువైపులా సర్వీసురోడ్లు నిర్మించాలి. మా గ్రామంలో డ్రైనేజీ సమస్య అత్యధికంగా ఉంది. పక్క గ్రామాలకు వెళ్లే రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మీరు అధికారంలోకి వచ్చాక రోడ్లు, డ్రైన్లు నిర్మించండి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక ఎప్పుడు ఎవరి భూములు కొట్టేస్తాడోనని జనం బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. ఎపి చరిత్రలో తొలిసారిగా రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల భూముల విస్తీర్ణం తగ్గిందని కేంద్ర నివేదికలు చెబుతున్నాయి. వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు దోచుకోవడం పై పెట్టిన శ్రద్ధ, ఓట్లేసి గెలిపించిన ప్రజల సంక్షేమం పై పెట్టడం లేదు. చాబోలు గ్రామంలో రోడ్లు, డ్రైనేజిలు, ఇతర మౌలిక సదుపయాలు కల్పిస్తాం. ఎన్.హెచ్-44 కు ఇరువైపులా సర్వీస్ రోడ్లు నిర్మించి ప్రమాదాలను అరికడతాం అని హామీ ఇచ్చారు.

## ఆటో కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తాం

నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చాక ఆటోకార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల సాయిబాబా నగర్ ఆర్చి వద్ద సిఐటియు అనుబంధ ఆటో డ్రైవర్ల సంఘం నాయుకలు యువనేత లోకేష్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ.1,000కోట్లు నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. ప్రైవేటు ఫైనాన్స్ ల అధిక వడ్డీ ఆగడాలను అరికట్టాలి. ఈ చలానాల పేరుతో ఆర్టీఓ, పోలీసు అధికారుల వేధింపులను ఆపాలి. భారీ చలానాలు, జరిమానాలు తగ్గించాలి. పెట్రోల్, డీజిల్ ధరలపై రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ ట్యాక్సు తగ్గించాలి. అర్హులైన ఆటో డ్రైవర్లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించాలి. జీఓ-21ను పూర్తిగా రద్దు చేయాలి.పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి. 55ఏళ్లు దాటిన ప్రతి ఆటో డ్రైవర్ కు రూ.6వేలు పెన్షన్ ఇవ్వాలి. ఆటోస్టాండ్లకు ప్రభుత్వమే స్థలాలు ఏర్పాటు చేయాలి. డ్రైవర్ కి సున్నా వడ్డీకే ఆటో కొనుగోలుకు బ్యాంకు లోన్ ఇచ్చే ఏర్పాటు చేయాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆటోడ్రైవర్లను సైత వదలకుండా జలగలా రక్తం పీలుస్తున్నారు.కేవలం కొంతమందికి రూ.10వేలు ఇస్తూ... ఫైన్ల రూపంలో ఐదారురెట్లు లాగేస్తున్నారు. పెట్రోలు, డీజిల్ ధరలను అదుపుచేసి, ఆటోల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం. ఆటోస్టాండ్లకు స్థలాలు కేటాయించి, ఎలక్ట్రిక్ ఆటోలకు ఛార్జి స్టేషన్లు ఏర్పాటుచేస్తాం. ఇళ్లులేని ఆటోకార్మికులందరికీ ఇళ్ళస్థలాలు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చారు.



## అధికారంలోకి రాగానే న్యాయవాదులకు ఇళ్లస్థలాలు

నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులకు ఇళ్లస్థలాలు మంజూరు చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా బుధవారం నంద్యాల టుటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద న్యాయవాదులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. అమరావతిని ప్రధాన రాజధానిగా ప్రకటించినందున కర్నూలుకు ప్రత్యామ్నాయంగా న్యాయం చేయాలి. న్యాయవాదుల వృత్తినైపుణ్యతకు శిక్షణా వ్యవస్థను ఏర్పాటుచేయాలి. న్యాయవాదులపై భౌతిక దాడులను అరికట్టేందుకు ప్రత్యేక రక్షణచట్టం తేవాలి. న్యాయవాదుల ఆరోగ్యభద్రతకు హెల్త్ కార్డులతోపాటు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. న్యాయవాదుల సంక్షేమనిధి నిబంధనలను సడలించాలి. న్యాయవాదులకు ఇళ్లస్థలాలు కేటాయించాలి. జూనియర్ న్యాయవాదులకు గ్రంథాలయాలు ఏర్పాటుచేయాలి అని విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి మాదిరి నమ్మించి మోసగించడం తెలుగుదేశం పార్టీ విధానం కాదు. కర్నూలులో హైకోర్టు అని చెప్పిన జగన్, సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్ లో అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని అఫిడవిట్ ఇచ్చారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుచేస్తానని నాలుగేళ్లలో ఒక్క ఇటుక అయినా జగన్ పెట్టారా? ప్రాంతీయ విద్వేషాలను రెచ్చగొట్టి పబ్బంగడుపుకోవడం జగన్ కు వెన్నతోపెట్టిన విద్య. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటుచేస్తాం. జూనియర్ న్యాయవాదులకు శిక్షణా కేంద్రాలు, గ్రంథాలయాలు, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ అమలుచేస్తాం. న్యాయస్థానాలు, న్యాయవాదులపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేయడం, దాడులకు పాల్పడే సంఘ వ్యతిరేక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం అని లోకేష్ వెల్లడించారు.

## వాల్మీకులకు న్యాయం చేస్తాం: నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాంతాలతో సంబంధం లేకుండా వాల్మీకి లకు న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాద్దయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాలలో వాల్మీకి సామాజిక వర్గీయులు లోకేష్ ను కలిసి సమస్యల గురించి విన్నవించారు. ఆర్థికంగా, సామాజికంగా అట్టడుగున ఉన్న వాల్మీకి సామాజిక వర్గీయులను ఎస్టీ జాబితాలో చేర్చాలి. ప్రస్తుత ప్రభుత్వం కేవలం రాయలసీమ జిల్లాలకు మాత్రమే పరిమితమయ్యేలా తీర్మానం చేసి కేంద్రానికి పంపడం దుర్మార్గం. అన్నదమ్ముల్లా ఉన్న వాల్మీకిల మధ్య ప్రాంతీయ వ్యత్యాసాన్ని సృష్టించి అభద్రతాభావానికి గురిచేయడం దారుణం. టిడిపి అధికారంలోకి వచ్చాక కేంద్రంలో బిల్లు ఆమోదింపజేసి మాకు న్యాయం చేయాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. కులాల మధ్య గొడవలు పెట్టి చలికాచుకోవడం జగన్మోహన్ రెడ్డికి అలవాటుగా మారింది.



వాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై సత్యపాల్ కమిటీ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాం. వాల్మీకి బోయల సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటాం అని హామీ ఇచ్చారు.

# విస్తరణలో ఇళ్ళు కోల్పోయిన వారికి పరిహారం అందిస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి వచ్చిన వచ్చిన వెంటనే రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం అందిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల 13వవార్డు ప్రజలు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మా వార్డులో 2017లో రోడ్ల విస్తరణ జరిగింది. ఇళ్లు కోల్పోయిన వారిలో కొంత మందికే పరిహారం అందింది. మిగిలిన వారికి పరిహారం ఇప్పించాలి.పద్మావతి నగర్ లో డ్రైనేజీలు, కల్వర్టులు లేవు వాటిని నిర్మించాలి. శ్రీ వెంకటేశ్వర కాలేజ్ దగ్గర సిమెంట్ రోడ్డు వేయాలి. భరతమాత గుడి సందు దగ్గర డ్రైనేజీ, కల్వర్టులు నిర్మించాలి. టెక్కె మసీదు దగ్గర కరెంటు స్థంబాలు మార్చాలి. టెక్కె ఆంజనేయస్వామి పక్క సందులో కరెంటు స్థంబాలు అధ్వానంగా ఉన్నాయి. వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలి. నాగులకట్ట ఎదురుగా డ్రైనేజీకి రెండు పక్కల కాలువలు ఉన్నాయి. వాటిని కలపాలంటూ విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక స్థానిక సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేశాడు. మున్సిపాలిటీల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా నిధులు లేని దుస్థితి కల్పించాడు. రాష్ట్రంలో పలు మున్సిపాలిటీల్లో కరెంటు బిల్లులు చెల్లించలేక పవర్ కట్ చేయడం జగన్ దివాలాకోరు పాలనకు నిదర్శనం. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, సిసి రోడ్లు నిర్మిస్తాం. కొత్త ఎలక్ట్రికల్ పోల్స్, ఎల్ ఇడి లైట్లు ఏర్పాటుచేస్తాం అని హామీ ఇచ్చారు.

# ఇసుక పాలసీ సరళతరం చేస్తాం

## నారా లోకేష్ వెల్లడి



టిడిపి అధికారంలోకి రాగానే ఇసుక పాలసీని సరళతరం చేసి అన్ని ప్రాంతాల్లో ఇసుకను అందుబాటులోకి తెస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల నూనెపల్లి ఫ్లైఓవర్ వద్ద భవన నిర్మాణ కార్మికులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మాకు పనులు లేకుండా పోయాయి. ఇసుక దొరక్కపోవడంతో నిర్మాణరంగం కార్మికులంతా ఉపాధిలేక ఇబ్బందులు పడుతున్నారు. కరోనా సమయంలో బ్రతకడానికి అప్పుల పాలయ్యాం. నేడు అప్పులు తీర్చడానికి ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వం నుండి నేటికీ మాకు ఎలాంటి సహాయ, సహకారాలు అందలేదు. కరోనాలో చనిపోయిన కార్మికుల కుటుంబాలకు నేటికీ ప్రభుత్వం ఎటువంటి సహాయం అందలేదు. నంద్యాల పట్టణంలో 75వేల మంది భవన నిర్మాణ కార్మికులు ఉన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక మా కార్మికులందరినీ ఆదుకోవాలి. అని వారు విజ్ఞప్తి చేశారు. వారి వినతులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ధనదాహం కారణంగా రాష్ట్రంలోని 40లక్షలమంది భవననిర్మాణ కార్మికులు రోడ్డునపడ్డారు. కరోనా సమయంలో ప్రభుత్వం కనీస సాయం అందకపోవడంతో 70మంది కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నాలుగేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఇసుక ద్వారా రూ.10వేల కోట్లు దోచుకున్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం టిడిపి ప్రభుత్వం ఏర్పాటుచేసిన సంక్షేమ బోర్డు నుంచి రూ.2వేలకోట్లు దారిమళ్లించారు. టిడిపి మళ్లీ అధికారంలోకి రాగానే భవన కార్మికుల సంక్షేమ బోర్డును బలోపేతంచేసి, కార్మికులకు సాయం అందిస్తాం. భవన నిర్మాణరంగానికి గతవైభవం చేకూర్చి, కార్మికులకు చేతినిండా పనికల్పిస్తాం అని హామీ ఇచ్చారు.



# మునిసిపల్ కార్మికులకు ఇళ్ల స్థలాలు

## నారా లోకేష్ వెల్లడి

టిడిపి అధికారంలోకి రాగానే ఇళ్లస్థలాలు లేని మున్సిపల్ కార్మికులందరికీ ఇళ్లస్థలాలు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డు వద్ద సీఐటీయు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులను కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు వర్తింపజేయాలి. మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి. వారికి హెల్త్, రిస్క్ అలవెన్సులు వర్తింపజేయాలి. మున్సిపాలిటీల్లో పనిచేసే కార్మికులకు జీఓ-07 ప్రకారం స్కిల్డ్, సెమీ స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలి. ప్రతి కార్మికునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలి. అర్హులైన అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. నంద్యాల మున్సిపాలిటీ లో అన్యాయంగా తొలగించిన 44మంది కార్మికులకు హైకోర్టు తీర్పు ప్రకారం 18నెలల వేతనాలు చెల్లించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తులపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో ఏ ఒక్క ఉద్యోగి, కార్మికుడు ప్రశాంతంగా బతికే పరిస్థితులు లేవు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు నిబంధనలకు లోబడి న్యాయం చేస్తాం. పిఎఫ్, ఈఎస్ఐ, బీమా, హెల్త్ కార్డుల వంటి సౌకర్యాలను వర్తింపజేస్తాం. నంద్యాల మున్సిపాలిటీలో అక్రమంగా తొలగించిన 44మంది కార్మికులకు హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేస్తాం అని హామీ ఇచ్చారు.

# మౌలిక సదుపాయాలు కల్పిస్తాం: నారా లోకేష్ హామీ

టిడిపి అధికారంలోకి రాగానే అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఎల్ ఈడి వీధి దీపాలు, సిమెంటు రోడ్లు నిర్మిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా బుధవారం నంద్యాల ఎన్ జిఓ కాలనీ వాసులు యువనేత లోకేష్ ను కలిసి సమస్యలను విన్నవించారు. మా కాలనీలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి. ట్రాఫిక్ సమస్యలు పెరిగి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పరిష్కార చర్యలు తీసుకోవాలి. మా కాలనీలో తాగునీటి సమస్య అధికంగా ఉంది. సమస్యను పరిష్కరించాలి. కాలనీలో వీధిదీపాలు, పారిశుధ్య నిర్వహణ సరిగా లేదు. తగు చర్యలు తీసుకోవాలి. మీరు అధికారంలోకి వచ్చాక మా కాలనీ సమస్యలు పరిష్కరించాలి అని వారు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై నారా లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక కొత్త రోడ్ల మాట దేవుడెరుగు, ఉన్న రోడ్ల పాడైతే తట్ట మట్టిపోసే దిక్కులేదు. కనీసం బ్లీచింగ్ పౌడర్, వీధిదీపాలకు కూడా డబ్బుల్లేని దుస్థితికి మున్సిపాలిటీలను చేర్చారు. వాటర్ గ్రిడ్ ఏర్పాటుద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయి అందజేస్తాం. రోడ్లను విస్తరించి ట్రాఫిక్ సమస్యలను పరిష్కరిస్తాం అని హామీ ఇచ్చారు.



# ధైర్యం వుంటే ఎన్నికలు పెట్టు.. మేము సిద్ధం

(మొదటి పేజి తరువాయి)

సాయం అదిందాం. హుద్ హుద్ ముందు విశాఖ. హుద్ హుద్ తరువాత విశాఖ అని చర్చించేలా నగరాన్ని మార్చాం. జగన్ వచ్చి నాలుగేళ్లు దాటింది. ఎవరైనా ఆనందంగా ఉన్నారా. ఆస్తులకు రక్షణ ఉందా? అని ప్రశ్నించారు. జగన్ పాలన వల్ల అందరిలో అభద్రత. విశాఖ ప్రజలు నీతి,నిజాయితీకి మారుపేరు. ప్రశాంతమైన నగరం. అలాంటి విశాఖలో ఈ రోజు అరాచకాలు చేస్తున్నారు. నేను వచ్చింది. మన భవిష్యత్ కోసం మనం ఏం చేయాలో చెప్పడానికి వచ్చాను అని చెప్పారు. నాలుగేళ్ల జగన్ పాలనలో అన్నీ బాదుడే బాదుడు. నిత్యావసర వస్తువులు పెరగడానికి కేంద్రం కారణం అని తప్పుడు మాట చెపుతున్నారు.దేశంలో ఎక్కువ పెట్రోల్ ధరలు ఉంది మన రాష్ట్రంలో కాదా? నేను నాడు దీపం పథకం ఇచ్చాను. ఇప్పుడు ఆదీపం ఆర్పేసే ప్రభుత్వం ఈ ప్రభుత్వం. నాడు ఎప్పుడైనా కరెంట్ చార్జీలు పెంచామా? మరి ఇప్పుడే ఎందుకు కరెంట్ చార్జీలు పెరుగుతున్నాయి. ఆర్టీసీ రేట్లు, ఇంటిపన్నులు పెరిగాయి. మనం వీధి దీపాలు వేస్తే వాటికి రిపేర్లు వచ్చినా చేయలేని స్థితిలో ఈ ప్రభుత్వం ఉంది అని విమర్శించారు. విశాఖలో నాలుగేళ్లుగా ఒక్క ప్రాజెక్టు అయ్యిందా? ఒక్క కంపెనీ వచ్చిందా? ఒక్క ఉద్యోగం వచ్చిందా? ఇలా అయితే జనం ఎలా బతుకుతారు...అందుకే ఇదేం ఖర్మ అని కార్యక్రమం ప్రారంభించాను. రాష్ట్రానికి అన్నీ ఉన్నాయి. కానీ అల్లుడి నోట్లో శని అని ఆవేదన వ్యక్తం చేశారు. మన రాష్ట్రంలో ఉండే సీఎం సైకో నా కాదా?తమ్ముళ్లూ. విచిత్రంగా, వింత ఆలోచనలు ఉండే వ్యక్తిని సైకో అంటారు. మనందరం బాధపడితే సంతోష పడే వ్యక్తిని సైకో అంటారు. సొక్షాత్తూ సొంత పార్టీ ఎంపీనీ పోలీసులతో కొట్టించి, సీఎం వీడియో చూస్తాడు. దీన్ని ఏమనాలి అని ప్రశ్నించారు. మొన్న రాజమండ్రిలో ఆదిరెడ్డి అప్పారావు, శ్రీనివాస్ లను ఫిర్యాదు లేకపోయినా అరెస్టు చేశారు. వీళ్లే ఫిర్యాదు ఇస్తారు. వీళ్లే విచారణ చేస్తారు అన్నారు. వివేకా హత్య ఎవరు చేశారు? బాబాయిని చంపేసి. నాపై ఆరోపణ చేస్తాడు ఈ సైకో. బాబాయిని చంపి ఓట్లు తెచ్చుకునే వారిని సైకో అనక ఏమనాలి అని ప్రశ్నించారు. ఇక్కడ కోడికత్తి డ్రామా ఆడాడు. విశాఖ ఎయిర్ పోర్టులోనే డ్రామా ఆడాడు అని విమర్శించారు. నేను అమరావతిలో ఒక అద్దె ఇంట్లో ఉన్నాను. నాకు జగన్ లా ఊరూరికీ ప్యాలెస్ లు లేవు. జగన్ ను హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై సహా అనేక చోట్ల ప్యాలెస్ లు ఉన్నాయి. నేను ఉండే అద్దె ఇంటిని కూల్చాలని ఎంత ప్రయత్నం చేశారో చూశారు కదా? లేని రింగ్ రోడ్డుపై క్విడ్ ప్రోకో అని ఆరోపణలు చేసి ఆ ఇల్లు జప్తు చేస్తాను అంటున్నాడు. ఇది పైశాచిక ఆనందం కాదా? ఇతన్ని సైకో అనాలా వద్దా? అని ప్రశ్నించారు. ప్రజా వేదిక కూల్చడం ద్వారా విధ్వంసం ప్రారంభించాడు అని చంద్రబాబు చెప్పారు. నర్సీపట్నంలో దళిత డాక్టర్ కరోనా సమయంలో మాస్క్ అడిగాడు అని వేధించి



చంపారు. మాస్క్ అడిగారని సైకోకు కోపం వచ్చింది...అతన్ని ఉద్యోగం నుంచి తొలగించి. పోలీసులతో హింసించారు. డాక్టర్ ను వేధించి పొట్టన పెట్టుకున్నారు. అతను సైకో కాదా? నేను జనం మధ్యలో తిరుగుతున్నా కానీ జగన్ జనం మధ్యలోకి రాలేదు. పరదాలు కడతారు. చెట్లు నరికివేస్తారు. మామూలు నాయకులు ఇలా చేస్తారా? సైకోలే ఇలాంటి పనులు చేస్తారు అని చంద్రబాబు ధ్వజమెత్తారు. విశాఖ జిల్లా భీమిలిలో వివాదాస్పద స్థలాలు ఇచ్చి పేదలను రోడ్డు పడేశారు. వాళ్లు అప్పులు చేసి ఇళ్లు కట్టుకున్న తరువాత కోర్టు కేసు అని వాళ్లను అడ్డుకున్నారు. వాళ్లు అప్పుల పాలయ్యారు . నాలుగేళ్లు అయ్యింది ఏది మన రాజధాని అంటే చెప్పలేని పరిస్థితి. మీకు బాధగా లేదా? అని ప్రశ్నించారు. జగన్ విశాఖ ఆస్తులపై కన్నేశాడు. జగన్ విశాఖ వస్తే కంటీ నుండా నిద్రపోయే పరిస్థితి ఇక్కడ వారికి ఉండదు. నాడు విజయమ్మ ఇక్కడ పోటీ చేస్తే, పులివెందుల రాజకీయం వద్దు అని వైసిపినీ ఓడించారు. మంచి వ్యక్తులు ఉండే ప్రాంతం ఉత్తరాంధ్ర, మంచి చేస్తే ప్రాణాలు ఇస్తారు. కానీ చెడు చేస్తే దూరంగా ఉంటారు అని చెప్పారు. నేను అడుగుతున్నా ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పూర్తి అయ్యేది. టీడీపీ అధికారంలో ఉండి ఉండే ఆ ప్రాజెక్టు పూర్తి అయ్యేదని చంద్రబాబు చెప్పారు. ఇక్కడ పంచగ్రామాల సమస్య ఉంది. సమస్య పరిష్కారానికి జీవో నెంబర్ 229 ఇచ్చాను. కానీ వైసీపీ వాళ్లు కోర్టుకు వెళ్లి అడ్డుపడ్డారు. మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ సమస్య పరిష్కరిద్దాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. మనం ఎప్పుడో శంకుస్థాపన చేసిన భోగాపురం విమానాశ్ర యాన్ని మళ్లీ శంకుస్థాపన చేశాడు. ఈ సీఎంను కు సిగ్గు ఉందా? అని చంద్రబాబు ప్రశ్నించారు. నాడు భోగాపురం ఎయిర్ పోర్టును వ్యతిరేకించిన జగన్ ఇప్పుడు మళ్లీ దానికి శంకుస్థాపన చేశాడు.విశాఖ నుంచి లూలూ అనే సంస్థ తన పెట్టుబడులు వెనక్కి తీసుకుని పోయిందన్నారు. ఈ రోజు సుప్రీం కోర్టుకు అమరావతి భూముల విషయం వెళ్లింది. నాడు అమరావతిలో పేదలకు ఇళ్లు కట్టాలి అని 5 శాతం రిజర్వ్ చేశాను. ఈ సైకో ముఖ్యమంత్రి ఒకే ప్రాంతంలో వెయ్యి ఎకరాల్లో ఒక సెంటు భూమి ఇస్తాడట. ఆ సెంటు ఎందుకు పనికి వస్తుంది. చనిపోయిన వారిని పూడ్చడానికి పనికి వస్తుంది అని విమర్శించారు. ఒక్క విశాఖలోనే నాడు 60 వేలమందికి పట్టాలు ఇచ్చి రెగ్యులరైజ్ చేశాం. అదీ తెలుగు దేశం పేదల పట్ల ఉండే ప్రేమ, మమకారం అని చెప్పారు. దేశంలో అందరు ముఖ్యమంత్రుల కంటే ధనికుడు ఎవరు? ఈ జగన్ రెడ్డి కాదా? ధనిక ముఖ్యమంత్రికి నిరుపేదల కుమధ్య జరిగే పోరాటం. మనల్ని అందరినీ నిరుపేదలుగా చేసిన జగన్ తో మన పోరాటం అని వెల్లడించారు. ఇసుక ఇవ్వకుండా 40 లక్షల మంది జీవితాన్ని నాశనం చేసిన ముఖ్యమంత్రి, ఇప్పుడు రాష్ట్రంలో కొత్త కొత్త మద్యం బ్రాండ్లు వచ్చాయి. జె బ్రాండ్లు వచ్చాయి. ఎక్కడా ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు తీసుకోరు. 60 రూపాయల మద్యం బాటిల్ ఇప్పుడు రూ. 200 అయ్యింది. జగన్ మద్యంతో పేద ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నాడు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటికి 5 ఇళ్లు కట్టి సిగ్గు లేకుండా పేదవాళ్ల ప్రతినిధి అంటున్నాడు అని విమర్శించారు. అమరావతిలో పేదల పేరుతో ఇస్తున్న భూములపై మా ఫైనల్ తీర్పు ఉంటుందని సుప్రీం కోర్టు చెప్పింది. ఇచ్చే భూమిపై హక్కు ఉంటుందో లేదో చెప్పకుండా పేదలకు భూములుఇస్తారా అని ప్రశ్నించారు. అన్న క్యాంటీన్ పోయింది. చంద్రన్న బీమా లేదు. రంజాన్ తోఫా లేదు. ఎస్ సి, బిసిలకు ఒక్క పైసా డబ్బు రాలేదు. మళ్లీ పేదల మనిషి అంటాడు. వచ్చేది మామూలు ఎన్నిక కాదు. వచ్చేది కురుక్షేత్రం. కురుక్షేత్రంలో గెలిచి గౌరవ సభలో అడుగుపెడతాను.కౌరవ వధ చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని చంద్రబాబు వెల్లడించారు. మొన్న జరిగిన పట్టభద్రుల ఎన్నికల్లో టీడీపీని గెలిపించారు. వైసీపీ డబ్బులు, బెదిరింపులు సహా ఏ ప్రయత్నాలు వైసీపీకి ఫలితాన్ని ఇవ్వలేదు. కుప్పం గెలవడం కాదు. ఈ సారి జగన్ పులివెందుల సంగతి చూసుకోవాలి. వైసీపీ కి 175 సీట్లు రావడం కాదు. గుండుసున్నా ఖాయం అని చంద్రబాబు చెప్పారు. మొన్నటి వరకు కార్పొరేటర్ గా గెలిచి ఇక్కడ ఉన్న నేత పవన్ కళ్యాన్ ను తిడతాడు. నన్ను తిడతాడు. పెట్టుబడులు ఏవి అంటే కోడిగుడ్డు అంటాడు ఆ మంత్రి అని విమర్శించారు. పోలీసులు న్యూట్రల్ గా ఉంటే వైసీపీ పని అయిపోయినట్లే. పోలీసులు నాడు సమర్థంగా పని చేశారు. కానీ సైకో ఒత్తిడి వల్ల అప్పుడప్పుడు తేడా చేస్తున్నారు. ఏమీ కాదు పోలీసులు. మీ జీతాలు పెంచేది నేనే. మీ తరుపున పోరాడేదీ నేనే. పోలీసులను తప్పులు చేయవద్దు అని కోరుతున్నా. జగన్ ను నమ్మితే మిమ్మల్ని జైలుకు తీసుకువెళతాడు అని హెచ్చరించారు. ఒక కన్ను రెండో కన్ను ను పొడుస్తుందా అన్నాడు. ఇప్పుడు ఏమయ్యింది. ఒక బాబాయిని చంపాడు. ఇంకో బాబాయిని జైలుకు పంపాడు. నాడు హత్య రోజు ఉదయం 4.30 గంటలకు మీటింగ్ పెట్టాడు. గుండెపోటు అని నాడే మీటింగ్ లో చెప్పాడు అని ఆరోపించారు. ఈ సైకోను అడుగుతున్నా. పేదల రక్తం తాగితే ఏమవుతాడో జగన్ అదే అవుతాడు అని చంద్రబాబు విమర్శించారు.

# మహానాడు కార్యక్రమంలో మీడియా కో-ఆర్డినేషన్‌పై సమీక్ష

మహానాడు మీడియా కమిటీ సమావేశం ఈ రోజు తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాజమండ్రిలో ఈనెల 27,28 తేదీల్లో జరిగే మహానాడు కార్యక్రమంలో మీడియా కో-ఆర్డినేషన్ సంబంధించి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. మహానాడు జరుగుతున్నంతసేపు సమావేశానికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు, ఇతర సమాచారం రీయల్ టైమ్‌లో మీడియాకు చేర్చేలా ఏర్పాట్లపై, అందుబాటులో ఉన్న టెక్నాలజీతో మహానాడుకు వచ్చిన ప్రతినిధులు, కార్యకర్తలకే కాకుండా గ్రామాల్లో ఉండే ప్రతి కార్యకర్తకు మహానాడు కార్యక్రమ విశేషాలు చేరేలా ప్రణాళికపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు ద్వారంపూడి జగదీష్, టీడీపీ జాతీయ అధికార ప్రతినిధులు కొమ్మారెడ్డి పట్టాభిరామ్, తిరునగరి జ్యోత్స్న, రాష్ట్ర అధికార ప్రతినిధులు ఆనం వెంకటరమణారెడ్డి, సయ్యద్ రఫీ, టీ.టీడీపీ అధికార ప్రతినిధి నెల్లూరు దుర్గాప్రసాద్, రాష్ట్ర



కార్యనిర్వహక కార్యదర్శి బొద్దులూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, మీడియా జోనల్ కోఆర్డినేటర్లు బేతరాజు శ్రీధర్ వర్మ, బోళ్ల సతీష్ బాబు, తదితరలు పాల్గొన్నారు

# జగన్ పాలనలో కంపెనీలు అన్నీ బై బై

(మొదటి పేజీ తరువాయి)

జగన్ కట్టింగ్ మాస్టర్ అని విమర్శించారు. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటీన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్. 100 సంక్షేమ కార్యక్రమాలు రద్దు చేసిన మొదటి సీఎం ఈ క్విడ్ ప్రో కో జగన్ అని వివరించారు. క్విడ్ ప్రో కో జగన్ యువత ఎప్పటికీ పేదరికంలో ఉండాలని కోరుకుంటున్నాడన్నారు. క్విడ్ ప్రో కో జగన్ మహిళల పసుపు, కుంకుమ చెరిపేస్తున్నాడు అని ఆరోపించారు. సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఎం అయ్యింది? సొంత జే బ్రాండ్లు అమ్ముకొని వేల కోట్లు సంపాదిస్తున్నాడు. 45 ఏళ్లకే బీసీ, ఎస్సి, ఎస్టీ మహిళలకు పెన్షన్ అన్నాడు. పెన్షన్ దేవుడెరుగు పాపం మహిళలు దాచుకున్న అభయహస్తం డబ్బులు 2500 కోట్లు కొట్టేసాడు. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి అమ్మ ఒడి ఇస్తా అని మోసం చేసాడు అని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక పన్నుల భారం తగ్గిస్తాం. నిత్యావసర సరుకుల ధరలు తగ్గిస్తాం అని లోకేష్ చెప్పారు. కల్తీ విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులతో క్విడ్ ప్రో కో జగన్ రైతులు లేని రాజ్యం తెస్తున్నాడు. క్విడ్ ప్రోకో జగన్ పరిపాలనలో పురుగుల మందులు పనిచేయవు. జగన్ బ్రాండ్లు ప్రెసిడెంట్ మెడల్, గోల్డ్ మెడల్, ఆంధ్రా గోల్డ్ కొడితే మాత్రం పురుగులు చస్తాయి. రైతుల్ని ఆదుకోకపోగా ఇప్పుడు మీటర్లు పెడుతున్నాడు. రాయలసీమలో 1000 అడుగుల వరకూ బోర్లు వేస్తే కానీ నీళ్లు రావు. మరి కరెంట్ బిల్లు ఎంత వస్తుందో ఆలోచించండి. మీటర్లు రాయలసీమ రైతులకు ఉరితాళ్లు అని లోకేష్ హెచ్చరించారు. క్విడ్ ప్రోకో జగన్ ఉద్యోగస్తులను కూడా వేధించాడు. వారంలో సీపీఎస్ రద్దు చేస్తా అని 200 వారాలు దాటినా సీపీఎస్ రద్దు చెయ్యలేదు. పోలీసులకు 4 సరెండర్స్, 8 టిఎ, డీఏలు పెండింగ్ పెట్టాడు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదు. పోలీసులు దాచుకున్న జిపిఎఫ్ డబ్బు సైతం కొట్టేసాడు. ఆఖరికి పెన్షనర్లకు పెన్షన్ ఇవ్వలేని చెత్త ప్రభుత్వం ఇది అని లోకేష్ ధ్వజమెత్తారు.



### మైనారిటీలను మోసం చేశారు

మైనారిటీలను మోసం చేసిన పాపం క్విడ్ ప్రోకో జగన్ ఊరికే వదలదు అని లోకేష్ హెచ్చరించారు. దుల్హాన్, రంజాన్ తోఫా వంటి పథకాలు రద్దు చేశాడు.
మసీదు, ఈద్గా, ఖబర్ స్తాన్ ల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కేటాయించలేదు. ఆత్మహత్య చేసుకోవడం మైనార్టీలు మహా పాపంగా భావిస్తారు. నంద్యాల లో మైనార్టీల పై జరుగుతున్న దాడులు, వేధింపు ల గురించి తెలుసుకున్న తరువాత నాకు కన్నీరు ఆగలేదు. ఊసరవెల్లి జగన్ సీఎం అయ్యాక నంద్యాలలో అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. కేవలం వైసీపీ నాయకుల వేధింపుల వల్లే వాళ్లు ఆత్మహత్య చేసుకున్నారు. ఇప్పటి వరకూ దోషులకు శిక్షపడలేదు. నంద్యాలలో ఆర్టీఓ అధికారుల వేధింపులు తట్టుకోలేక కరిముల్లా ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.ముగ్గురు పిల్లలతో కరిముల్లా భార్య పడుతున్న బాధలు జగన్ కి కనపడవు. ఇప్పటి వరకూ దోషులకు శిక్ష పడలేదు. నంద్యాల మున్సిపల్ సమావేశాలు జరుగుతున్న సమయంలో సమస్యల గురించి మాట్లాడిన ముస్లిం కౌన్సిలర్లను ఎమ్మెల్యే భార్య గొర్రెల్లా అరవొద్దు అంటూ అవమానించారు. ఇబ్రహీం అనే ముస్లిం నేతను నరసరావుపేటలో దారుణంగా నరికి చంపేశారు. పలమనేరులో మిస్బా అనే పదో తరగతి చెల్లిని వైసీపీ నాయకుడు సునీల్ టీసీ ఇప్పించి, బలవంతంగా వేధించడంతో, చదువుకు దూరం చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. కర్నూలులో హాజీరాని అత్యాచారం చేసి చంపేశారు. ఆమె తల్లి బేగంబీకి కనీసం పోస్టుమార్టం రిపోర్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం వేధించింది. ఇప్పటికీ ఆ తల్లికి న్యాయం జరగలేదు. ఈ కుటుంబాలకు న్యాయం చెయ్యాలి అని పోరాటం చేసింది టీడీపీ అని వివరించారు. టీడీపీ హయాంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. హజ్ యాత్రకు సహాయం చేసాం. ఆనాడు బీజేపీ తో పొత్తు ఉన్నా మైనార్టీల పై ఒక్క దాడి జరగలేదు. ఒక్క సంక్షేమ కార్యక్రమం ఆపలేదు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో అమలు చేసిని అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీల సంక్షేమం కోసం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు.

### జగన్ దళిత ద్రోహి

క్విడ్ ప్రో కో జగన్ దళిత ద్రోహి అని లోకేష్ ధ్వజమెత్తారు. డాక్టర్ సుధాకర్ దగ్గర మొదలైంది. ఇప్పుడు డాక్టర్ అచ్చెన్న వరకూ వచ్చింది. ఇసుక అక్రమాలను ప్రశ్నించినందుకు వరప్రసాద్ కి గుండు కొట్టించారు. మాస్క్ పెట్టుకోలేదని కిరణ్ ని కొట్టి చంపారు. జగన్ లిక్కర్ స్కామ్ పై పోరాడినందుకు ఓం ప్రతాప్ కి చంపేసారు. పెద్దిరెడ్డి అవినీతి పై పోరాడినందుకు జడ్జ్ రామకృష్ణ ని హింసించారు. ఒక్క కేసులో అయినా దళితుల పై దాడి చేసిన వారికీ శిక్ష పడిందా? సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని చంపేసిన ఎమ్మెల్సీ అనంతబాబు కి సన్మానం చేసి ఊరేగించారు. వైసిపి పాలనలో దళితులను చంపడానికి జగన్ స్పెషల్ లైసెన్స్ ఇచ్చారు. దళితులకు ఇవ్వాల్సిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేసాడు జగన్. టిడిపి గెలిచిన వెంటనే దళితుల 27 సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభిస్తాం అని లోకేష్ హామీ ఇచ్చారు. బీసీలకు బ్యాక్ బోన్ విరిచాడు క్విడ్ ప్రో కో జగన్ అని లోకేష్ విమర్శించారు. పేరుకే బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసారు. నిధులు కేటాయించలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్ కట్ చేసి 16,500 మందిని పదవులకు దూరం చేసాడు. బీసీలను అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 వేల అక్రమ కేసులు బీసీల పై పెట్టాడు. అందుకే బీసీల భద్రత కోసం ప్రత్యేక బీసీ రక్షణ చట్టం తీసుకొస్తాం. బీసీలకు శాశ్వత కుల ధృవ పత్రాలు అందిస్తాం. బీసీలమని ఆరు నెలలకోసారి కుల ధృవపత్రాలు తీసుకోవాల్సిన దుస్థితి లేకుండా చేస్తాం. మొబైల్ లో ఒక్క బటన్ నొక్కగానే ఇంటికి బిసి కుల ధృవ పత్రాలు వచ్చే ఎర్పాటు చేస్తాం. అవి శాశ్వత కుల ధృవ పత్రాలు గా ఉపయోగపడేలా చట్టం లో మార్పులు తీసుకొస్తాం. దామాషా ప్రకారం బీసీ ఉపకులాలకు నిధులు, రుణాలు ఇస్తాం అని లోకేష్ వివరిందారు. రెడ్డి సోదరులు కూడా ఆలోచించండి. మీరు కోట్లు ఖర్చు చేసి జగన్ ని గెలిపించుకున్నారు. మీకు ఇప్పుడు వైసిపి లో కనీస గౌరవం దక్కుతుందా అని లోకేష్ ప్రశ్నించారు. ఒక్క టిడిపి లోనే అందరికి గౌరవం దక్కుతుందన్నారు.

### రాయలసీమకు పట్టిన క్యాన్సర్ గడ్డ

క్విడ్ ప్రోకో జగన్ నేను రాయలసీమ బిడ్డని అంటాడు కానీ ఆయన రాయలసీమ కు పట్టిన క్యాన్సర్ గడ్డ అని లోకేష్ ధ్వజమెత్తారు. అప్పర్ తుంగభద్ర కోసం కేంద్రం 5300 కోట్లు కేటాయించింది. ఆ ప్రాజెక్టు పూర్తి అయితే రాయలసీమ ఎడారిగా మారిపోతుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం ఎత్తిపోయింది. ఎన్జిటిలో స్టే ఉంటే కనీసం లాయర్ ని పెట్టే దిక్కులేదు. బాబాయ్ హత్య కేసు నిందితులను కాపాడటానికి పెద్ద లాయర్లను పెట్టాడు. టిడిపి ప్రభుత్వం రాయలసీమ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేసింది 11 వేల కోట్లు. జగన్ 4 ఏళ్లలో ఖర్చు చేసింది 2,700 కోట్లు మాత్రమే. రాయలసీమ రైతులకు టిడిపి హయాంలో ఇచ్చిన డ్రిప్ ఇరిగేషన్ రద్దు చేసాడు జగన్ రెడ్డి. ఎస్సి,ఎస్టీలకు 100 శాతం సబ్సిడీ. మిగిలిన వారికి 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చాం. అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు మరమత్తు కూడా మర్చిపోయాడు. ప్రాజెక్టు మొత్తం కొట్టుకుపోయి 61 మంది చనిపోయారు. రిలయన్స్, అమరరాజా, జాకీ వెళ్లిపోవడం వలన రాయలసీమ యువత ఉద్యోగ అవకాశాలు కోల్పోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు.

### నందీశ్వరుడు తపస్సు చేసిన నేల నంద్యాల

నవనందులు కొలువైన పుణ్య భూమి నంద్యాల. ఇక్కడికి సమీపంలోనే మహానంది క్షేత్రం ఉంది. బ్రిటిష వారికి వ్యతిరేకంగా పోరాడిన మొట్టమొదటి సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. కరువుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నప్పుడు అందరికి అన్నం పెట్టిన దానకర్ణుడు బుడ్డా. వెంగళరెడ్డి తెలుగువారికి ప్రధాని పదవి దక్కుతుందని నాడు పివి. నరసింహారావు నంద్యాల నుండి పోటీ చేసినప్పుడు అభ్యర్థిని పెట్టకుండా భారీ మెజారిటీతో గెలవడానికి సహకరించింది టిడిపి అని లోకేష్ పేర్కొన్నారు. శోభానాగి రెడ్డిని నంద్యాల అభివృద్ధిలో చూసుకోవాలి అని కలకన్నారు భూమా నాగిరెడ్డి. భూమా నాగిరెడ్డి 10 వేల ఇళ్లు, రోడ్డు విస్తరణ చేస్తానని చెబితే అందరూ నవ్వారు. చనిపోయే ముందు చంద్రబాబుని కలిసి నంద్యాల అభివృద్ధి గురించి అడిగారు. భూమా నాగిరెడ్డికి ఇచ్చిన మాట ప్రకారం నంద్యాలని అభివృద్ధి చేసారు చంద్రబాబు అని లోకేష్ వివరించారు. ఎంతో గొప్ప చరిత్ర ఉన్న నంద్యాలలో పాదయాత్ర చెయ్యడం తన అదృష్టమన్నారు. ఒక్క అడుగు. ఒక్క అడుగుతో జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఒక్క అడుగుతో నా ప్రయాణం మొదలైంది. యువగళం మహా ఉద్యమం గా మారింది. 100 రోజులు పూర్తయిన సందర్భంగా 10 లక్షల మంది యువగళం పాదయాత్రలో భాగస్వామ్యం అయ్యారు అని వివరించారు. జగన్ బెదిరిస్తే భయపడే బచ్చాలు ఎవరూ లేరు. థిస్ ఈజ్ యూత్ పవర్. అడ్డుకుంటాం అంటూ ఎవడైనా వస్తే దండయాత్రే. జగన్ మాతో పెట్టుకుంటే మటాష్ అయిపోతావ్ జాగ్రత్త అని హెచ్చరించారు.

VII

# జగన్ పాలనలో కంపెనీలు అన్నీ బై బై

( VI వ పేజి తరువాయి)

జగన్ ఈ మధ్య జబర్దస్త్ కామిడీ చేస్తున్నాడు. జగన్ పేదవాడు అంట, జగన్ ఒంటరి వాడు అంట. లక్ష కోట్ల ప్రజా ధనం కొట్టేసినవాడు పేదవాడా? లక్ష రూపాయల చెప్పులు వేసుకునే జగన్ పేదవాడా? వెయ్యి రూపాయల నీళ్ల బాటిల్ తాగే వాడు పేదవాడా? బెంగుళూరు యలహంక లో ప్యాలస్, హైదరాబాద్ లో ప్యాలస్, తాడేపల్లిలో ప్యాలస్, ఇడుపులపాయలో ప్యాలస్, విశాఖ లో ప్యాలస్ కడుతున్నాడు. ఇన్ని ప్యాలస్ లు ఉన్నవాడు పేదవాడా? అని ప్రశ్నించారు. సిమెంట్ కంపెనీలు, పవర్ ప్లాంట్లు, సొంత పేపర్, ఛానల్ ఉన్నవాడు పేదవాడు ఎలా అవుతాడు? జగన్ దేశంలోనే ధనిక సీఎం, రాష్ట్రం మాత్రం అప్పుల్లో నంబర్1. ఒంటరి అన్న మాట నిజమే ఎందుకో తెలుసా? జగన్ క్రిమినల్ మైండ్ గురించి తెలుసుకున్న తల్లి, చెల్లి దూరం అయ్యారు. అందుకే జగన్ ఒంటరి అయ్యాడు అని చెప్పారు.

### జగన్ .. జంగిల్ రాజ్

చంద్రబాబుది రామ రాజ్యం. జగన్ ది జంగిల్ రాజ్ అని లోకేష్ విమర్శించారు. చంద్రబాబువి అంబేద్కర్ చట్టాలు. జగన్ వి బ్రిటిష్ చట్టాలు.

బ్రిటీషు చట్టం వాడి నన్ను అడ్డుకోవడానికి ఏ1, జిఓ.1 తీసుకొచ్చాడు. నేను ఆనాడే చెప్పా ఏ1 నువ్వు తెచ్చిన జిఓ.1 మడిచి ఎక్కడ పెట్టుకుంటావో పెట్టుకో అని. జిఓ.1 ని కోర్టు చించి చెత్త బుట్టలో వేసింది. జిఓ.1 పోవడంతో ఏ1 కి పిచ్చెక్కింది. మళ్లీ బ్రిటీషు చట్టాలను పట్టుకొని బయలుదేరాడు అని విమర్శించారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డులో అవినీతి జరిగింది అంటూ కన్నింగ్ ఐడియాతో ముందుకు వచ్చాడు. ఇన్నర్ రింగ్ రోడ్డు పనులే మొదలు కాలేదు. క్విడ్ ప్రో కో ఎక్కడుంది జగన్? సిఐడీ కాస్తా జేకేడిగా మారిపోయింది. క్రైమ్ ఇన్వెస్టిగేషన్ డిపార్ట్మెంట్ కాస్తా జగన్ కక్ష సాధింపు డిపార్ట్మెంట్ గా మారింది అని ఆరోపించారు. నాలుగేళ్లలో మా బాబు గారి గెడ్డం మీద మెరిసిన వెంట్రుక కూడా జగన్ పీకలేకపోయాడు. నా పాదయాత్రలో నాలుగు స్టూళ్లు లాక్కున్నారు.

ఇప్పుడు క్విడ్ ప్రో కో అంటూ మేము అద్దెకు ఉంటున్న ఇంటిని జప్తు చేసే దుస్థితికి దిగజారిపోయాడు. క్విడ్ ప్రో కో, సూట్ కేసు కంపెనీలు, హవాలా కి పుట్టినిల్లు జగన్. సీబిఐ,ఈడీ,ఫెమా దేశంలో ఉన్న అన్ని దర్యాప్తు సంస్థలు వెతుకుతున్న దొంగవి నువ్వు జగన్. 31 కేసుల్లో ఏ1 గా ఉన్న జగన్ క్విడ్ ప్రోకో గురించి మాట్లాడటం కామిడీ గా ఉంది. జగన్ ఏ పని చేసినా అందులో క్విడ్ ప్రోకో ఉంటుంది అందుకే ఆయనకు క్విడ్ ప్రో కో అని పేరు పెట్టాను అని లోకేష్ పేర్కొన్నారు. బాబాయ్ మర్డర్ కేసులో కూడా క్విడ్ ప్రో కో ఉంది అని లోకేష్ ఆరోపించారు. చేతికి మట్టి అంటకుండా బాబాయ్ ని లేపేస్తే అవినాష్ ని ఎంపీ చెయ్యొచ్చు అని ప్లాన్ చేసాడు క్విడ్ ప్రో కో జగన్. బాబాయ్ ని ఒప్పించి తప్పిస్తే అవినాష్ ఎంపీ అవుతాడు. బాబాయ్ ని లేపేస్తే అబ్బాయిలు నిందితులు అవుతాడు. ఇంత చిన్న లాజిక్ మిస్ అయ్యి జగన్ క్విడ్ ప్రో కో ప్లాన్ రివర్స్ అయ్యింది. ఇప్పుడు సీబిఐ పేరు చెబితే అబ్బాయిలు గజగజా వణుకుతున్నారు.

బాబాయ్ మర్డర్ కేసులో అబ్బాయిలు చెప్పిన కథల్ని ఖతం చేసింది సీబిఐ. అవినాష్ రెడ్డి కథ ముగిసింది. త్వరలో జగన్ దంపతులు కూడా జైలు బాట పట్టడం ఖాయం. చంచల్ గూడా జైలులో ఉన్న ఖైదీలు అంతా రావాలి క్విడ్ ప్రోకో జగన్. కావాలి క్విడ్ ప్రో కో జగన్ అంటున్నారని విమర్శించారు. క్విడ్ ప్రో కో జగన్ వి అన్ని కన్నింగ్ ఆలోచనలే. ఆయన ఫిట్టింగ్ అండ్ కట్టింగ్ మాస్టర్ అని వియంల్శించారు. ఆయనికి రెండు బటన్లు ఉంటాయి. బల్ల పైన బటన్ నొక్కితే 10 రూపాయలు మీ అకౌంట్ లో పడతాయి. బల్ల కింద బటన్ నొక్కితే మీ అకౌంట్ నుండి 100 రూపాయలు పోతాయి.

కట్టింగ్ మాస్టర్ ఎలాగో మీకు చెబుతా. విద్యుత్ ఛార్జీలు 8 సార్లు బాదుడే బాదుడు, ఆర్టీసీ బస్ ఛార్జీలు 3 సార్లు బాదుడే బాదుడు, ఇంటి పన్ను బాదుడే బాదుడు, చెత్త పన్ను బాదుడే బాదుడు. పెట్రోల్, డీజిల్ ధరలు బాదుడే బాదుడు, నిత్యావసర సరుకుల ధరలు బాదుడే బాదుడు. మీకు ఇంకో ప్రమాదం కూడా ఉంది త్వరలోనే వాలంటీర్ వాసు మీ ఇంటికి వస్తాడు. మీరు పీల్చే గాలిపై కూడా



పన్నేస్తాడు. క్విడ్ ప్రో కో జగన్ కి దమ్ముంటే ఇంటికి స్టిక్కర్ కాదు కరెంట్ బిల్లుకి, బస్సు టికెట్ మీద, పెట్రోల్, డీజిల్ బిల్లు మీద, చెత్త పన్ను మీద, ఇంటి పన్ను మీదా స్టిక్కర్ వెయ్యాలి అని సవాల్ చేశారు. క్విడ్ ప్రోకో జగన్ జగన్ కట్టింగ్ మాస్టర్. అది ఎలాగో చెబుతాను. అన్న క్యాంటిన్ కట్, పండుగ కానుక కట్, పెళ్లి కానుక కట్, చంద్రన్న భీమా కట్, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కట్, ఫీజు రీయింబర్స్మెంట్ కట్, 6 లక్షల పెన్షన్లు కట్, డ్రిప్ ఇరిగేషన్ కట్ అని లోకేష్ వివరించారు.

### అసమర్ధ ఎమెల్యే శిల్పా రవి

నంద్యాలను టీడిపి ఎంతో అభివృద్ది చేసింది. అయినా మీరు టీడిపి ని 2019 ఎన్నికల్లో మీరు ఓడించారు. భారీ మెజారిటీ తో శిల్పా రవి గారిని గెలిపించారు అని లోకేష్ చెప్పారు. టీడిపి చేసిన అభివృద్ధిలో కనీసం 10 శాతం కూడా చెయ్యలేని అసమర్ధ ఎమ్మెల్యే శిల్పా రవి. మీ ఎమ్మెల్యేకి నేను పేరు పెట్టడం లేదు. ఆయనకి వైసిపి కార్యకర్తలే ముద్దుగా సండే ఎమ్మెల్యే అని పేరు పెట్టుకున్నారు. మొన్న జరిగిన గ్రాడ్యూయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక వైసిపి కార్యకర్త మాకు ఈ సండే ఎమ్మెల్యే వద్దు అని స్లిప్ రాసి బ్యాలెట్ బాక్సులో వేసారు అంటే ఎలాంటి పరిస్థితి ఉందో అర్ధం చేసుకోవచ్చు అన్నారు. సండే ఎమ్మెల్యే పాలనలో నంద్యాల నేరాలకు అడ్డాగా మారిపోయింది. నడిరోడ్డు మీద 15 హత్యలు జరిగాయి. కానిస్టేబుల్ సురేంద్రను ఎంత కిరాతకంగా చంపారో చూసాం. సురేంద్ర ను చంపిన వారిని శిక్షించాలి అని కుటుంబం నన్ను కలిసి కోరారు. వారికి హామీ ఇస్తున్నా. సురేంద్రను చంపిన వారిని శిక్షించే బాధ్యత నాది అని లోకేష్ హామీ ఇచ్చారు. నంద్యాల జిల్లా ఏర్పడిన తరువాత చాబోలు, అయ్యలూరు, కొండాపురం, సాంబవరం గ్రామాల్లో 3,500 ఎకరాలను ఇండస్ట్రియల్ జోన్ గా ప్రకటించారు. రైతుల భూములు ఇండస్ట్రియల్ జోన్ లో ఉన్నాయి, సండే ఎమ్మెల్యే కుటుంబం భూములు మాత్రం గ్రీన్ జోన్ లో ఉంటాయి. అక్కడ మార్కెట్ ధర ఎక్కువ ఉంది ఇండస్ట్రియల్ జోన్ కారణంగా నష్టపోతున్నాం అని రైతులు ఆందోళన చేస్తున్నారు. అంతే కాదు ఎదో కంపెనీ పేరుతో ఆ భూములు తక్కువ ధరకే ప్రభుత్వం నుండి సండే ఎమ్మెల్యే కొట్టేయడానికి స్కెచ్ చేసారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. టీడిపి రైతులకు అండగా ఉంటుంది మీరు నష్టపోకుండా చూసే బాధ్యత మాది అని చెప్పారు. ఎంపీ బ్రహ్మానందరెడ్డి భూములు, సండే ఎమ్మెల్యే వెంచర్ పక్కనే నంద్యాల-జమ్మలమడుగు నేషనల్ హైవే రోడ్డు-167 వెళ్లేలా అలైన్మెంట్ అష్ట వంకర్లు తిప్పారు. రైతులకు నష్టం జరిగేలా మూడు సార్లు అలైన్మెంట్ మార్చారు. రైతుల పోరాటానికి టీడిపి అండగా ఉంటుంది. టీడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేస్తామని వెల్లడించారు. సండే ఎమ్మెల్యే, ఆయన అనుచరులు కలిసి భూకబ్జాలు, సెటిల్మెంట్లకు నంద్యాలను అడ్డాగా మార్చేసారు. సండే ఎమ్మెల్యే అనుచరులు రేషన్ బియ్యాన్ని కూడా వదలడం లేదు. అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్నారు. నంద్యాల మండలం రాయమలుపురం గ్రామంలో సండే ఎమ్మెల్యే అనుచరుడు శ్రీను శ్మశానాన్ని కబ్జా చేసాడు. నంద్యాల స్టేట్ బ్యాంక్ కాలనిలో ఒక రిటైర్డ్ ఎమ్మార్వోకి చెందిన 22 సెంట్ల భూమిని కబ్జా చేసారు సండే ఎమ్మెల్యే అనుచరులు. ఆంధ్రప్రగతి బ్యాంకులో పనిచేసే మ్యానేజర్ కి ఎన్జీఓ కాలనీలో ఉన్న 20 సెంట్ల భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేసారు సండే ఎమ్మెల్యే అనుచరులు. నంద్యాల టౌన్ బొగ్గులైన్ లో 40 ఏళ్లుగా ఉంటున్న పేదల ఇళ్లు తొలగించి ఎంపీ బ్రహ్మానంద రెడ్డి ఆసుపత్రికి వెళ్లే రోడ్డు విస్తరించాలి అని చూస్తున్నారు. టీడిపి పేదలకు అండగా ఉంటుంది అని లోకేష్ హామీ ఇచ్చారు. కుందూ నదిని దోచేస్తున్నారు సండే ఎమ్మెల్యే అని ఆరోపించారు. ఒక్కో కిలోమీటర్ ఒక్కో అనుచరుడుకి కేటాయించి మట్టి దోచేస్తున్నారు. పాదయాత్రలో భాగంగా జగన్ నంద్యాల వచ్చినప్పుడు అగ్రిగోల్డ్, కేశవ రెడ్డి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చాడు. ఆ హామీ గాల్లో కలిసిపోయింది. బాధితులకు న్యాయం చేసే బాధ్యత టీడిపి తీసుకుంటుంది అని చెప్పారు. పేదలందరికీ ఇళ్లు కట్టిస్తా అన్నాడు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, రోడ్లు వేస్తానని హామీ ఇచ్చాడు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. టీడిపి హయాంలో నంద్యాల కు స్వర్ణయుగం. రూ.1500 కోట్లతో అభివృద్ధి చేసాం. పేదవాళ్లకు ఇళ్లు, రోడ్ల విస్తరణ, సాగు, తాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేసింది టిడిపి. టిడిపి హయాంలో 10వేల టిడ్కో ఇళ్లు నిర్మిస్తే వాటిని ప్రజలకు ఇవ్వలేని దద్దమ్మ సండే ఎమ్మెల్యే ఇక్కడ ఉన్నాడు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే మౌలిక వసతులు కల్పించి ఇళ్లు కేటాయిస్తాం. రోడ్లు విస్తరణ, ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే నంద్యాల టౌన్ లో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తాం. నంద్యాల ను మోడల్ టౌన్ గా అభివృద్ధి చేస్తాం అని వివరించారు. నంద్యాల టౌన్ ప్రజల తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి వెలుగోడు జలాశయం నుంచి తాగునీటి సరఫరా కోసం పైపులైను పనులు మొదలు పెట్టాం. 80 శాతం పనులు పూర్తి చేసాం. మిగిలిన 20 శాతం పనులు పూర్తిచేయలేక వైసిపి ప్రభుత్వం చేతులెత్తేసింది. టిడిపి గెలిచిన వెంటనే ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందిస్తాం. నంద్యాల జిల్లా ప్రభుత్వం ఆస్పత్రిలో వైద్యులు, మందుల కొరత ఉంది. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని చికిత్సలు అందేలా ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పిస్తాం. నంద్యాల నుంచి భీమవరం వెళ్లాలంటే మద్దిలేరు వాగు దాటాలి. టీడీపీ ప్రభుత్వంలో వంతెన నిర్మాణం కోసం టెండర్లు కూడా పిలిచాం. సండే ఎమ్మెల్యే కమిషన్ కక్కుర్తితో పనులు ఆపేసారు. నంద్యాలలో మెయిన్ సెంటర్లలో నిత్యం వందల మందికి కడుపు నింపిన అన్న క్యాంటీన్ ను తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు. విజయ డైరీ లో జరుగుతున్న అక్రమాలు, అవినీతి, కార్మికుల తొలగింపు అన్ని నా దృష్టికి వచ్చాయి. టిడిపి అధికారంలోకి వచ్చిన తరువాత దీని పై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటాం. విజయ డైరీ భూములు అమూల్ కి అప్పజెప్పి రైతులకు తీరని అన్యాయం చెయ్యాలని చూస్తున్నారు. రైతులకు అండగా టిడిపి ఉంటుంది. విజయ డైరీ భూములు కాపాడతాం అని చెప్పారు. స్త్రీ నిధి లోన్స్ ఇవ్వడం ఆపేసారు. గతంలో ఉన్న బకాయిలు టిడిపి ప్రభుత్వం చెల్లించింది. ఆ లోన్స్ ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పే ధైర్యం సండే ఎమ్మెల్యే కి ఉందా? సెంటు స్థలాలకు టిడిపి అడ్డుపడుతుంది అని సండే ఎమ్మెల్యే ప్రచారం చేస్తున్నాడు. అడ్డుపడింది, కోర్టుకు వెళ్లింది వైసిపి వాళ్ళే. సండే ఎమ్మెల్యే కి ఛాలెంజ్ చేస్తున్నా అడ్డుపడుతుంది వైసిపి వాళ్లే అని ఆధారాలు బయటపెడతా. సండే ఎమ్మెల్యే రాజీనామా చేస్తాడా? అని ప్రశ్నించారు. టిడిపి కార్యకర్తల పై అక్రమ కేసులు పెట్టి వేధించారు. ఎవ్వరినీ వదలం వడ్డీతో సహా చెల్లిస్తాం రాసిపెట్టుకోండి అని లోకేష్ హెచ్చరించారు.






నారా లోకేష్ బాబు యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా ఎన్నారై టి.డి.పి కువైట్ కార్యవర్గం 2 ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

# కొత్త నాటకానికి తెర లేపుతున్న వైసిపి ప్రభుత్వం : ఎంఎస్ రాజు

జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలు, ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతున్న తెలుగుదేశం పార్టీని ఎదుర్కొనేశక్తిలేక జగన్ అండ్ కో రోజుకో కొత్తనాటకానికి తెరలేపుతున్నారని. రాజధానిలో ఇళ్ల పట్టాలపై డొక్కా మాణిక్యవరప్రసాద్, నందిగం సురేశ్ ల మాటలు ముఖ్యమంత్రి నీచరాజకీయాలకు దర్పణం పడుతున్నా యని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్రఅధ్యక్షులు ఎం.ఎస్.రాజు తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ "చంద్రబాబు నాయుడు రాజధానిగా అమరావతి ప్రాంతాన్ని ప్రకటించాక అక్కడే కులమ తాలు, వర్గాలకు అతీతంగా పేదలకోసమే 5వేల ఇళ్లు నిర్మించారు. వాటిని బాగుచేసి పేదలకు ఇవ్వడానికి జగన్‌కు 4ఏళ్ల నుంచి తీరికలేదు. 4ఏళ్లుగా పేదలకోసం చంద్రబా బు కట్టించినఇళ్లను వారికి కేటాయించలేని అసమర్థముఖ్యమంత్రి జగన్ కొత్తగా అమ రావతిలో పేదలకు ఇళ్లపట్టాలనే రసవత్తర నాటకానికి తెరలేపాడు. ఆ నాటకంలో పాత్రధారులుగా మారిన డొక్కా మాణిక్యవరప్రసాద్, నందిగం సురేశ్, వైసీపీ దళితనేతలు, దళితమంత్రులు తమస్వలాభంకోసం ప్రజలు, ప్రాంతాలమధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. రాజధానిలో ఇళ్లపట్టాల పంపిణీపై సుప్రీంకోర్టు తుది తీర్పు రాక ముందే జగన్ అండ్ కో చంకలు గుద్దుకుంటూ ప్రపంచాన్ని జయించినట్టుగా భావిస్తున్నారు. పాదయాత్ర చేయడానికి లోకేశ్ కు ఏంఅర్హత ఉండాలో నందిగం సురేశ్ చెప్పాలి. బాబాయ్‌ని చంపడమనే అర్హతా.. తల్లిని, చెల్లిని పొరుగు రాష్ట్రానికి తరిమేయడమనే అర్హతా ప్రజలిచ్చిన అధికారంతో రాష్ట్రాన్ని లూటీచేయడమనే అర్హతా అని ప్రశ్నించారు. రాజధానిలో ఇళ్లపట్టాల పంపిణీపై నేడు సుప్రీంకోర్టులో తుదితీర్పు రాకమునుపే జగన్ అతని ప్రభుత్వం చంకలు గుద్దుకుంటోంది. ప్రపంచాన్ని జయించినంత గొప్పగా ఫీలవు తోంది. పేదలపై అంతప్రేమే జగన్మోహన్ రెడ్డికి, అతనిప్రభుత్వానికి ఉంటే, గతంలో రాజధానిపై హైకోర్ట్ ఇచ్చిన తీర్పులను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలి. తెలుగుదేశం పార్టీగా నీ, ప్రభుత్వంగానీ ఎప్పుడూ పేదలకు ఉపయోగపడే కార్యక్రమాలు అడ్డుకున్న ది లేదు. లోకేశ్ పాదయాత్రకు అనర్హుడని నందిగం సురేశ్ చెప్పడం హాస్యాస్పదం. పాదయాత్ర చేయడానికి అర్హతలేమిటో సురేశ్ చెప్పాలి. బాబాయ్ ని చంపడమా.. లేక తల్లిని చెల్లిని పొరుగు రాష్ట్రానికి తరిమేయడమా?.. తండ్రి అధికారంతో లక్షకోట్లు కొట్టేయ డమా.. సీబీఐఈడీకేసుల్లో 16నెలలు జైలుకెళ్లి రావడమా.. ప్రజలిచ్చిన అధికారంతో అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకోవడమా.. శుక్రవారం కోర్టుకు వెళ్లకుండా కుంటిసాకులు చెప్పి తప్పించుకోవడమా? ఇవేనా నందిగంసురేశ్ చెబుతున్న పాదయాత్ర అర్హతలు? వీటిలో లోకేశ్ కు ఒక్కఅర్హతకూడా లేదని సురేశ్ ఆయన పాదయాత్రకు అనర్హుడు అని చెబుతు న్నాడా? పాదయాత్రచేయడానికి లోకేశ్ కు ఉండాల్సిన అర్హతలు అన్నీ ఉన్నాయని తెలుసుకోసురేశ్. పేదల కష్టాలు లోకేశ్ కు తెలుసు. ప్రజలబాధలు తెలుసు. మహిళల కన్నీటిగాధలు, రైతుల వెతలు, యువత రోదనలు అన్నీలోకేశ్ కు తెలిశాయికాబట్టే ఆయన నిత్యం జనంమధ్యనే ఉంటున్నాడు. ప్రజల్ని, రాష్ట్రాన్ని గాలికి వదిలేశాడు కాబట్టే జగన్ తాడేపల్లిప్యాలెస్ దాటి బయటకు రావడంలేదు. వచ్చినా ప్రజలకు ముఖం చూపించ కుండా పరదాలు, పోలీసులచాటున దాక్కుంటున్నాడు. పేదలఇళ్లపట్టాలపై చొక్కాలు చింపుకుంటున్న డొక్కాకు గతంలో జగన్ తాడేపల్లి నుంచి తరిమేసిన పేదలు కనిపించలేదా? డొక్కామాణిక్యవరప్రసాద్ పేదల ఇళ్లపట్టాలపై చొక్కాలు చింపుకుంటు న్నాడు. జగన్ నివాసముండే తాడేపల్లి ప్యాలెస్ చుట్టుపక్కల ఉన్నపేదల్ని రాత్రికిరాత్రి ఎందుకు తరిమేశారో సమాధానంచెప్పు డొక్కా. తనకు కనుచూపుమేరలో పేదలు ఎవరూ కనపడకూడదన్న జగన్మోహన్ రెడ్డి పేదల మనిషా? పేదలకోసం ఎవరూ, ఎన్నడూ అమలు చేయని సంక్షేమపథకాలు అమలుచేసిన చంద్రబాబు పేదలమనిషా? దళితుల్ని దారుణంగా హతమారుస్తూ, వారిజీవితాలు నాశనంచేస్తున్న జగన్ దళితులకు మేలు చేస్తాడా? దళితుల కోసం విదేశీవిద్య, సబ్ ప్లాన్, బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, స్టడీసర్కిళ్లు పెట్టి న చంద్రబాబు దళితద్రోహికాదు...నిజమైన దళితబాంధవుడు. టీడీపీ కార్యాలయంపై దాడికి మంత్రి పథకరచన చేస్తున్నాడని తెలిసింది. గతంలో మాదిరి మరోసారి మా దేవాలయంపై దాడికివస్తే వారంతా వికలాంగులుగా వెళ్లాల్సిందే. గతంలో మాపార్టీ కార్యాలయంపై దాడిచేసినప్పుడు, వైసీపీమూకల అంతుచూస్తామంటే మానాయకుడు వద్దని వారించాడు. చట్టప్రకారమే పోవాలని ఆయనచెప్పిన మాటకు కట్టుబడి, మేం ఓర్పు, సహనంతో ఉన్నాం. మరలా ఇప్పుడు మాపై, మాపార్టీ కా ర్యాలయంపై దాడికి ఒక మంత్రి పథకరచన చేస్తున్నాడని తెలిసింది. మరలా దేవాలయం లాంటి మాపార్టీ కార్యాలయంపై దాడికి ప్రయత్నిస్తే, ఎవరైనా సరే వికలాంగులుగా తిరిగి వెళ్లాల్సిందే. తెలుగుదేశంపార్టీ కార్యాలయం నిజంగా రాష్ట్రప్రజలకు దేవాల యం లాంటిదే. అలాంటి ప్రదేశంలో మరోసారి వైసీపీమూకలు అడుగుపెట్టాలని చూస్తే రక్తపాతమే జరుగుతుందని హెచ్చరిస్తున్నాం. జగన్ దృష్టిలో పడటకోసం మాపై దాడికి యత్నించాలని చూస్తున్న మంత్రి తనశాఖను చూసు కోలేని చవటసన్నాసి. అతని శాఖలో ఏంజరుగుతుందో తెలుసు కోలేని చేతగాని మంత్రి, అతను తనబుద్ధి మార్చు కోకుంటే దేహశుద్ధి తప్పదని హెచ్చరిస్తున్నాం. రాజకీయ ప్రయోజనాల కోసం దళితుల్ని వాడుకోవడం జగన్ కు, వైసీపీనేతలకు అలవాటైంది. డొక్కా మాణిక్యవరప్రసాద్ తనస్వామిభక్తికోసమే అప్పుడప్పుడు మీడి యా ముందుకొస్తాడు. దళితులపై జగన్ అతనిప్రభుత్వం దమనకాండ సాగించినప్పు డు డొక్కా ఎందుకునోరెత్తలేదు? మాదళితుల్ని ఎందుకిలా చంపేస్తున్నారు...శిరోముండనాలు చేస్తున్నారు. దళితమహిళల మానప్రాణాలు హరిస్తున్నారు అని ముఖ్యమం త్రిని ఎందుకు నిలదీయలేదు? డొక్కా ఒక స్వయంప్రకటిత మేధావి. తలపై జుట్టులేని వాళ్లంతా మేధావులు కారని తెలుసుకో డొక్కా. రాజధాని అమరావతిని ఎడారి, శ్మశానం అని అవహేళనగా మాట్లాడినవారు ఇప్పుడు అక్కడే పేదలకు ఇళ్లస్థలాలు ఎలా ఇస్తారు? ఇళ్లపట్టాల పంపిణీపై సుప్రీంకోర్టు తుదితీ ర్పు రాకముందే తూతూమంత్రంగా పట్టాలిస్తే, భవిష్యత్ లో కోర్టుతీర్పు ప్రభుత్వ నిర్ణయానికి



వ్యతిరేకంగా వస్తే అప్పుడు జగన్ అండ్ కో ఏంచేస్తారు? రాజధానిని ఎడారి, శ్మశానం, పందులు తిరుగుతున్నాయని అవహేళనచేసిన వారు ఇప్పుడు అక్కడపేదలకు ఇళ్లపట్టాలు ఎలాఇస్తారో సమాధానంచెప్పాలి. ఇళ్లపట్టాల పంపిణీపై సుప్రీంకోర్టు తుదితీర్పురాకముందే జగన్ అతనిప్రభుత్వం ఎందుకు అత్యుత్సాహంచూపుతోంది? భవిష్యత్ లో కోర్టుతీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా రాకపోతే పేదలకుఇచ్చిన ఇళ్లపట్టాలను జగన్ వెనక్కుతీసుకుంటాడా? వారికిచ్చేఇళ్లపట్టాలు, స్థలాలు ఉపయోగపడనప్పుడు పేదలు నష్టపోరా? పేదలభవిష్యత్ దృష్టిలో పెట్టుకొని వారికి ఉపయోగపడేలా చేయాల్సిన పనుల్ని జగన్ అతనిప్రభుత్వం ఎన్నికల్ని దృష్టి లో పెట్టుకొని చేయడాన్ని తీవ్రంగా తప్పుపడుతున్నాం. రాజధానిలో పేదలకు ఇళ్లు ఇవ్వడం చంద్రబాబుకి ఇష్టం లేదంటున్న జగన్ రెడ్డి... విశాఖ పట్నం లోకూడా పేదల కు 50వేల ఇళ్లపట్టాలు కావాలి. త్వరలోనే అక్కడే నీమకాం అంటున్న నీవు అక్కడెం దుకు పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వవో సమాధానం చెప్పు. చంద్రబాబు పేదలకోసం కట్టించిన ఇళ్లను వారికివ్వలేని అసమర్థుడు, చేతగానివాడు ఈ ముఖ్యమంత్రి. అలాంటి వాడు తాను పేదలపక్షమని చెప్పడం నిజంగా దయ్యాలు వేదాలు వల్లించడమే. డొక్కా మాణిక్యవరప్రసాద్, నందిగం సురేశ్, వైసీపీదళితనేతలు, దళిత మంత్రులు జగన్ విసిరే బిస్కట్లకుఆశపడి, దళిత జాతిని అతనిపాదాలవద్ద తాకట్టు పెట్టవద్దు." అని ఎం.ఎస్. రాజు తీవ్రస్వరంతో హెచ్చరించారు.

# రూపాయి జీతమే తీసుకుంటూ ప్రజల కోసమే పనిచేస్తున్నానంటున్న జగన్ : ఆనం వెంకట రమణారెడ్డి

మన ప్రియతమ పేదముఖ్యమంత్రి. భారతదేశంలోనే అందరికంటే తక్కువ డబ్బు ఉండి కష్టాలు పడుతున్నాడని. ఆయన రూపాయి జీతమే తీసుకుంటూ ప్రజల కోసమే పనిచేస్తున్నాడని. ఉదయం. మధ్యాహ్నం ఉప్మాతిని రాత్రి జావతాగి బతుకుతున్నాడని. ఉండటానికి తనకు కొంపకూడాలేదని. సాక్షి పేపర్. టీవీ కూడా తనవికావన్న ముఖ్యమంత్రి మాటలు నిజాలేనని. టీడీపీ జాతీయ అధికారప్రతినిధి ఆనం వెంకట రమణారెడ్డి ఎద్దేవాచేశారు. మంగళగిరి లోని పార్టీ జాతీయకార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ సాక్షి పేపర్. న్యూస్ ఛానల్ నిజంగా జగన్ వికావు. ఆయనభార్య భారతివి. తనది కాని సాక్షి సర్క్యులేషన్ 3లక్షలు ఎందుకు పెంచాడో జగనే సమాధానంచెప్పాలి. వాలంటీర్లు. ప్రభుత్వాధికారులు. సాక్షి పేపరే చదవాలని ఎందుకుచెబుతున్నాడు. సాక్షిమీడియాకు రూ.500కోట్ల ప్రకటనలు ఎందుకు ఇప్పించాడు. భారతి కళ్లల్లో ఆనందంచూడటానికా. ఆమె ముఖంలో సంతోషంకోసమా అని ఆయన దుయ్యబట్టారు. "సాక్షి పేపర్. మరియు టీవీ జగన్ వి కావు. అవును అవిరెండూ ఆయనభార్య భారతివి. భారతి జగన్మోహన్ రెడ్డి భార్యా..కాదా అని ప్రశ్నించారు. సాక్షి పేపర్ తో తనకు సంబంధంలేదన్న ముఖ్య మంత్రి వాలంటీర్లకు 3లక్షల పేపర్లు ఎందుకు ఇస్తున్నాడు? సాక్షి సర్క్యులేషన్ 3లక్షలు ఎందుకు పెంచాడు. తనభార్య కళ్లల్లో ఆనందం. ఆమెముఖంలో సంతోషం చూడటానికే జగన్ సాక్షి దినపత్రిక సర్క్యులేషన్ పెంచాడా? ప్రతిప్రభుత్వ కార్యాలయంలో సాక్షి దినపత్రికే ఉండాలని ఎందుకు చెబుతున్నారు? తాను ముఖ్యమంత్రి అయ్యాక జగన్ కేవలం ఒక్క సాక్షి పత్రికకే రూ.500కోట్ల రూపాయల ప్రకటనలు ఎందుకు ఇప్పించాడు? మిగతా దినపత్రికలకు ఆస్థాయిలో ఎందుకు ప్రకటనలు ఇవ్వడంలేదు? ఈనాడు. ఆంధ్రజ్యోతి. మిగతా కొన్నిఛాన ళ్లకు ఇవ్వని ప్రకటనలు. కేవలం సాక్షిమీడియాకే ఎందుకు ఇస్తున్నారో ముఖ్యమంత్రి చెప్పాలి? వాస్తవాలురాసే మీడియా జగన్ కు మాత్రమే ఎల్లో మీడియాలా ఎందుకు కనిపిస్తోంద న్నారు. చంద్రబాబు లీటర్ రూ.70ల నీళ్లుతాగితేనే ప్రజలసొమ్ము దుర్వినియోగం అన్న సాక్షిమీడి యాకు. జగన్ రూ.5.499లుఖర్చుపెట్టి తాగుతున్న నీళ్లు కనిపించడంలేదా? గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రి హోదాలో లీటర్ రూ.70లు ఖరీదైన హిమాలయవాటర్ తాగుతున్నారు. ప్రజలసొమ్ము దుర్వినియోగం చేస్తున్నారు అని సాక్షిమీడియాలో విష ప్రచారం చేశారు. మరిప్పుడు అదే సాక్షిమీడియా జగన్ వేసుకునే డ్రస్సు. చెప్పు లు. షూస్. ఆయనతాగే మంచినీళ్ల గురించి ఎందుకు ప్రజలకు చెప్పడంలేదు? ముఖ్యమంత్రి ఆవాస్ కంపెనీ వాటర్ తాగుతున్నారు.. దానిఖరీదు 750 మిల్లీలీటర్లు రూ.5.499లు. (అది కూడా 60శాతం డిస్కౌంట్ తో) ఆలెక్కన డిస్కౌంట్ లేకుండా లీటర్ మంచినీళ్ల ధర రూ.10వేలు ఉంటుంది. ముఖ్యమంత్రి తాగే ఆవాస్ కంపెనీ తయారుచేసే తాగునీటిలో ఎవికస్ బాటిల్ ధర లీటర్ రూ.800. చంద్రబాబు రూ.70లు పెట్టి నీళు తాగుతున్నాడు అని దుష్ప్రచారం చేసి న సాక్షిమీడియాకు ఇప్పుడుజగన్ తాగుతున్న రూ.5.499లు వాటర్ బాటిల్ కనిపించడం లేదా? జగన్ తాగే నీళ్ల ఇవి...వాటి ఖరీదు ఇంత అని సాక్షిమీడియా జనానికిచెప్పగలదా? జీతం తీసుకోని పేదముఖ్యమంత్రి వేసుకునే చెప్పులధర రూ.1.34.800లు. ఈ విషయం సాక్షిమీడియాద్వారా ప్రజలకు చెప్పరా భారతి అని అన్నారు. పేదముఖ్యమంత్రి జేబులో రూ.లక్షవిలువైన పెన్నుఏమిటి భారతి అని ప్రశ్నించారు. జీతం తీసుకోని పేదముఖ్యమంత్రి వేసే చెప్పుల (శాండల్స్) ధర ఎంతో తెలుసా? జత చెప్పుల ఖరీదు రూ.1.34.800లు. ఆ చెప్పులు తయారయ్యేది ఫ్రాన్స్ దేశంలో. తయారు చేసే కంపెనీ బెర్లుటీ. బెర్లుటీ కంపెనీ మొసలి చర్మంతో తయారుచేసే చెప్పుల్ని ముఖ్యమంత్రి రూ.1.34.800లకు కొనిధరిస్తున్నారనే విషయం ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత భారతమ్మ మీడియాపై లేదా అన్నారు. తన ఇంటిపేరైన ఎదురింటిసందిలో చిన్నప్పుడు కుళాయినీళ్లు తాగిన స్థాయినుంచి. నేడు రూ.5.499తో 750మిల్లీ లీటర్ల వాటర్ బాటిల్ తాగేస్థాయికి ఎదిగిన జగన్మోహన్ రెడ్డి పేదవా డా? ఈస్థాయికి ఎదిగిన జగన్ సూపర్ మ్యానా...కాదా? చిన్నపిల్లకాయగా ఉన్నప్పుడు రబ్బర్ చెప్పులువేసుకు తిరిగిన జగన్మోహన్ రెడ్డి. నేడు రూ.1.34.800ల చెప్పులు వేసే స్థాయికి ఎదిగాడంటే మామూలువిషయమా? ఇంతగొప్ప విషయాన్ని సాక్షిమీడియా ప్రజల కు చెప్పకుండా ఎందుకుదాస్తోంది? 10వతరగతి తప్పిన మనముఖ్యమంత్రి వాడే పెన్ను ఖరీదు లక్షరూపాయలు. మౌంట్ బ్లాంక్ కంపెనీపెన్నుని జేబులోపెట్టుకుంటాడు. ఎంతైనా పేద ముఖ్యమంత్రి కదా! పదో తరగతి తప్పిన జగన్ బాబు. అతితక్కువకాలంలో వేల కోట్లు ఎలాసంపాదించాడు? 2004 లో జగన్ తనఆస్తి రూ.కోటి74లక్షలు అని ఎన్నికలఅఫిడవిట్లో చెప్పాడు. 2009లో 77కోట్ల39లక్షలని. 2011లో రూ.445 కోట్లనిచెప్పాడు. ఇప్పుడు అదేవ్యక్తి రూ.510కోట్లతో దేశంలోనే ధనిక ముఖ్య మంత్రి. అంతఆస్తి ఆయనకు ఎక్కడి నుంచి వచ్చింది. ఆయన ఇంటిపేరైన ఎదురింటి సందులో వజ్రాలు దొరికా యా? మనముఖ్యమంత్రి పదోతరగతి ఫెయిల్ అయ్యాడు. ముఖ్యమంత్రి గ్రాడ్యుయేట్ అయితే. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్‌గా ఎందుకు నమోదు చేసుకోలేదు? రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి అయినప్పుడు 2004లో జగన్మో హన్ రెడ్డి ఆస్తి రూ.కోటి74లక్షలు. అదే జగన్ 2009లో ఎన్నికలఅఫిడవిట్లో తనఆస్తి రూ.77కోట్ల39లక్షలని చెప్పాడు. కేవలం ఐదేళ్లలోనే కోటి74లక్షలనుంచి ఆయన ఆస్తిఅమాంతం రూ.77కోట్లకు ఎలాపెరిగింది? సేద్యం చేశాడా కూలిపని చేశాడా? తరువాత 2011లో కేవలం రెండేళ్లలోనే తనఆస్తి మొత్తం రూ.445 కోట్లని జగన్ ఉపఎన్నికల అఫిడవిట్లో చూపాడు. కేవలం రెండేళ్లలోనే జగన్ ఆస్తి అమాంతం ఎలా పెరిగిం ది? మీ ఎదురింటిసందులో వజ్రాలగని ఏమైనా దొరికిందా జగన్? రెండేళ్లలోనే రూ.77కోట్లనుంచి. రూ.445కోట్లకు తనఆస్తులు ఎలాపెరిగాయో జగన్ ఎప్పుడైనా ప్రజలకుచెప్పాడా? 2014ఎన్నికల్లో తనఆస్తి రూ.413కోట్లు అని. 2019 ఎన్నికల అఫిడవిట్లో తన ఆస్తి రూ.510 కోట్లు అని జగన్ ఎన్నికల అఫిడవిట్లో ప్రకటించాడు. ఇప్పుడు దేశంలోనే అత్యంతధనికుడైన ముఖ్యమంత్రిగా జగన్ నిలిచాడు. ఇది ఎలా సాధ్యమైందని ఏనాడైనా సాక్షిమీడియా జగన్ ను ప్రశ్నించిందా? పోనీ బాధ్యతగల ముఖ్యమంత్రిగా తాను ఈపనిచేస్తాను.. ఈ వ్యాపారం చేస్తాను అందుకే సంవత్సరం. రెండు సంవత్సరాల్లోనే వందలకోట్లు వస్తున్నాయని చెప్పాడా? కోట్ల ఆస్తులన్న జగన్ కు ఇల్లులేదా? పులివెందుల. ఇడుపులపాయ. హైదరాబాద్. బెంగు ళూరులోని ప్యాలెస్ లు జగన్ వికావా? ఆయనవికాని వాటిలో మేం అనాథశరణాలయాలు ఏర్పాటు చేయవద్దా అని ముఖ్యమంత్రిని అడుగుతున్నాం? ఇన్నికోట్ల ఆస్తులున్న జగన్మోహన్ రెడ్డికి ఇళ్లులేవా? తనకు ఇల్లులేదంటూ ప్రజలముందు పచ్చి అబద్ధాలా? ఇళ్లులేకపోతే పులివెందుల. ఇడుపులపాయ. హైదరాబాద్. బెంగుళూరు. తాడేపల్లిలోని ప్యాలెస్ లు ఎవరివి? వాటికి జగన్‌కు సంబంధంలేకపోతే. ఆయా రాజప్రాసా దాలన్నింటినీ తాము తమపార్టీ తరుపున అనాథశరణాలయా లుగా మార్చవచ్చా అని జగన్ ను ప్రశ్నిస్తున్నాం. తనకు డబ్బులేదు.. ఇళ్లు లేవు అంటున్న జగన్ రెడ్డి. నాకు కుటుంబం లేదు. భార్యలేదు అని మాత్రం అనకు. ప్రజలముందు ఏంమాట్లాడు తున్నావో నీకే తెలియడం లేదు. నువ్వు నాకుకుటుంబం లేదనిచెప్పి మా అక్క భారతమ్మకు అన్యాయం చేయకురా అయ్యా! జగన్ అనుసరించే మతంకూడా మాయే. ఇంట్లోనేమో క్రిస్టియన్. బయట కొస్తే ఓట్లకోసం హిందువు. ముఖ్యమంత్రి అయ్యి 4ఏళ్లు అయినా. ఇంకా పేపర్లు చూసి చదవడమేనా అని అన్నారు. నిన్న బాపట్ల సభలో మాట్లాడటానికి పేపర్లు చూస్తు న్నావు ఏమిటి జగన్? ముఖ్య మంత్రి అయి 4ఏళ్లు అవుతున్నా. ఇంకా చూసిమాట్లాడటం కూడా రాదా? జగన్ నిన్న బాపట్ల సభ లో మాట్లాడిన విషయాలపై ఆయనే ఆత్మ పరిశీలన చేసుకోవాలి. తనసంగతి ఎవరి కి తెలియదన్నట్టు పెద్దగాఅరుస్తూ, కేకలు పెట్టి అబద్ధాలుచెప్పినంతమాత్రాన అవన్నీ నిజాలు కావు జగన్. నీ టైమ్ అయిపోయింది జగన్. ఇంకో 8నెలల్లో ప్రజలు నిన్నుపూర్తిగా లోటస్ పాండ్ కే పరిమితం చేయనున్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలపేర్లుమార్చి, తనవని చెప్పుకుంటున్న జగన్ ఏ స్టార్. పవన్ ప్యాకేజ్



స్టార్ అయితే, జగన్ ప్యాకేజీలు తీసుకునే స్టారా?చంద్రబాబుపేరు చెబితే ఏమీగుర్తుకురావా జగన్? చంద్రబాబు ప్రజలకోసంతీసుకొచ్చిన పథకా లకు పేర్లుమార్చినంత మాత్రాన అవన్నీ నువ్వుపెట్టినట్టు కాదు జగన్. పవన్ కల్యాణ్ ప్యాకేజీ స్టారా.. మరి ప్యాకేజీలు తీసుకునేనువ్వు ఏస్టార్ వి? జగన్ మీటింగ్..మీటింగ్ కి 20 రోజులు గ్యాప్ ఎందుకు తీసుకుంటాడో తెలుసా ప్రజలారా? 20రోజులపాటు ఒక ఉపాధ్యాయు డితో ఏంమాట్లాడాలో నేర్చుకొని, బట్టీపట్టి, అప్పుడు అది జనంముందు చదువుతాడు. చంద్రబాబుపై దుష్ప్రచారంచేసినందుకు శ్రీమతిభారతిగారు సాక్షిమీడియా ఆయనకు బహిరంగక్షమాపణలు చెప్పాలి.గతంలో చంద్రబాబుగారిపై, ఆయనతాగేనీటిపై దుష్ప్రచారంచేసిన సాక్షిమీడియా, దాని నిర్వాహకురాలు అయిన శ్రీమతి భారతిగారు తక్షణమే ఆయనకు బహిరంగక్షమాపణలు చెప్పాలి. అలానే ముఖ్యమంత్రి జగన్ తాగేనీరు. వేసుకునేచెప్పులు. జేబులో పెట్టుకునే పెన్ను వివరాల్ని కూడా సాక్షిమీడియాద్వారా ప్రజలకు తెలియచేయాలని శ్రీమతిభారతిని డిమాండ్ చేస్తున్నాం. విలేకరులు అడిగినప్రశ్నలకు వెంకటరమణారెడ్డి సమాధానాలు చెబుతూ జగన్ ఇప్పుడు నివాసముంటున్న తాడేపల్లి ప్యాలెస్ ఆయనదికాదు. గతంలో పాదయాత్రచేస్తూ, వెళ్లి అక్కడకూర్చొని బాగుందని ఇప్పుడూ ఉంటున్నాడు. హైదరాబాద్ లోటస్ పాండ్. బెంగుళూరు ప్యాలెస్. పులివెందులప్యాలెస్ తనవికాకపోతే, మాకు ఇచ్చేయ మని కోరుతున్నాం. సాక్షి దినపత్రిక. న్యూస్ ఛానెల్ జగన్ వికాకపోతే, మాకు ఇచ్చేస్తే మేం నడుపుకుంటాం. ఆనంకుటుంబం ప్రతిఎన్నికకు భూములు అమ్ముకుంటూ పోయింది. చివరకు డబ్బులు లేకుండా నీతి. నిజాయితీలతో మిగిలిపోయింది. కానీ జగన్ అతని కుటుంబం ఆస్తులు మాత్రం ప్రతిఎన్నికకు ఎలా పెరిగాయి. పెరుగుతున్నాయి? జగన్ నవరత్నాలు అంతా బోగస్. ముఖ్యమంత్రి దోపిడీ ముఖ్యమంత్రివేస్తుంటే, ఎమ్మెల్యేలు, మంత్రులు వారి స్థాయిలో వారు ప్రజల్ని దోచుకుంటున్నారు. తిరుమలలో రాజకీయాలు చేయకండి.

నెల్లూరులోని ప్రతి లేఅవుట్ పై టీడీపీప్రభుత్వం రాగానే విచారణ జరిపిస్తుంది. మరలా సర్వేచేయించి ఆక్రమించుకున్న భూముల్ని తిరిగిపేదలకు అప్పగిస్తామన్నారు.

రాష్ట్రీయం

చైతన్యరథం

https://www.telugudesam.org/



101వరోజు బండి ఆత్మకూరు క్యాంప్ సైట్ నుండి మొదలుపెట్టాను. అంతకుముందు ఎన్ఎంఆర్/టైమ్ స్కేల్ ఉద్యోగులు నన్ను కలిసి వారి సమస్యలను విన్నవించారు. కొత్తపల్లి శివార్లలో నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోకి పాదయాత్ర ప్రవేశించగానే అపూర్వస్వాగతం పలికారు. - నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి

# వైస్సార్సీపీ ప్రభుత్వానికి మరో సెల్ఫీ ఛాలెంజ్: సామకోటి

శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తినియోజకవర్గం జిల్లాలో ఉన్నటువంటి మండలంలోని పలు సాగునీటిచెరువులకు గత నాలుగు ఏళ్లగా నీరు చేరలేదు అధికారంలోకి వచ్చిన వెంటనే 193 చెరువులకు నీరు నింపుతామని హామీ ఇచ్చిన ఈ వైఎస్సార్ ప్రభుత్వం గత నాలుగు ఏళ్ల గడిచినా కూడా చెరువులకి ఒక చుక్క గాని నీరు నింపకపోవడంపై బుధవారం సత్య సాయి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి సామకోటి ఆదినారాయణ సెల్ఫీ ద్వారా వైసిపికి చూపించారు. అనంతరం మాట్లాడుతూ, చెరువుల కింద వరి సాగుకు రైతులు దూరం అవుతున్నారు గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వర్షాలు లేకున్నప్పుడు కూడా వేసవి సమయంలో కూడ హంద్రీనీవా



కాలువల ద్వారా చెరువులకు నీరు నింపిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక తెలుగుదేశం పార్టీ నేనని, అప్పుడు నీరు నింపడంతో చెరువులు, కుంటలకు సమృద్ధిగా రైతులు సాగు చేసుకోవడానికి వీలైందని కానీ ఇప్పుడు చెరువులకు, కుంటలకు వర్షం నీరు రాకపోవడంతో వ్యవసాయబోర్లలో తాగునీటి బోర్లలో భూగర్భజలమట్టం పడిపోతోంది సాగునీరు, తాగునీరు రెండు కరువు అవుతున్నాయి వర్షాలు పైనే ఆధారపడి వ్యవసాయ పంటలు సాగు చేస్తున్న రైతులు అరకొరగా కురుస్తున్న వర్షాలుతో పైర్లు సాగుచేసి, పైర్లు పంటకువచ్చే సమయంలో నీళ్ల లేక పైర్లు బెట్టకు వచ్చి పంట దిగుబడులు తగ్గిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే సత్యసాయి జిల్లా లో ఎడారిగా మారే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా గమనించి ఉన్నటువంటి చెరువులను తక్షణమే కాలువల ద్వారా నీరు నింపాలని వైసిపికి సూటిగా ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కందులను పరామర్శించిన గొట్టిపాటి



యర్రగొండపాలెం వద్ద మంగళవారం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాదులో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిని బుధవారం అద్దంకి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం ఎలా జరిగింది అని ఎమ్మెల్యే రవికుమార్ ఆరా తీశారు. కందుల నారాయణరెడ్డి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## మహానాడు సభ ఏర్పాట్లపై సమావేశం



ఈ నెల 27, 28 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమం ఏర్పాట్లపై అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణరెడ్డి అధ్యక్షతన రాజమండ్రిలోని ఆదిరెడ్డి అప్పారావు క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సభ అలంకార ఏర్పాట్లపై చర్చించారు. ఈ సమావేశనికి పి. గన్నవరం నియోజకవర్గం టీడీపీ టూ మెన్ కమిటీ ఉమ్మడి తూ. గో జిల్లా జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం జగన్ పతనం ఖాయం

పెడన నియోజకవర్గం పెడన పట్టణం నారా లోకేశ్ చేస్తున్న యువగళం పాదయాత్ర 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పెడనలో సంఘీభావ యాత్ర బుధవారం నిర్వహించారు. పెడన నియోజకవర్గం పెడన పట్టణం నడుపూరు గ్రామ ప్రధాన కూడలి నుండి పెనుమల్లి వరకు సాగిన పెడన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ పాదయాత్రలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా వ్యతిరేకతను ఎదుర్కొంటున్న సీఎం జగన్ పతనం ఖాయమని తెలుగుదేశం పార్టీ పెడన నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కాగిత కృష్ణప్రసాద్ అన్నారు.

## పోర్టుపై సీఎం సమక్షంలో చర్చకు సిద్ధమా పేర్ని: కొల్లు



22వ తేదిన సీఎం జగన్ సమక్షంలోనే సభ వేదికపై పోర్టుపై చర్చకు నేను సిద్ధం నువ్వు సిద్ధమా అని మాజీ మంత్రి, టీడీపి నాయకులు కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ " ఎన్నికలకు ఆరు నెలలు ముందర నాటకాల రాయుడు నానికి బందరు పోర్ట్ గుర్తుకొచ్చిందా. బందరు పోర్టు నిర్మించాలనుకుంటున్నారా బందరు బస్టాండ్ నిర్మించాలనుకున్నారా. రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో 6220 ఎకరాలతో పోర్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు? కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో 5400 ఎకరాలతో పోర్టు నిర్మాణం అని ఒంటెలెక్కి ఊరేగారు..? ఇప్పుడు జగన్‌తో 1800 ఎకరాల్లో పోర్టు నిర్మాణం అని పతివ్రత పరమాన్నం కబుర్లు చెబుతున్నారు. అసలు బందరు పోర్ట్ నిర్మించాలని అనుకుంటున్నారా బందరు బస్టాండ్ నిర్మించాలనుకున్నారా ముందు స్పష్టత ఇవ్వు..! బందరు అభివృద్ధిపై 22 వ తేదిన జగన్ సమక్షంలో వేదికపై చర్చకు నేను సిద్ధం దమ్ముంటే నువ్వు సిద్ధమా..? అదే వేదికపై నీ అవినీతిని బండారం మొత్తం బయట పెడతా..? నీ అవినీతి చిట్టా మీ ఎంపినీ అడిగితే చాలు.. రెండు లక్షల ట్రిప్పుల మట్టి దోపిడీ చేసి గొడౌన్లు నిర్మించి సొమ్ము చేసుకుంటున్నవా. స్థానిక విలేకరులతే నీ బాగోతం బయట పడుతుందన్న భయమా.. ఒక్క విలేకరికైన న్యాయం చేశావా.. నీ బతుక్కి మళ్ళీ విలేకరుల జీవితాలు నాకు తెలుసు దినిగిపోయిన బనియన్ లు వేసుకుంటారు ఏటకరం. ఎన్నికల్లో మీకు శాశ్వతంగా బందరు ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైంది." అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చంద్రబాబు పర్యటనను జయప్రదం చేయండి



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 18, 19 తేదిన విశాఖ పర్యటన విజయవంతం చేయాలని భీమిలి నియోజకవర్గం పర్యవేక్షకులు నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్చార్జ్ కర్రోతు బంగారు రాజు కోరారు. భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజ బాబు అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్యచరణ రూపకల్పన చేసి, దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షు రాలు కురిమిన లీలావతి విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి భీమిలి రూరల్ మండల పార్టీ అధ్యక్షులు డిఎఎన్ రాజు విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు బోయి వెంకటరమణ( శ్రీను) నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బోయి రమా దేవి నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు బోర బంగారు రెడ్డి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు నియోజకవర్గ వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు ఎరబాల అనిల్ ప్రసాద్ నియోజక వర్గ యువత ఉపాధ్యక్షులు పాసి త్రినాథ్ కుమార్ పద్మనాభం మండల పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ బీసీ సెల్ నాయకులు కారి అప్పారావు గొట్టిపిల్లి ఎంపీటీసీ దొంతల కనక రాజు మీసాల శ్రీను కాసరాపు ఎల్లాజీ రవి తదితర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

పార్టీ పాటలు

## జగన్ వ్యూహమే వేరు

రాజకీయాలలో అధికారమే పరమావధి. దానిని దక్కించుకోవడానికి దక్కిన తర్వాత నిలబెట్టుకోవడానికి ఎటువంటి గు అఘాయిత్యాలకైనా తెగిస్తారు. దీని ఉదాహరణగా చరిత్రలో ఎన్నో సంఘటనలు మనం మననం చేసుకోవాల్సిన అవసరం ఉంది. వర్తమాన రాజకీయాల్లో సైతం ఇందుకు చాలానే ఉదాహరణలు ఉన్నాయి. ప్రస్తుతానికి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడుకోవాలి. తండ్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా అడ్డదారుల తొక్కి తరతరాలు కావాల్సినంత సంపాదించుకొని కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈ కేసుల్లో జైలు జీవితం గడిపిన జగన్ బెయిలు పై బయటకు వచ్చినా సిబిఐ, ఈడీ కత్తులు వేలాడుతూనే ఉన్నాయి. జగన్ ఎంతటి మొండి వాడో , శాడిస్టో అంతకంటే ఎక్కువగా అధికార మదాన్ని నెత్తికి ఎక్కించుకున్న వ్యక్తి. అధికారాన్ని కాపాడుకోవడానికి ఎంతటికైనా తెగిస్తాడన్నది ముమ్మాటికీ నిజం. ఇందులో బంధుపతికి ఆ స్కారమే లేదు. తల్లి, చెల్లి, బాబాయ్ వంటి వరుసలు ఏమాత్రం ఆయనకు గుర్తుకు రావు. జగన్ పై ఉన్న కేసుల్లో భవిష్యత్తులో ఏం జరుగుతుందో ఎవరికి తెలియదు. జరగరానిది జరిగితే మళ్ళీ జైలుకు వెళ్లాల్సి వస్తుందేమోనన్న అనుమానంతో జగన్ తన తల్లిని, చెల్లిని దూరంగా పెట్టాడు. తన భార్య భారతి మాత్రమే ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించే విధంగా మార్గం సుగమం చేసుకున్నాడు. ఎలా జరిగిందో ఏమిటో తెలియదు గానీ బాబాయ్ వివేకానంద రెడ్డి హత్యతో తండ్రి తరపున నుంచి ముఖ్యమంత్రి పదవికి ఎటువంటి పోటీ లేకుండా పోయింది. తండ్రి రాజశేఖర్ రెడ్డి హితులను, అభిమానులను, శ్రేయోభిలాషులను పక్కకు తప్పించేసాడు జగన్. భవిష్యత్తులో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఎటువంటి తిరుగుబాటు రాకుండా వాళ్లందర్నీ అనగాదొక్కేశాడు. జీతగాళ్ల మాదిరిగా పనిచేసే వాళ్ళను మాత్రం తనతో అట్టి పెట్టుకున్నాడు. సోనియాగాంధీపై తిరుగుబాటు చేసి సొంత పార్టీ ఏర్పాటు చేసినప్పుడు విమర్శించిన వాళ్లను దూరంగా నెట్టేసాడు. తన కష్టాల్లో ఉన్నప్పుడు, జైలు జీవితం గడిపినప్పుడు తోడుగా ఉన్న వాళ్లను మర్చిపోయినట్టు నటిస్తూ దూరంగా జరిగిపోయాడు. రాజకీయాల్లో ఉచ్చ, నీచాలు నీతి నియమాలు ఉండవని జగన్ నిరూపించాడు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో స్నేహంగా ఉన్నట్టు జగన్ నటిస్తూ కాలం వెళ్లబుచ్చుతున్నాడు.

అయితే ఎంత కాలంలో నటించగలడో తెలీదు. జగన్ ఏమాత్రం తోకజాడించినా బిజెపి కేంద్ర నాయకత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించెక్ ప్రసక్తి లేదు. బిజెపి ప్రస్తుత అనుసరిస్తున్న వివరాలు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. జగన్ ఇన్నిసార్లు ఢిల్లీ వెళ్ళేది రాష్ట్ర ప్రయోజనాలు కాదన్నది అందరికీ తెలుసు. తనపై ఉన్న కేసుల తుట్టెను కేంద్రం కదల్చకుండా జాగ్రత్త పడటానికి జగన్ ఢిల్లీ యాత్రల ప్రధాన ఉద్దేశం.

# గొడ్డలిపోటు అంటే గుర్తు వచ్చేది జగన్‌రెడ్డే !

బాపట్ల జిల్లా నిజాం పట్నం మత్స్యకార భరోసా సభలో సియం జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 14 ఏళ్ళు ముఖ్యమంత్రిగా వున్న చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకం కూడా గుర్తుకు రాదని ఆయన పేరు చెబితే గుర్తుకు వచ్చేది వెన్నుపోటు అని విమర్శించారు.పురాణాలలో పౌండ్రిక వాసుదేవుడు అనే క్యారెక్టర్ ఉంటుంది. శ్రీ కృష్ణుడి వేషభాషలతో ప్రజలను నమ్మించడానికి ప్రయత్నించే క్యారెక్టర్ అది.నేడు ఆధునిక భారంతంలో కూడా జగన్ రెడ్డిని పౌండ్రిక వాసుదేవుడు గానే పరిగణించాల్సి వుంటుంది.కానీ అసలైన శ్రీకృష్ణుడు ఎవరు.నకిలీ ఎవరో ప్రజలు తెలుసుకోవలేకపోడం వల్లనే జగన్ రెడ్డి తానే అసలైన తులసి మొక్కనని ప్రజలను నమ్మించే పనిలో పడ్డారు జగన్ రెడ్డి. ప్రపంచ వ్యాప్తంగా ప్రజలకు గొడ్డలి పోటు అనగానే జగన్ రెడ్డే గుర్తుకు వస్తున్నారు అంటున్నారు. తాను జైలు ఉంటే వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి పార్టీని బతికించిన చెల్లికి,పార్టీకి ప్రచారం చేసి గెలిపించిన తల్లికి వెన్నుపోటు పొడిచింది ఎవరో ప్రపంచం అంతా తెలుసు. తనప్రభుత్వానికి అంతిమ ఘడియలు సమీపి స్తున్నాయని అర్థం అయి జగన్మోహన్ రెడ్డి భయంతో వణికి పోతున్నారు. ఆయన ప్రసంగాల ధోరణి గమనిస్తే ఆయన పిచ్చి పీక్స్‌కు చేరింది అన్నట్టుగా జగన్ రెడ్డిలో నిరాశా నిస్పృహ లు కూడా పరాకాష్టకు చేరాయి. తెలుగు దేశం, జనసేన పొత్తులకు సిద్ధమయ్యాయి అన్న అక్కసు తో ఆయన నోరు పారేసు కుంటున్నారు. అధికార వేదికల పై చంద్రబాబు వెన్నుపోటు అంటూ వెకిలి విమర్శలు చెయ్యడం ఆయన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం.

జగన్ రెడ్డి తానూ పులుకడిగిన ముత్యంలా మాట్లాడుతున్నారు. జగన్,ఆయన వందిమాగధ మంత్రులు సిగ్గు,ఎగ్గు లేకుండా.పదే,పదే చంద్రబాబు ఎన్టీఆర్ కి వెన్నుపోటు పొడిచారు అంటూ విమర్శిస్తున్న వారు ముందు దీనికి సమాధానం చెప్పాలి. కాంగ్రెస్ పార్టీ పుణ్యమా అని.సోనియా గాంధీ దయాదాక్షి ణ్యాలతో వైఎస్ రాజ శేఖర రెడ్డి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్ పార్టీ లేకుండా సొంత పార్టీ ద్వారా వైఎస్ ముఖ్యమంత్రి కాలేదు కదా?మరి రాజశేఖరరెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఏం ద్రోహం చేసింది? కాంగ్రెస్ పార్టీ తనకి అధికారం అప్పగించలేదన్న కోపంతో కాంగ్రెస్ పార్టీకి వెన్ను పోటు పొడిచి కొత్త పార్టీ పెట్టి కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసిన ఘనుడు జగన్ కాదా?జగన్ కి ముఖ్యమంత్రి పదవి ఇవ్వక పోవడమేగా కాంగ్రెస్ పార్టీచేసిన ద్రోహం? సిద్ధాంత పరంగా విభేదించి బయటకి వస్తే అర్థం చేసుకోవచ్చు.కానీ ఏ సిద్ధాంతం పై విబేధించి కాంగ్రెస్ నుండి బయటికి వచ్చి పార్టీ పెట్టారు జగన్ ? ఆయన ఆశించినట్లు సోనియా గాంధీ జగన్ ని ముఖ్యమంత్రి ని చేసి వుంటే రాజకీయ పార్టీ పెట్టేవారా ?తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్ల ప్రజాధనం దోపిడి చేయడం. వేల కోట్ల వ్యాపార సామ్రాజ్యం నిర్మించుకొని ముఖ్యమంత్రి పదవి ఇవ్వవలేదని కాంగ్రెస్ పార్టీకి, సోనియాగాంధీ కి జగన్ పొడిచింది వెన్నుపోటు కాదా?ఆనాడు చంద్రబాబు ది అదే అయితే తర్వాత జగన్ చేసింది వెన్నుపోటు కాదా?కాంగ్రెస్ పార్టీ తన తండ్రి రాజశేఖర రెడ్డికి చేసిన ద్రోహం ఏమిటి? తండ్రీ ముఖ్యమంత్రి గా ఉండబట్టే కదా ఆ అధికారాన్ని అడ్డం పెట్టుకొని వేలకోట్ల ప్రజాధనం దోపిడీ చేసి ఆ సొమ్ముతో నే కాదా రాజకీయ పార్టీని,మీడియా సామ్రాజ్యాన్ని స్థాపించింది? జగన్ నేరుగా అధికారం పీఠం పై కూర్చోలేదే.తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని తండ్రి,కొడుకులు ఇద్దరు కలిసి ప్రజా సంపదను దోచుకొన్నారని సీబీఐ ఛార్జ్ షీట్లో పేర్కొన్నది. తండ్రి అధికారంలో లేకపోతే జగన్ అంత సంపద పోగు పడేదా ?తండ్రి తంత్రం, కొడుకు కుతంత్రం తోనే వేల కోట్ల ప్రజా సంపద దోపిడీకి గురి అయిందని సీబీఐ అన్ని చార్జ్ షీట్లలోను వెల్లడించింది వాస్తవంకాదా?

జగన్ ఇంకా ఏమి మాట్లాడినా, ఏమి చేసినా, చెల్లు బాటు అవుతుందన్న భ్రమల్లో వున్నారు.తాను సత్యవంతు డను, నీతి,నిజాయితీలకు ప్రతీక అని, చంద్ర బాబు వెన్ను పోటు దారులుగా చిత్రిస్తు న్నారు.1999 అసెంబ్లీ ఎన్నికల్లో స్వశక్తితో 180 అసెంబ్లీ సీట్లు,29 పార్ల మెంటు సీట్లు గెలుచుకొన్న వ్యక్తిని వెన్ను పోటుగా నిందిస్తున్నారు.ప్రజలు ఆ విధంగా భావిస్తే ఆ విధమైన మెజారితో అధికారం ఇచ్చేవారా?ప్రజలు దానిని అంగీకరించి నప్పుడు వెన్నుపోటు అని ఎలా అంటారు?మెజారిటీ శాసన సభ్యులు పార్టీని కాపాడుకోవడం కోసం ప్రజాస్వా మ్య బద్ధంగా ముఖ్యమంత్రిని మార్చుకొన్నారు ఆరోజు. జగన్ రెడ్డి ఏన్నాళ్లు వెన్నుపోటు పేరు చెప్పుకొని బతుకుతారు. అసెంబ్లీలో చట్టం ఎలా చేస్తారో తెలియని వారు.పొట్టకోసినా అక్షరం ముక్కరాని వారు.వారి శాఖ గురించి రెండు మాటలు మాట్లాడలేని మంత్రులుగా వున్నారు.వెన్నుపోటు అన్న పదం తప్పమరొకటి వారికి ఏమి తెలియదు.నాలుగేళ్లుగా ప్రజలకు చేసింది ఏమిటో చెప్పుకోవడానికి ఏమి లేదు.తండ్రి దారుణంగా దుర్మరణం చెంది ప్రమాద స్థలికి వెళ్ళి భౌతిక కాయాన్ని తీసుకు రావడానికి ప్రయత్నించకుండా తాను ముఖ్యమంత్రి కావడానికి ఎమ్మెల్యేలతో సంతకాల సేకరణకి శ్రీకారం చుట్టిన జగన్ రెడ్డి రాజకీయాలు దిగజారాయ నడం సిగ్గు చేటు.ఇతరులను వెన్నుపోటు దారులుగా చిత్రించడం కూడా. అట్లాగే పాలనలో విఫలమై టక్కుటమారా విద్యలతో,దగా కోరు విన్యాసాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.ఎన్నికల ముందు నేను వున్నాను.నేను విన్నాను అంటూ అనేక ఆచరణ ఎరుగని హామీలిలిచ్చి అధికారంలోకి వచ్చి అన్ని పథకాలకు కోతలు పెట్టి అన్నీ వర్గాల ప్రజలకు వెన్ను పోటు పొడిచిన ఘనుడు జగన్ రెడ్డే. నాలుగేళ్లుగా ప్రజలకు రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో చెప్పండి. అంతే తప్ప ఇంకా చంద్రబాబు ని తిట్టి ఎన్నికల్లో గెలవాలి అనుకోవడం మీ. బ్రమే అవుతుంది. ఎవరు వెన్నుపోటు దారులో ప్రజలకు అర్థం అయింది. గొడ్డలి పోటు కి. వెన్నుపోటు కి.కక్ష సాధించడానికి. మోసానికి మీరే బ్రాండ్ అంబాసిండర్లు.



నీరుకొండ ప్రసాద్

## నంద్యాల ఘటనపై టిడిపి సీనియర్ నేతలతో అధ్యయన కమిటీ : అచ్చెన్నాయుడు

నంద్యాల ఘటనపై టీడీపీ సీనియర్ నేతలతో అధ్యయన కమిటీ నిర్వహించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేశ్ చేపట్టిన 'యువగళం' పాదయాత్ర మహా యజ్ఞంలా సాగుతోందని, వంద రోజులు పూర్తైన సందర్భంగా 175 నియోజకవర్గాల్లో పండగ వాతావరణంలో సంఘీభావ పాదయాత్రలు నిర్వహించడం జరిగిందని ఆయన అన్నారు. ఆ సమయంలో నిన్న నంద్యాలలో తెలుగుదేశం పార్టీ నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడం



దురదృష్టకరం. సంఘటనపై కూలంకషంగా అధ్యయనం చేసి, పూర్తి నివేదిక అందించేలా త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీలోని సభ్యులు ఘటనపై సమగ్రంగా అధ్యయనం చేసి ఇచ్చే నివేదిక ఆధారంగా, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ నిర్ణయించిందని ఆయన అన్నారు.

యువగళం పాదయాత్రలో గందరగోళం సృష్టించేందుకు అధికార వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నందున, తెలుగుదేశం పార్టీ నేతలు క్రమశిక్షణతో సంయమనం పాటించగలరని ఆయన హితవు పలికారు.

ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



విదేశీవిద్య నిబంధనల మాయ! నిర్దేశించిన సబ్జెక్టులో సీటు వస్తేనే ఆర్థికసాయం అంటూ మెలిక. కఠిన నిబంధనలతో ఎడాపెడ కోతలు. పిల్లల చదువులకు పేదరికం అడ్డుకాదంటునే జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు విదేశీ విద్యను దూరం చేశారు. - దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రి

# మత్స్యకారులకు అండగా టిడిపి



మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని, అన్ని రంగాల్లో వారి వెనుకబాటు తనానిక స్వస్తి పలికేవిధంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుని కోరి, వినతిపత్రం సమర్పిస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య అన్ని రంగాల్లో మత్స్యకారులు వెనుకబడి ఉన్నారని, వారిని ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేయనున్నట్లు తెలిపారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా బుధవారం విశాఖపట్నానికి రానున్న సందర్భంగా అదేరోజు సాయంత్రం పెందుర్తిలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారని, గురువారం ఉదయం 10 గం. లకు జిల్లాలో ఉండే మత్సకారులతో ముఖాముఖి కార్యక్రమంలో అధినేత పాల్గొంటారని తెలిపారు. అదే సమయంలో మత్స్యకారుల సమస్యలపై అధినేతకు వినతపత్రం సమర్పించి వివరిస్తామని అన్నారు. రాష్ట్రంలో 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరప్రాంతం ఉందని, 9 జిల్లాలో సుమారుగా 600 లకు పైగా గ్రామాల్లో మత్స్యకారులు జీవిస్తున్నారని అన్నారు. మత్స్యకారుల స్థితిగతులపై 1955 సంవత్సరంలో కాకా సాహెబ్ కాలేల్కర్ వెనుకబడిన తరగతుల అధ్యయన కమిటీని నియమించిందని అన్నారు. తీరంలో మత్సకారులు ఆర్థిక, అసమానతలు మధ్య నిస్పృహతో బ్రతుకుతున్నారని, వారిని ఎస్టి జాబితాలో చేర్చాలని సిఫారసు చేసిందని గుర్తు చేసారు. 1965లో టి. ఎస్. లోకూర్ అధ్యక్షతన కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ సిఫారసుల కమిటీని నియమించిందని, అదేవిధంగా 1967లో అనిల్ కె. చంద్ అధ్యక్షతన వేసిన కేంద్ర కమిటీ, 1977లో బిసి మండల కమీషన్ కూడా మత్సకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని సూచించాయని అన్నారు. 1996 జులై 7న అప్పటి ప్రధానమంత్రి దేవగౌడకు మత్స్యకారుల పెద్దలు వినతిపత్రం సమర్పించి ఎస్టీ జాబితాల్లో చేర్చాలని కోరారని చెప్పారు.

ఇన్ని రకాల కమిటీలు నివేదికలు ఇచ్చినా మా మత్స్యకారుల బ్రతుకులు ఇలానే ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో 18 లక్షలకు పైగా మత్స్యకారులు ఉన్నారని ప్రభుత్వమే చెబుతుందని అన్నారు. మత్స్యకారులకు 8 శాతం రిజర్వేషన్ కల్పించి చట్ట సభల్లో అవకాశాలు కల్పించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని, నారా చంద్రబాబు నాయుడు వలనే మత్స్యకారులకు న్యాయం జరుగుతుందనే నమ్మకం మాకుందని అన్నారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇచ్చేది చంద్రబాబు అని, వలలు, బోట్లు, ఇంజన్లు 50 శాతం సబ్సిడీతో ఇచ్చేది చంద్రబాబు అని. బిసి, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చేది చంద్రబాబు అని, వేట నిషేధం సమయంలో మత్స్యకారులకు భరోసా ఇచ్చేది చంద్రబాబు అని అన్నారు. అందుకే మత్స్యకారులకు న్యాయం జరగాలంటే నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని గంటా నూకరాజు ఆశాభావం వ్యక్తం చేసారు.

## వివేకా హత్య కేసులో జగన్‌ను విచారించాలి



వైఎస్ వివేక హత్య కేసుకు సంబంధించి టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ట్విట్టర్ వేదికగా సీఎం జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. "వైఎస్ వివేకానంద రెడ్డి దారుణ హత్యకు గురైన రోజు తెల్లవారుజామున ముఖ్యమంత్రితో సమావేశంలో ఉన్న అజేయ్ కల్లంతో "మా బాబాయికి గుండెపోటు వచ్చి చనిపోయాడు." అని చెప్పారని.. అది గుండెపోటు కాదు, గొడ్డలిపోటు అని ప్రజలకు తెలిసిపోయిన మరుక్షణం మాట మార్చేశారు.. హత్య ఏ విధంగా జరిగిందో తానే స్వయంగా చూసినట్లు ఒక్కొక్క విషయాన్నీ బాగా వివరించారు.. ఇప్పుడు సీబీఐ జగన్‌ను కూడా పిలిచి బాబాయి వివేక హత్య ఏ విధంగా జరిగిందనేది అతనికి ఎలా తెలుసు?.. హత్య జరిగిన క్రమాన్ని అంత చక్కగా పూస గుచ్చినట్లు ఎలా వివరించారు?.. అని జగన్‌ను విచారించాలన్నారు.. అప్పుడే అంతఃపుర రహస్యాలు అన్నీ బయటకు వస్తాయి... వివేకా కుటుంబానికి న్యాయం జరుగుతుంది.." అని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించాలని లోకేష్ కి వినతి పత్రం



యువ గళం పాదయాత్ర సందర్భంగా నంద్యాల జిల్లా కు చేరుకున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, నారా లోకేష్ బాబుకు రైతుల సమస్యలు పరిశీలించాలని కోరుతూ బుదవారం మహానంది మండలం యూనిట్ ఇన్చార్జి కాకర్ల శివ వినతి పత్రం అందజేశారు. నంద్యాల జిల్లా మార్కెట్ యార్డులలో ప్రతి సంవత్సరం సీజనల్ వారీగా పసుపు , మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, అరటిపంట కు ఇన్సూరెన్స్ సాకర్యం కల్పించాలని , అరటి పిలకలకు రాయితీ పెంచాలని, డ్రిప్పును సబ్సిడీతో అందించాలని. రైతులు పండించిన ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి ప్రతి గ్రామపంచాయతీలో కల్లాలు ఏర్పాటు చేయాలని, కౌలు రైతులకు రుణాలు ఇవ్వడానికి కౌలు రైతు బ్యాంకు ఏర్పాటు చేయాలని. రైతు సంక్షేమ పథకాలు పంట నష్ట పరిహారాలు కౌలు రైతులకు , అందే విధంగా ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలని, విద్యార్థులకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని. నకిలీ విత్తనాలు మందులు అరికట్టడంలో భాగంగా ప్రభుత్వ సీడ్స్ సంస్థలలో కొనసాగించాలని. ప్రతి పంటకు మద్దతు ధర ప్రకటించాలని వారు లోకేష్ ని కోరారు.

## లోకేశ్‌కు హేట్సాఫ్: అనిత

45 డిగ్రీల ఉష్ణోగ్రతలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర అభినందనీయం. వారికి హేట్సాఫ్ అంటూ పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ వంగలపూడి అనిత వీడియో ఒకటి విడుదల చేశారు... ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం పై ప్రశంసలు కురిపించారు. దాదాపు 100 రోజులు లోకేష్ చేస్తున్న పాదయాత్ర అభినందనీయం అన్నారు. పాదయాత్ర 100 పూర్తి చేసిన సందర్భంగా వారి పాదయాత్రకి సంఘీభావంగా నిన్న రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు పాదయాత్ర చేసినప్పుడు నారా లోకేష్ పాదయాత్ర గొప్పతనం ప్రపంచానికి తెలిసిందన్నారు. మండు టెండ లో ప్రజా సమస్యలు



తెలుసుకొంటూ చెక్కు చెదరని చిరునవ్వుతో రోజుకి 15 కిలోమీటర్లు చేస్తున్న లోకేష్ నిజంగా రాష్ట్రం గర్వించదగ్గ యువ నాయకుడు అన్నారు. యువత భవిష్యత్,భావితరాల భద్రత కోసం లోకేష్ చేస్తున్న పాదయాత్రను రాష్టంలో ప్రతీ ఒక్కరూ అభినందించాలన్నారు. మండు టెండలో ఎండ వేడిమికి బొబ్బలు ఎక్కుతున్న లెక్క చేయకుండా పాదయాత్ర చేస్తున్న లోకేష్ ని చూస్తే నిజంగా ఆశ్చర్యం అనిపిస్తుంది అని అన్నారు.

## గండేపల్లి మండలం తెలుగు యువత అధ్యక్షుడిగా రామకృష్ణ

జగ్గంపేట మండలం ఇర్రిపాక జ్యోతుల నెహ్రూ స్వగృహం నందు గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన కుంచే రామకృష్ణను గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షుడిగా ప్రకటించిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అనంతరం పార్టీ కండువాతో రామకృష్ణను సత్కరించారు. కుంచే రామకృష్ణను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మా ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ నన్ను గుర్తించి నాకు మండల తెలుగు యువత అధ్యక్షుడిగా నియమించినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని పార్టీ ప్రతిష్ట కోసం కష్టపడి పనిచేసి రేపు రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి నా సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తారని నెహ్రూ ని జగ్గంపేట



ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలిపించుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు కన్నబాబు, మారిశెట్టి భద్రం, జంపన సీతారామచంద్ర వర్మ, పాలచర్ల సత్యనారాయణ, బదిరెడ్డి అచ్చన్న దొర, మండపాక అప్పన్న దొర, బోదిరెడ్ల సుబ్బారావు, మలిరెడ్డి వెంకట శ్రీధర్ (సిరి) గల్లా రాంబాబు గొరిజాల వెంకన్న దొర, యర్రం శెట్టి మణికంత, గేడ్డం బాబు, అధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి సాయం చేసిన సామకోటి

శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం గోకులంలో ఉన్న టిడిపి కార్యకర్త నాగరాజు భార్య భారతి బుధవారం అకస్మాత్తుగా మరణించారు. ఈ సందర్భంగా పార్థివ దేహానికి టిడిపి నాయకులు సామకోటి ఆదినారాయణ పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.



కశ్మీరీ యువత 2019 నుంచి నిరాధార ఆరోపణలపై జమ్మూకశ్మీర్ వెలుపల జైళ్లలో మగ్గుతున్నారు. తమ వారిని విడుదలకు ఎలా న్యాయపోరాటం చేయాలో ఇక్కడి వారికి తెలియదు. ఇక్కడి ఇళ్లు జైళ్ల గదులులా మారాయి.

- మెహబూబా ముఫ్తీ

## ఆరు రాష్ట్రాల్లో ఎన్ఐఏ సోదాలు




మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, ఉగ్రవాదం, గ్యాంగ్‌స్టర్ల కేసుల్లో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బుధవారం ఉదయం ఆరు రాష్ట్రాల్లో సోదాలు ప్రారంభించింది. హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో దాదాపు 100కుపైగా చోట్ల ఈ సోదాలు జరుగుతున్నట్లు ఎన్ఐఏ అధికారులు చెప్పారు. ఉగ్రవాద సంస్థలు, విదేశాల్లోని వాటి సానుభూతిపరులు కలిసి వ్యవస్థీకృత క్రిమినల్ గ్యాంగులుగా ఏర్పడి ఈశాన్య రాష్ట్రాల్లో కొందరిని లక్ష్యంగా చేసుకుని హత్యలు, హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారని సమాచారం రావడంతో గత ఏడాది ఎన్ఐఏ కేసులను నమోదు చేసింది. వీరు ఆయుధాలు, మందుగుండు, పేలుడు పదార్థాలు, ఐఈడీలు వంటివాటిని కూడా అక్రమంగా రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. వీరికి విస్తృతమైన అంతర్రాష్ట్ర నెట్‌వర్క్ ఉన్నట్లు వెల్లడైంది. ఎన్ఐఏ ఇప్పటి వరకు 19 మందిని అరెస్టు చేసింది. వీరంతా వేర్వేరు క్రిమినల్ గ్యాంగ్‌లకు చెందినవారు. కెనడాకు చెందిన అర్ష్ డల్లాను ఉగ్రవాదిగా కేంద్ర హోం మంత్రిత్వ శాఖ గత జనవరి 9న ప్రకటించింది.

## ఆగస్టు 14లోగా 'అదానీ'పై విచారణ:సెబీకి సుప్రీం గడువు



అదానీ గ్రూప్ స్టాక్ ధరల తారుమారు ఆరోపణలపై విచారణను పూర్తి చేసేందుకు సుప్రీంకోర్టు బుధవారం సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) కు ఆగస్టు 14 వరకు సమయం ఇచ్చింది. చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం దర్యాప్తుకు సంబంధించిన తాజా స్థితి నివేదికను దాఖలు చేయాలని సెబీని ఆదేశించింది. న్యాయమూర్తులు పిఎస్ నరసింహ, జెబి పార్దివాలాతో కూడిన ధర్మాసనం ఈ విషయంలో కోర్టుకు సహకరించడానికి వీలుగా తమకు సమర్పించిన జస్టిస్ ఎఎం సప్రే కమిటీ నివేదికను పార్టీలకు అందుబాటులో ఉంచాలని కూడా ఆదేశించింది. అదానీ గ్రూప్‌పై అమెరికా షార్ట్ సెల్లర్ హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలపై విచారణకు ఆరుగురు సభ్యుల కమిటీని ఏర్పాటు చేయాలని మార్చి 2న సుప్రీంకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను జులై 11కి సుప్రీంకోర్టు లిస్ట్ చేసింది.

# కర్‘నాటకానికి’ తెర ఎప్పుడో?!

### తగ్గని సిద్ధూ, డీకే



చర్చలు... చర్చోపచర్చలు... నాయకుల ఢిల్లీ యాత్రలు, మధ్యలో జాతీయనేతల బెంగళూరు పయనం...ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి అభ్యర్థిని ఖరారు చేయడంలో కాంగ్రెస్ అధిష్ఠానం ఆపసోపాలు పడుతోంది. ఇదే కాంగ్రెస్ సంప్రదాయమైనప్పటికీ ఎన్నికల ఫలితాలు వెలువడి నాలుగురోజులు గడిచినప్పటికీ, ముఖ్యమంత్రి పదవీ బాధ్యతలు స్వీకరించడానికి ముహూర్తం సమీపిస్తున్న కొద్దీ కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం ఎటూ తేల్చలేకపోతోంది. సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఇద్దరూ పట్టుబడుతుండడం పార్టీ అధిష్ఠానానికి ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా ఉంది. ఇద్దరినీ కాదనే ధైర్యం, సాహసం అధిష్ఠానానికి లేవు. వాస్తవం చెప్పుకోవాలంటే పార్టీ అధికారంలోకి రావడమే కాకుండా బంపర్ మెజారిటీ రావడానికి డీకేనే ప్రధాన కారణం. ఇద్దర్నీ ఢిల్లీ పిలిపించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో చర్చలు జరిపారు. రాహుల్ గాంధీతో చర్చించారు. ఈ చర్చల్లో వారిద్దర్నీ ఒకేసారి కాకుండా విడివిడిగా పిలిచారు. చూసేవాళ్లకు ఇదేదో టీవీలో వచ్చే మెగా సీరియల్‌ను తలపింపజేస్తోంది. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఒకరకంగాను, పూర్తయి ఫలితాలు అనుకూలంగా వస్తే ప్రజల్లో పార్టీని అభాసుపాలు చేసేలా చేయడంలోను కాంగ్రెస్ నేతలు సిద్ధహస్తులు. నాలుగు రోజుల పాటు సీన్ బై సీన్ ప్రదర్శనలు పూర్తయిన తరువాత, తగిన సమయంలో సీఎం పేరును మల్లికార్జున్ ఖర్గే ప్రకటిస్తారని కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సూర్జేవాలా చల్లగా ప్రకటించారు. చెప్పారు. ఈరోజు లేదా రేపు తగిన చర్చల తర్వాత" ముఖ్యమంత్రి పేరును ఖర్గే ప్రకటిస్తారని కాంగ్రెస్ కర్ణాటక ఇన్‌ఛార్జ్ రణదీప్ సింగ్ సూర్జేవాలా అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన కొద్ది రోజుల తర్వాత, కొత్త కర్ణాటక ముఖ్యమంత్రిని ఎంపిక చేసేందుకు కాంగ్రెస్ కేంద్ర నాయకత్వం చర్చలు జరుపుతూనే ఉంది. సిద్ధరామయ్య ఈ పదవికి రేసులో ముందంజలో ఉన్నారని ఊహాగానాలు చెలరేగిన నేపథ్యంలో సూర్జేవాలా పై విధంగా ప్రకటించారు. సీఎం పేరు ఇంకా ఖరారు కాలేదని ఆయన బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు పునరుద్ఘాటించారు.

## రుతుపవనాల రాక కాస్త ఆలస్యం

ఢిల్లీ: దేశంలోకి నైరుతి రుతుపవనాల రాక ఈసారి స్వల్పంగా ఆలస్యం కానుంది. అవి జూన్ 4న కేరళ తీరాన్ని తాకుతాయని భారత వాతావరణ శాఖ మంగళవారం తెలిపింది. "సాధారణంగా రుతుపవనాలు జూన్ 1న కేరళకు చేరతాయి. అయితే... ఈ ఏడాది నాలుగు రోజులు ఆలస్యంగా వచ్చే అవకాశముంది. నిరుడు మే 29న రాగా 2021లో జూన్ 3న, 2020లో జూన్ 1న తీరాన్ని తాకాయి" అని వెల్లడించింది. కేరళకు రుతుపవనాల రాక దేశంపై వాటి పురోగతిని వెల్లడిస్తాయి.

అలాగే వేడి, పొడి సీజన్ నుంచి వాతావరణం వర్షకాలానికి పరివర్తన చెందే ముఖ్యమైన సూచికగానూ పరిగణిస్తారు. సముద్రంపై ఎల్‌నినో ప్రభావం కనిపిస్తున్నా... ఈ సీజన్‌లో దేశంలో సాధారణ వర్షపాతమే నమోదవుతుందని వాతావరణ శాఖ ఏప్రిల్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం.

## ముస్లిం పర్సనల్ లా కార్యదర్శి జిలానీ మృతి

సీనియర్ న్యాయవాది, ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు కార్యదర్శి జఫర్యాబ్ జిలానీ బుధవారం లక్నోలోని ఆసుపత్రిలో మరణించారు. అతని వయస్సు 74. జిలానీ కుమారుడు నజామ్ జఫర్యాబ్ మాట్లాడుతూ, తన తండ్రి దీర్ఘకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, బుధవారం ఉదయం 11.50 గంటల ప్రాంతంలో స్థానిక ఆసుపత్రిలో మరణించారని చెప్పారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. బాబ్రీ మసీదు కేసులో న్యాయవాది అయిన జిలానీ ఉత్తరప్రదేశ్ అదనపు అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు.

## గూఢచర్యం ఆరోపణలపై నేవీ మాజీ కమాండర్ అరెస్టు

రక్షణ వ్యవహారాలకు సంబంధించిన సున్నితమైన సమాచారాన్ని అక్రమంగా సేకరించి విదేశీ గూఢచార సంస్థలకు అందజేస్తున్నారనే ఆరోపణలపై ఫ్రీలాన్స్ జర్నలిస్టు, నేవీ మాజీ కమాండర్‌ను సీబీఐ అరెస్టు చేసినట్లు అధికారులు బుధవారం తెలిపారు. వివేక్ రఘువంశీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన నేపథ్యంలో, సిబిఐ మంగళవారం తన వెబ్‌సైట్‌లో రక్షణ, వ్యూహాత్మక వ్యవహారాలపై అమెరికాకు చెందిన పోర్టల్‌కు ఇండియా కరస్పాండెంట్‌గా జాబితా చేయబడిన ఫ్రీలాన్స్ జర్నలిస్టుకు సంబంధించిన స్థలాలపై, జైపూర్‌లోని 12 ప్రదేశాలలో సోదాలు నిర్వహించింది. ఏజెన్సీ రఘువంశీ, మాజీ నేవీ కమాండర్ ఆశిష్ పాఠక్‌పై అధికారిక రహస్యాల చట్టంలోని సెక్షన్ 3 (గూఢచర్యం) కింద, భారతీయ శిక్షాస్మృతిలోని సెక్షన్ 120-బి (నేరపూరిత కుట్ర) కింద కేసు నమోదు చేసింది.

## బీమా కుంభకోణం కేసులో సత్యపాల్ సహాయకుడి ఇళ్లలో సోదాలు

ఇన్సూరెన్స్ కుంభకోణం కేసులో జమ్మూ కశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్‌కు చెందిన అప్పటి సహాయకుడి ఇంటిలో సోదాలు నిర్వహించింది., ఢిల్లీ, రాజస్థాన్‌లోని 11 ప్రాంతాల్లో సీబీఐ బుధవారం సోదాలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఢిల్లీ, రాజస్థాన్‌లోని మాలిక్ సహాయకుడు సౌనక్ బాలి, చార్టర్డ్ అకౌంటెంట్ సంజయ్ నారంగ్, వీరేందర్ సింగ్ రాణా, కన్వర్ సింగ్ రాణా, ప్రియాంక చౌదరి, అనిత నివాసాల్లో బుధవారం ఉదయం సీబీఐ బృందాలు సోదాలు ప్రారంభించాయని వారు తెలిపారు. ఢిల్లీలోని 10 ప్రదేశాలు, రాజస్థాన్‌లోని రెండు జిల్లాలకు సోదాలు విస్తరించాయి.

ఏప్రిల్ 28న మాలిక్‌ను విచారించిన నెలలోపు ఏజెన్సీ తరలింపు వచ్చింది. ఆర్థిక పత్రాలు, డిజిటల్ సాక్ష్యాలు, కేసులో నిందితులు, ఇతర వ్యక్తుల వాంగ్మూలాలు విశ్లేషించిన తర్వాత శోధన ఆపరేషన్ అవసరమని వారు తెలిపారు. బిహార్, జమ్మూ కశ్మీర్, మేఘాలయలో గవర్నర్ బాధ్యతలను ముగించిన తర్వాత మాలిక్ గత ఏడాది అక్టోబర్‌లో వాంగ్మూలాన్ని నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు గ్రూప్ మెడికల్ ఇన్సూరెన్స్ స్కీమ్ కాంట్రాక్టులు, జమ్మూ కశ్మీర్‌లోని కిరు జలవిద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.2,200 కోట్ల విలువైన సివిల్ వర్క్‌లో మాలిక్ చేసిన అవినీతి ఆరోపణలకు సంబంధించి సీబీఐ రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. 2018 ఆగస్టు 23-2019 అక్టోబర్ 30 మధ్య తాను జమ్మూ-కశ్మీర్ గవర్నర్‌గా ఉన్న సమయంలో రెండు ఫైళ్లను క్లియర్ చేయడానికి రూ. 300 కోట్ల లంచం ఆఫర్ చేసినట్లు మాలిక్ పేర్కొన్నారు.

ప్రపంచం

చైతన్యరథం
https://www.telugudesam.org/

అమెరికాను డెట్ సీలింగ్ సమస్య వెంటాడుతోంది. డెట్ సీలింగ్‌కు చట్టసభ ఆమోదం లభించకపోతే అగ్రరాజ్యం దివాలా తీసే ప్రమాదముంది. దీంతో ఈ అంశంపై జో బైడెన్ ప్రతిపక్ష రిపబ్లికన్ పార్టీతో చర్చలు జరిపేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే ఈ వారాంతంలో మొదలయ్యే తన ఆసియా పర్యటనను బైడెన్ కుదించుకున్నారు.



# పౌరహింసపై ఆర్మీ చట్టం!

### ఇమ్రాన్ పార్టీకి అంకుశమే మందు!
### పాకిస్తాన్ ప్రభుత్వం యోచన
### హక్కుల సంఘం వ్యతిరేకత

హింసాత్మక నిరసనకారులను ఆర్మీ చట్టాల ప్రకారం విచారించాలని పాకిస్తాన్ ప్రభుత్వం యోచిస్తోంది. ప్రజలు వీధుల్లోకి వచ్చి పోలీసు, ప్రభుత్వ, ప్రైవేట్ వాహనాలు, భవనాలు, ఆస్తులపై దాడులకు దిగుతూ విధ్వంసం సృష్టిస్తున్న నేపథ్యంలో ఆందోళనలను ఉక్కుపాదంతో అణచివేస్తామని ఇటీవల పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రకటించిన విషయం విదితమే! దేశ మాజీ ప్రధాని, ప్రతిపక్ష పిటిఐ నేత ఇమ్రాన్ ఖాన్ ప్రజలను రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారనేది ప్రభుత్వ ఆరోపణ. అనేక అవినీతి ఆరోపణల నేపథ్యంలో మే 9న ఇమ్రాన్‌ను అరెస్టు చేసిన తరువాత ఆయన మద్దతుదారులు వేలాది మంది వీధుల్లోకి వచ్చారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వ ఆస్తులు, సైనిక స్థావరాలపై దాడులు, అల్లర్లు చెలరేగేందుకు కారకులైన వారిపై ఆర్మీ చట్టాల ప్రకారం విచారణ జరుగుతుందని ఆ దేశ పౌర, సైనిక నాయకులు ప్రకటించారు. మంగళవారం



ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నారు. 'పాకిస్తాన్ ఆర్మీ యాక్ట్, అధికారిక రహస్యాల చట్టం సహా సంబంధిత చట్టాల రాజ్యాంగ నిబంధనల ద్వారా దుర్మార్గులు, హింసకు ప్రేరేపించిన ప్లానర్లు, వారి సహాయకులను చట్టం పరిధిలోకి తీసుకురావాలని సమావేశం ఆమోదించిం'దని షరీఫ్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. హింసాకాండను షరీఫ్ ఖండించారు. ఇది 'ఉగ్రవాదం' కిందకి వస్తుందని, సైనిక ప్రధాన కార్యాలయం, వైమానిక దళ స్థావరం, ఇంటర్ సర్వీసెస్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ కార్యాలయంపై దాడి జరిగిందని తెలిపారు. ఇందుకు బాధ్యులైన వారు ఎంత ఉన్నతస్థాయి వ్యక్తులైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని షరీఫ్ స్పష్టంచేశారు. ఈ నిర్ణయం సైన్యానికి ఆమోదమేనని, అల్లర్లు, వాటి నిర్వాహకులను గుర్తించామని, వారిని ఆర్మీ చట్టాల ప్రకారం విచారిస్తామని తెలిపింది. అయితే, సైనిక చట్టం ప్రకారం పౌరులను విచారించడం తగిన చర్య కాదని పాకిస్తాన్ మానవ హక్కుల కమిషన్ తీవ్రంగా వ్యతిరేకించింది.

సాధారణ న్యాయస్థానంలో సాక్ష్యం, తదితర ప్రక్రియల మాదిరిగా వాటికి సైనిక న్యాయస్థానంలో ప్రాముఖ్యం ఉండదని న్యాయవాది అబ్దుల్ మోయిజ్ జాఫెరీ రాయిటర్స్ వార్తా సంస్థతో చెప్పారు. సైనిక న్యాయస్థానాల్లో పౌరులను విచారించడం అంతర్జాతీయ చట్టానికి విరుద్ధమని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ అభిప్రాయమని ఆయన పేర్కొన్నారు. మిలిటరీ చట్టాల ప్రకారం పౌరులను బహుశా మిలటరీ కోర్టులలో విచారించాలనే ఉద్దేశంతో పాకిస్తానీ సైన్యం పేర్కొనడం ఆందోళనకరమని అమ్నెస్టీ దక్షిణాసియా డిప్యూటీ రీజనల్ డైరెక్టర్ డినూషికా దిసానాయకే అన్నారు.

## చైనా ఫిషింగ్ బోటు మునక
### పలువురు గల్లంతు

హిందూ మహాసముద్రంలో చైనా ఫిషింగ్ బోటు మునిగిపోవడంతో డజన్ల కొద్దీ గల్లంతయ్యారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీ తెలిపింది. సిబ్బందిలో చైనాకు చెందిన 17 మంది, ఇండోనేషియాకు చెందిన 17 మంది, ఫిలిప్పీన్స్‌కు చెందిన ఐదుగురు ఉన్నారని నివేదిక తెలిపింది. చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్ సమన్వయంతో అన్వేషణకు ఆదేశించారు. అయితే బుధవారం వరకు తప్పిపోయిన వ్యక్తుల జాడ తెలియరాలేదు. ప్రాంతీయ శోధన, రెస్క్యూ ఆపరేషన్లలో సహకరించేందుకు రెండు వాణిజ్య నౌకలను చైనా పంపించింది. అయితే హిందూమహాసముద్రంలో ఈ



ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని గుర్తించలేదు. ఈ పడవ మే 5న దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ నుంచి బయలుదేరి దక్షిణ కొరియాలోని బుసాన్ వైపు వెళుతోందని మెరైన్ ట్రాఫిక్ ట్రాకింగ్ వెబ్‌సైట్ తెలిపింది. ఇది మే 10న హిందూ మహాసముద్రంలోని చిన్న ఫ్రెంచ్ ద్వీపమైన రీయూనియన్‌కు ఆగ్నేయంగా ఓడను గుర్తించింది.

## అమెరికా రాయబార కార్యాలయ కాన్వాయ్‌పై దాడి

నలుగురు మృతి:ముగ్గురు కిడ్నాప్

నైజీరియాలోని అమెరికా రాయబార కార్యాలయ సిబ్బంది కాన్వాయ్‌పై మంగళవారం ముష్కరులు దాడి చేశారు. నైజీరియాలోని అనంబ్రా రాష్ట్రంలో స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ దాడిలో నలుగురు మరణించారు. మరో ముగ్గురు కిడ్నాప్ అయ్యారు. మృతుల్లో ఇద్దరు రాయబార కార్యాలయ సిబ్బంది కాగా మరో ఇద్దరు పోలీసు అధికారులున్నారు. కిడ్నాపైన వారిలో డ్రైవర్, మరో ఇద్దరు పోలీసులున్నారు ఈ ప్రాంతం వేర్పాటువాద హింసకు ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలోకి ప్రవేశించాలంటే ముందుగా భద్రతాధికారులను సంప్రదించాల్సి ఉంటుంది. ఈ కాన్వాయి అలా సంప్రదించకుండానే రావడం వల్లనే ఈ ఘటన చోటుచేసుకుందని అధికారులు అభిప్రాయపడ్డారు. యుఎస్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ప్రతినిధి జాన్ కిర్బీ మంగళవారం వైట్ హౌస్ ప్రెస్ బ్రీఫింగ్‌లో ఈ సంఘటన గురించి క్లుప్తంగా ప్రసంగించారు.

## సీనియర్ అధికారుల రాజీనామాలపై నిషేధం

ఉక్రెయిన్‌లో యుద్ధ సమయంలో రష్యా సీనియర్ అధికారులు రాజీనామా చేయకుండా నిషేధించారని ఒక నివేదిక పేర్కొంది. అయినా పట్టించుకోకుండా రాజీనామా చేస్తే క్రెమ్లిన్‌కు చేసిన ద్రోహంగా పరిగణిస్తారు. పదవీ విరమణ చేయడానికి ప్రయత్నించిన కనీసం ఇద్దరు గవర్నర్లను క్రిమినల్ ప్రాసిక్యూషన్తో బెదిరించారు. నిషేధం పౌర సేవకులకు కూడా వర్తిస్తుంది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి చాలామంది తమ పదవులను విడిచిపెట్టాలని కోరుకున్నారు.

## ఇమ్రాన్ బెయిల్ పొడిగింపు



హింసను ప్రేరేపించడం, దేశద్రోహానికి సంబంధించిన రెండు కేసుల్లో పాకిస్తాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కు పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్ హైకోర్టు జూన్ 8 వరకు బెయిల్‌ను పొడిగించింది. ఈ కేసుల్లో రాష్ట్ర సంస్థల ఉన్నత స్థాయి అధికారులపై ఆరోపణలు, పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ నాయకుడు మొహ్సిన్ రంజా ఖాన్ మద్దతుదారులచే భౌతికంగా దాడి చేయబడిన సంఘటన ఉన్నాయి.

## మొదటి సైనిక గూఢచర్య ఉపగ్రహాన్ని పరిశీలించిన కిమ్



ఉత్తర కొరియా మొదటి సైనిక గూఢచారి ఉపగ్రహాన్ని అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ పశీలించారు.

దేశసైనిక పరాక్రమాన్ని ఆధునీకరించడానికి, ముందుకు తీసుకెళ్లడానికి కిమ్ ప్రణాళికలో నిఘా ఉపగ్రహం కీలక భాగం. కిమ్ జోంగ్ ఉన్ తెల్లటి ల్యాబ్ కోటు, టోపీలో శాటిలైట్ డెవలప్‌మెంట్ కమిటీ అధికారులతో మాట్లాడారు. కిమ్ కుమార్తె కిమ్ జు ఏ ఆయనతో పాటు ఉన్నారు. కిమ్ మినహా అందరూ ముఖానికి మాస్కులు ధరించారు. ఉపగ్రహాన్ని వీక్షించే ముందు కిమ్ మంగళవారం ఉపగ్రహ అభివృద్ధికి నాయకత్వం వహించే కమిటీని కలిశారని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కెసిఎన్ఎ) నివేదించింది. యుఎస్-ఎస్ కొరియా ఒప్పందం 'తీవ్ర ప్రమాదం' అని కిమ్ జోంగ్ ఉన్ సోదరి హెచ్చరించారు. ఉత్తర కొరియా ఉపగ్రహ శిథిలాల భయంతో జపాన్ సైన్యాన్ని అప్రమత్తం చేసింది. సైనిక నిఘా ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడం దేశ భద్రతా వాతావరణానికి అత్యంతావశ్యకమని కిమ్ చెప్పారు. ప్రయోగం ఎప్పుడు జరుగుతుందనే దానిపై ఎలాంటి వివరాలను అందించలేదు. గత నెలలో శాటిలైట్ నిర్మాణం పూర్తయిందని ప్రకటించగానే ఉత్తర కొరియా అధినేత పచ్చజెండా ఊపారు. ప్యోంగ్యాంగ్ కొత్త ఘన-ఇంధన ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి అని పరీక్షించిన వారం తర్వాత ఆ ప్రకటన వచ్చింది, ఇది నిషేధిత ఆయుధ కార్యక్రమాలకు గణనీయమైన పురోగతిని సూచిస్తుంది.